www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 25 పుటలు : 52

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ చైత్ర బహుళ చవితి
10-16 ఏప్రిల్ 2023

వెల : ₹15/-

ఔషధరంగంలో చేదుమాత్రలు

18 కంపెనీల లైసెన్సుల రద్దు..
26 కంపెనీలకు నోటీసులు....



జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

కశ్మీర్‌లో శోభాయాత్ర

ఈ సంవత్సరం శ్రీరామ నవమి వేడుకలను కశ్మీర్ పండిత్‌లు మరింత వైభవంగా నిర్వహించుకున్నారు. శోభాయాత్ర శ్రీనగర్‌లోని హబ్బా కదల్ ప్రాంతం నుంచి ప్రారంభమైంది. 1990కి ముందు ఇక్కడ కశ్మీర్ పండితులు ఎక్కువగా నివాసం ఉండేవారు. లాల్‌చౌక్, బర్బర్‌షా, హరిసింగ్ హైస్ట్రీట్, జహంగీర్ చౌక్‌ల మీదుగా టంకీపోరా వరకు ఆ యాత్ర సాగింది. యాత్రకు సహకరించడమే కాకుండా, పాల్గొన్నందుకు ముస్లింలకు శోభాయాత్ర నిర్వాహక సంఘం తరఫున అభిమన్యుదాస్ ధన్యవాదాలు తెలియచేశారు. స్థానిక ముస్లింలు చిరకాలంగా శోభాయాత్రకు సహకరిస్తున్న సంగతిని కూడా దాస్ తెలియచేశారు. లోయలో శాంతిభద్రతలు నెలకొనాలని, ఒక వర్గాన్ని ఎంచుకుని హత్య చేసే దురాగతాలు నశించాలని తామంతా కలసి ప్రార్థించామని ఆయన చెప్పారు. విదేశాలలో ఉంటున్న పలువురు పండిత్‌లు వచ్చి పాల్గొన్నారు. యాత్రా విశేషాలను, దృశ్యాలను తాను యూట్యూబ్ ద్వారా వీక్షించానని, ఇదంతా కలగా అనిపించిందని, ఇంతమంది వీధులలోకి వచ్చి శాంతి కోసం సంఘీభావం వ్యక్తం చేయడం అపూర్వమని దాదాపు మూడు దశాబ్దాలుగా అమెరికాలోనే నివాసం ఉంటున్న రాజ్ పండిత్ అభిప్రాయపడ్డారు. రంజాన్ మాసంలో రామనవమి కూడా వచ్చింది. ముస్లింలంతా హిందువులకు నవమి శుభాకాంక్షలు తెలియచేశారు. వేర్పాటువాదం తీవ్రమైన తరువాత కొద్దికాలం శోభాయాత్రను నిలిపివేసినా, గడచిన 16 ఏళ్లుగా జరుపుతున్నారు. ఈ సంవత్సరం ప్రశాంతంగా శోభాయాత్ర ముగిసింది.

రామాయణ పాత్రల వేషధారణతో బాలబాలలు, యువతీయువకులు



ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక
మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.
రండి.. జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా చేరుదాం! చేర్పిద్దాం!!

పాఠకుల విన్నపం మేరకు

జాగృతి చందా పెంపు ముందు ప్రకటించినట్లు 2023 ఏప్రిల్ 1 నుండి కాకుండా 2023 జూన్ 1 నుండి అమలులోకి వస్తుంది. కనుక ఏప్రిల్, మే మాసాలలో జాగృతి చందా కట్టేవారికి పాత రేట్లే (1 సం. రూ. 650/-, 5 సం.ల రూ. 3000/-) వర్తిస్తాయి.

ఇట్లు:
కుర్రా దుర్గారెడ్డి,
అసోసియేట్ ఎడిటర్

జూన్ 1 నుండి..

విడి ప్రతి రూ.20/-

ఒక సంవత్సర చందా
రూ.850/-

ఐదు సంవత్సరాల చందా
రూ.4000/-

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyd- 27. Ph : 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

జాగృతి చందా – సూచనలు

5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

చందా కట్టించే వారికి సూచనలు :

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

చందా పంపవలసిన చిరునామా :

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- **చెక్కు, డిడిపై Jagriti Prakashan Trust అని ఆంగ్లంలో రాయాలి.**

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి	అసోసియేట్ ఎడిటర్	
కె. హరీష్	సబ్ ఎడిటర్	**9959991304**

డిజైనర్ : సిహెచ్. కుమార్

వాస్తవాన్ని వినువీధులకు ఎత్తిన ఘటన ఒకటి. నిజాన్ని ఎప్పటికీ పాతాళంలోనే తొక్కి ఉంచాలన్న జాత్యహంకారానికి అద్దం పట్టిన దుర్ఘటన మరొకటి. హిందూ వ్యతిరేక ఉన్మాదాన్ని సహించేది లేదంటూ అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని జార్జియా అసెంబ్లీ తీర్మానించింది. శ్వేతజాతి విద్యాసంస్థ విద్యార్థి సంఘానికి ఒక హిందూ జాతీయవాదీ, భారతీయుడూ నాయకుడా? అనుకుంటూ పోటికే అర్హత లేకుండా చేసింది 'ఘనత వహించిన' లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ పొలిటికల్ సైన్సెస్ (ఎల్ఎస్ఈ). ఈ రెండూ ఒక్కరోజు తేడాలో ప్రపంచ ప్రజల దృష్టికి వచ్చాయి.

అమెరికా సమాజం స్వేచ్ఛాజీవనానికి ఆలవాలం. భారతీయ సమాజం సంప్రదాయాలకు విలువ ఇస్తుంది. తను జీవిస్తున్న గడ్డ ఎడల భక్తిభావం ప్రదర్శించడం అందులో భాగమే. ఎన్ని తరాలు గడచినా, మధ్యలో ఆరాధనా పద్ధతులు మారినా మూలాలను విస్మరించడానికి మాత్రం అసలైన భారతీయులు సిద్ధపడరు. ఈ సత్యాన్ని చాలా దేశాలలో ప్రజలు ఏనాడో గుర్తించారు. ఇందుకు చక్కని ఉదాహరణ జార్జియా అసెంబ్లీ చేసిన తీర్మానం. ఈ తీర్మానం ఆమోదిస్తూ ఎంత చక్కని మాటలు చెప్పిందా సభ!

హిందూ వ్యతిరేక ఉన్మాదాన్ని (హిందూ ఫోబియా) అంగీకరించేది లేదని ఆ అసెంబ్లీ తన తీర్మానంలో వెల్లడించింది. ఇదిసరే, మరొక వాక్యం భారతీయుల తత్వాన్ని బాగా పట్టి ఇవ్వగలదు. వంద దేశాలలో భారతీయులు (హిందువులు) ఉంటున్నారు. 120 కోట్ల మంది ఆ ధర్మాన్ని అవలంబిస్తున్నారు. హిందుత్వం విస్తారమైనదే కాదు, పురాతనమైనది కూడా అని శ్లాఘించింది ఆ తీర్మానం. భారత్ తనకు తానుగా ఇరుగు పొరుగు మీద ఏనాడూ దండ యాత్రలు చేయలేదు. కానీ విదేశీయుల దురాక్రమణ ఫలితంగా వందల పర్యాయాలు ఆ సంస్కృతి, ధర్మం గాయపడ్డాయి. వంద దేశాలలో హిందువులు నివసిస్తున్నా వారి మీద వేర్పాటువాద, మతోన్మాద ఆరోపణలు లేవు. కయ్యానికి కాలు దువ్వే జాతి అన్న నింద లేదు. కాందిశీకులుగా, శరణార్థుల పేరుతో కొన్నిదేశాలకు చేరిన వారు ఇప్పుడు ఆశ్రయం ఇచ్చిన పాపానికి అక్కడ

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ చైత్ర బహుళ చవితి

లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం
ఔషధరంగంలో చేదుమాత్రలు
6లో

జాతీయం
నేరాలే అతిక్ శ్వాస!

12లో



16

ధారావాహిక నవల
వరాహమిహిర
- పాలంకి సత్య

20లో

జాగృతి

సంపాదకీయం

వేర్పాటువాదాన్ని విస్తరింపచేశారు. తమది శాంతిని కోరే మతమంటూనే స్థానిక మతస్థుల హక్కులను హింసాయుతంగా గుంజుకుంటున్నారు. ఇదంతా వర్తమాన దృశ్యం.

భిన్న సంప్రదాయాలు, విశ్వాసాలకు చోటు కల్పిస్తూ సమరసతను ఒక విలువగా ఆచరిస్తూ పరస్పర గౌరవం కోసం, తద్వారా శాంతియుత వాతావరణం కోసం హిందుత్వం కట్టుబడి ఉంటుందని కూడా జార్జియా అసెంబ్లీ తీర్మానం పేర్కొన్నది. భారతీయ చరిత్రనూ, ధర్మాన్నీ చక్కగా వర్ణించిన మాటలు కావా ఇవి! హిందుత్వం అందించిన యోగ, సంగీతం, ఆయుర్వేదం, ఆహార పద్ధతులు

గమనించవలసిన ఘట్టాలు

ప్రపంచంలోనే విశిష్టమైనవి అని కూడా ప్రస్తుతించింది. ఇక జార్జియా రాష్ట్రం కూడా హిందువులకు సముచిత స్థానం కల్పిస్తున్నది. మార్చి 22న హిందువుల హక్కుల దినంగా పాటించింది. ఆ రోజు కార్యక్రమానికి అమెరికాలోని రెండు ప్రధాన పార్టీల నుంచి 25 మంది ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. దాని ఫలితమే అసెంబ్లీ తీర్మానం. ఈ విధంగా హిందూ ఫోబియాకు వ్యతిరేకంగా తీర్మానించిన తొలి రాష్ట్రంగా జార్జియా చరిత్రకెక్కింది. లారెన్ మెక్‌డొనాల్డ్, టోడ్ జోన్స్ ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. వీరిలో జోన్స్ హిందూ సంతతి వారు అధికంగా ఉన్న ఫోర్‌సిత్ కౌంటీకి చెందినవారే. హిందువుల సంఘీభావం ఇక్కడ అట్లాంటా చాప్టర్ ఆఫ్ ద కోవిలేషన్ ఆఫ్ నార్త్ అమెరికా అనే సంఘం కూడా పనిచేస్తున్నది. వీరందరికీ భారతీయులంతా ధన్యవాదాలు చెప్పుకోవాలి. ఎందుకంటే భారతదేశమంటే ఏమిటో తెలిసి కూడా నిద్ర నటిస్తున్న, మూర్ఖత్వం వీడడానికి మొరాయిస్తున్న మూఢులకు ఇదొక కనువిప్పు. అమెరికా కేంద్రంగానే డిజ్‌మ్యాంటిలింగ్ గ్లోబల్ హిందుత్వ వంటి తుంటరి ఉద్యమాలు మొదలెట్టిన వారికి చెంపపెట్టు. కానీ దుష్ప్రచారాలను మాత్రమే నమ్ముతూ భారత్‌మీద దురభిప్రాయాలను భద్రంగా దాచుకుంటున్న బ్రిటిష్ జాతీ యులకు ఇంకా కనువిప్పు కలగడం లేదు. ఇందుకు తాజా ఉదాహరణ ఇదే.

లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ పొలిటికల్ సైన్సెస్ అంటే ప్రపంచ మంతా గౌరవిస్తుంది. కానీ అలాంటి గౌరవం అందుకోవడానికి ఆ సంస్థకు ఇప్పటికీ అర్హత ఉందా అన్నదే ప్రశ్న. ఎల్ఎస్ఈ విద్యార్థి సంఘానికి ఎన్నికలు ప్రకటించారు. వాటిలో ప్రధాన కార్యదర్శి పదవికి కరణ్ కటారియా ను పోటీ చేయకుండా అనర్హత వేటు వేశారు. కారణం–అతడు భారతీయ మూలాలు ఉన్నవాడు. ఇంకా పెద్ద నేరం–ఆ జాత్యహంకార విద్యాసంస్థ ప్రాంగణమంతా పేరుకుపోయిన భారత వ్యతిరేక ప్రచారాన్ని ఖండించడం. న్యాయవాద వృత్తిలో ఉన్న కటారియా ప్రస్తుతం ఎల్ఎస్ఈలో పోస్ట్‌గ్రాడ్యు యేషన్ చేస్తున్నారు. ఈ విషయాలన్నీ ఆయన ఏప్రిల్ 2వ తేదీన తన ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఒక భారతీయుడు, అందునా హిందువు ఎల్ఎస్ఈ విద్యార్థి సంఘానికి నాయకత్వం వహించడమేమిటన్నదే వారి కడుపుమంట. తన మీద హిందూ జాతీయవాది అన్న ముద్ర వేసి పోటీలో లేకుండా చేశారని కటారియా కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. 2021లో ఉడిపికి చెందిన రష్మీ సామంత్‌కు ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో సరిగ్గా ఇదే అనుభవం ఎదురైంది. ఆమె గతంలో బీజేపీని సమర్థించిందన్న సాకు చూపి, విద్యార్థి సంఘ అధ్యక్ష పదవినుంచి గెలిచిన ఐదురోజులకే తప్పించారు. ఇతర సంస్కృతులనుంచి, దేశాల నుంచి వచ్చిన వారి మీద బ్రిటిషర్లు ఇలాంటి ముద్రలు వేయడం జుగుప్సాకరమైన విషయం. ఎల్ఎస్ఈ వికృతంతో పాటు కొన్ని దేశాలలో దారి తప్పిన సిక్కులు చేస్తున్న అలజడులను, భారతదేశంలో ముస్లిం మతోన్మాదులు గావిస్తున్న విధ్వంసాలను ప్రపంచం ఇప్పటికైనా వాస్తవికంగా చూడడం అవసరం.

★

40లో

కథ

కోటివిద్యలు

– కోపల్లె విజయప్రసాదు
(వియోగి)



వెంటాడుతున్న లీకేజీలు (తెలంగాణ) – 14
వైసీపీ అసహనానికి పరాకాష్ట (వేదిక) – 16
మత రిజర్వేషన్‌కు స్వస్తి (జాతీయం) – 23
భారతీయ ఆత్మను ఛిద్రం చేసిన తూటాలు (ప్రత్యేక వ్యాసం) – 26
శోభాయాత్రల మీద దాడులు ఆగవా? (అరాచకం) – 32
నర్తన 'స్వాతి' – సంప్రదాయ దీప్తి (మహిళ) – 38
బాక్సింగ్‌లో 'బంగారు పిడుగులు!' (క్రీడ) – 43
నాని సరదా తీర్చిన 'దసరా' (సినిమా) – 50

ప్రాణాధార ఔషధాల తయారీలో భారతదేశం కీలకమైన స్థానాన్ని అందుకుంది. జనరిక్ ఔషధాల హబ్ అన్న పేరు తెచ్చుకుంది. కానీ జాంబియా, ఉజ్బెకిస్తాన్‌లలో సంభవించిన 70 మంది చిన్నారుల మరణం, వారికి పట్టిన దగ్గుమందు భారత్‌లో తయారైనదని తేలడంతో ఒక్కసారి ప్రపంచం ఉలిక్కి పడింది. నిజానికి దగ్గు మందు నేరుగా వెళ్లి దుకాణంలో తీసుకున్నా, డాక్టర్ చీటీ ఇచ్చి కొనుగోలు చేసినా కూడా అది ఇచ్చే ప్రభావం మీద భిన్నాభిప్రాయాలే ఉన్నాయి. అయినా ఇది కేవలం వ్యాపారం, ఎగుమతులకు సంబంధించిన ప్రశ్నగా భారత ప్రభుత్వం తీసుకోలేదు. ఇంతకాలం దేశం సంపాదించుకున్న ప్రతిష్ట మీద నీలినీడలు ప్రసరించడం ఒకటైతే, వినియోగదారులలో వీటి పట్ల భయం వ్యాపించడం గురించే ఎక్కువ ఆలోచించవలసి ఉంటుంది. నాణ్యమైన మందులను అందుబాటు ధరలో సరఫరా చేస్తూ ఫార్మాస్యుటికల్ రంగంలో తనదైన ముద్రవేసుకుని అంతర్జాతీయ యవనికపై భారత్ దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో ఇక్కడ తయారైన కొన్ని మందులు ఇటీవల విదేశాలలో వివాదాస్పదం కావటంతో కేంద్రం అప్రమత్తం అయ్యింది. నకిలీ లేదా నాసిరకం మందులు తయారీ సంస్థలపైన కొరడా ఝుళిపించింది. ఇది ముగిసిపోలేదని, దాడులు కొనసాగుతాయని ప్రకటించింది. నకిలీ మందులు తయారీని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని కూడా వెల్లడించింది.

18 కంపెనీల లైసెన్సుల రద్దు ..
26 కంపెనీలకు షోకాజ్ నోటీసులు...
మూడు కంపెనీల్లో ఓ రకం మందు తయారీకి అనుమతులు రద్దు...

ఔషధరంగంలో

దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఔషధ నియంత్రణ అధికారులు జరిపిన దాడుల పర్యవసానమిది. ఇందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కూడా ఉన్నాయి. మొదటిదశలో 76 కంపెనీల నుంచి రాండమ్‌గా సేకరించిన నమూనాల ఆధారంగా 203 కంపెనీలను అధికారులు గుర్తించి తనిఖీలకు సిద్ధం అయ్యారు. రాబోయే రోజుల్లో ఈ తనిఖీలు కొనసాగుతాయని అధికారులు ప్రకటించారు. భారత్ కంపెనీలు తయారుచేసిన కొన్ని మందులు విదేశాల్లో కొందరి ప్రాణాలకు ముప్పుగా పరిణమించాయని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులకు ప్రాధాన్యం ఏర్పడింది. ఔషధాల తయారీ మీద, విశ్వసనీయత, ప్రామాణికతల పైన తమకు రాజీ లేదని 2018 సెప్టెంబర్‌లో కూడా ఒకసారి కేంద్ర ప్రభుత్వం రుజువు చేసుకుంది. ఫిక్స్‌డ్ కాంబినేషన్ డ్రగ్స్ విభాగంలో చాలా మందులను సుదీర్ఘ న్యాయ పోరాటం తరువాత భారత ప్రభుత్వం నిషేధించింది. ఆ విధంగా ప్రజారోగ్యం పట్ల తమకున్న నిబద్ధతను చాటుకుంది. ఇంతకీ భారత దేశంలో ఔషధాల తయారీ, అందుకు అనుమతులు ఎలా ఉన్నాయి?

హరియాణాలోని మైడెన్ బయోటెక్ తయారు చేసిన నాలుగు ఔషధాలకు (దగ్గు నివారణకు వాడే సిరప్‌లు) జాంబియాలో 70 మంది చిన్నారుల మరణాలతో సంబంధం ఉందని ఆరోపణలొచ్చాయి. ఈ కొత్త వివాదానికి ఇదే నాంది. నోయిడాలోని మేరియన్ బయోటెక్ నంస్థ రూపొందించిన రెండు సిరప్‌లతో ఉజ్బెకిస్తాన్‌లో 18 మరణాలకు సంబంధం ఉందని ఫిర్యాదులొచ్చాయి. దేశ, రాష్ట్ర బృందాలు జరిపిన సంయుక్తదాడుల అనంతరం, ఈ రెండు కంపెనీలలోనూ ఉత్పత్తిని నిలిపివేశారు. అక్కడ నుంచి సేకరించిన శాంపిళ్ల ఆధారంగా మైడెన్ బయోటెక్‌లో నాణ్యతాలోపం లేదని అధికారులు తేల్చారు. మేరియన్ ఆ విషయంలో విఫలమైంది. దీని మీద చర్యలకు అధికారులు సిఫార్సు చేశారు. మరో సంఘటనలో చెన్నై కేంద్రంగా పనిచేసే సంస్థ ఉత్పత్తి చేసిన కంటి చుక్కల మందు 55 ప్రతికూల సంఘటనకు కారణమైంది. బ్లడ్ స్ట్రీమ్ ఇన్ఫెక్షన్ కారణంగా అమెరికాలో ఒక వ్యక్తి చనిపోయాడు. మరికొందరు చూపు కోల్పోయారు. దాంతో కంపెనీ స్వచ్ఛందంగా మార్కెట్ నుంచి తమ ఉత్పత్తిని వెనక్కి తెప్పించుకుంది. ఇక్కడ తనిఖీలు చేపట్టారు. ఉత్పత్తిని నిలిపివేశారు.

15 రోజుల క్రితం అధికారులు చర్యలకు ఉపక్రమించారు. కంపెనీలు నాసిరకం లేదా నకిలీ

చేదుమాత్రలు

మందులు తయారు చేయరాదని సూచించారు. అవి కచ్చితంగా మంచి తయారీ పద్ధతులను అనుసరించాలని సూచించారు.

కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ ఈ ఏడాది నిర్వహించిన చింతన్ శిబిర్‌లో డ్రగ్స్ కాస్మొటిక్స్ చట్టంలోని షెడ్యూల్ ఎం ప్రకారం ఫార్మా సంస్థలు మంచి తయారీ పద్ధతులు అనుసరించటం అన్న అంశంపైన చర్చించారు. ఇందుకు కంపెనీలకు కొంత గడువు ఇవ్వాలన్న ప్రతిపాదనలొచ్చాయి. డ్రగ్ నియంత్రణ అధికారులు, ఇతర భాగస్వాములు పాల్గొన్నారు. ఇప్పటికే డబ్ల్యుహెచ్ఓ.. జీఎంపీ విధానాలు అమలులో ఉన్నా కొన్ని కంపెనీలు మాత్రమే వాటిని పట్టించుకుంటున్నాయని ఈ రంగానికి చెందిన అధికారులు చెబుతున్నారు. ఇవేమిటో చూద్దాం.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు

ఆయా ఫార్మా సంస్థలు మంచి తయారీ పద్ధతులు (గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్– జీఎంపీ) ను తప్పనిసరిగా అనుసరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. నాణ్యతా ప్రమాణాల మేరకు ఆయా మందులను స్థిరంగా ఉత్పత్తి చేసే ప్రక్రియను జీఎంపీగా పిలుస్తారు. ఆయా ఉత్పత్తుల్లో తయారీలో ఉన్న రిస్క్‌ను వీలయినంత వరకూ తగ్గించుకోవటం దీనివల్ల సాధ్యమవుతుంది.

- ఇందులో ఐదు 'పీ'లుప్రధాన పాత్ర పోషిస్తాయి. అవి పీపుల్, ప్రొడక్ట్స్, ప్రాసెసెస్, ప్రొసీజర్ (లేదా పేపర్ వర్క్), ప్రెమిసెస్. వాటి గురించి విడివిడిగా తెలుసుకుందాం.
- మొదటిది పీపుల్. ఇందులో భాగస్వాములయిన ఉద్యోగులంతా తయారీ విధానాలను, నిబంధనలను తప్పనిసరిగా పాటించి తీరాలి. తమకు అప్పచెప్పిన బాధ్యతలను, అందులో తమ పాత్రను సక్రమంగా అర్థం చేసుకుని ఆచరణలో పెట్టాలి. ఇందుకు అవసరమైన శిక్షణను వారికి అందించాలి.
- నాణ్యతా ప్రమాణాల మేరకు ఉత్పత్తులు రూపొందించాలి. వినియోగదారులకు చేరే ముందు వీటిని నిర్ధారించుకునేందుకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలి. తయారీలో ప్రతి దశలోనూ ఇందులో వాడే సామాగ్రి, ప్రోడక్టులు, ఇతర ఉత్పత్తులు నిర్దేశిత పరిమాణాల్లో ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి.
- విధివిధానాలను రికార్డు చేసి దానిని ఉద్యోగులందరికీ పంపిణీ చేయాలి. ఉద్యోగులంతా దానిని ఆచరిస్తున్నారా లేదా సంస్థ నిర్దేశించుకున్న స్థాయి మేరకు పని చేయగలుగుతున్నారా లేదా అనేది నిర్ణీత సమయాల్లో విశ్లేషించాలి.
- కొన్ని రకాల మార్గదర్శకాలను అనుసరించి లక్షిత గమ్యాన్ని చేరటానికి కొన్ని పద్ధతులను అనుసరించాలి. దీనికి ఉద్యోగులంతా కట్టుబడి ఉండాలి. ఏ మాత్రం దానినుంచి పక్కకు తొలగినా తక్షణం ఆ విషయం రిపోర్టు చేయాలి. దానిపైన విచారణ చేపట్టాలి.
- ప్రాంగణం మొత్తాన్ని పరిశుభ్రంగా ఉంచాలి. కాలుష్యానికి, ప్రమాదాలకు, మరణాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలి. యంత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలి. అవి తగిన విధంగా పని చేస్తున్నాయా లేదా ఆశించిన విధంగా ఫలితాలు ఇస్తున్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. ఇందుకు అవసరమైన 'మెంటెనెన్సు'ను చేపట్టాలి.

జీఎమ్పీలో పది సూత్రాలుంటాయి

1. ముందుగా ప్రామాణిక పద్ధతి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్–ఎస్ఓపీ) రూపొందించాలి.
2. ఎస్ఓపీలో పేర్కొన్న విధంగా అంతా సక్రమంగా అమలయ్యేలా చూడాలి.
3. విధివిధానాలను తప్పనిసరిగా కాగితం మీద పెట్టాలి.
4. ఎస్ఓపీ సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు ధృవీకరించుకోవాలి.
5. పనివిధానంలో ఎప్పటికప్పుడు అవసరమైన మార్పులు చేసుకోవాలి.
6. అందుబాటులో ఉన్న వ్యవస్థలను, సౌకర్యాలను, పరికరాలను సరిగా నిర్వహించుకోవాలి.
7. పనివాళ్ల సామర్థ్యం మెరుగుకు చర్య తీసుకోవాలి.
8. ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచటం ద్వారా కాలుష్యానికి ఆస్కారం లేకుండా చూడాలి.
9. నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, దానిని పనిలో భాగంగా చేయాలి.
10. ఎప్పటికప్పుడు జీఎంపీ ఆడిట్ నిర్వహించాలి.

ప్రతి తయారీ సంస్థ తప్పనిసరిగా జీఎంపీ నిబంధనలు పాటించి తీరవలసి ఉంటుంది. వాటి ఉత్పత్తిని క్రమబద్ధీకరించటం, తనిఖీ చేయటం, ఆ ఉత్పత్తులు సమర్థవంతమైనవి, సురక్షితమైనవని ధృవీకరించటం వంటివన్నీ ప్రభుత్వం చేతిలో ఉంటాయి. ఉదాహరణకు, అమెరికానే తీసుకుంటే, అక్కడ జీఎంపీని అమలుచేసే బాధ్యతను యూఎస్ ఎఫ్ డీఏ చూస్తుంది. అది కరెంటు గుడ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ (సీజీఎంపీ) ద్వారా దీనిని అమలు చేస్తుంది. కాస్మొటిక్స్, ఫుడ్, మెడికల్ డివైసెస్ పరిశ్రమలు ఈ పరిధిలోకి వస్తాయి. తయారీ సంస్థ సీజీఎంపీ నిబంధనలు పాటిస్తున్నదా లేదా అనేది నిర్ధారించటం కోసం ఎఫ్‌డీఏ తనిఖీలు చేపడుతూంటుంది. ఎక్కడయినా నిబంధనలను ఉల్లంఘించినట్టు గుర్తించినపక్షంలో, ఎఫ్‌డీఏ ఆయా ఉత్పత్తులన్నింటిని

వెనక్కి రప్పిస్తుంది. దానివల్ల సంస్థ వ్యాపార ప్రయోజనాలకు విఘాతం ఏర్పడి తీరుతుంది. నాణ్యత లేని మందులు వినియోగ దారుల ఆరోగ్యానికి ముప్పు తెస్తాయి.

జీఎంపీ నిబంధనలను ఆచరించి, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వటం వల్ల మందులు తయారుచేస్తున్న కంపెనీల పేరు ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. బ్యాచ్ మందులను వెనక్కి రప్పించవలసి రావటం, వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావటం వంటి వాటికి ఆస్కారం ఉండదు. జీఎంపీ ప్రమాణాలను ఆచరించాలంటే దిగువ నిబంధనలను పాటించాలి.

1. నిపుణుల బృందం

జీఎంపీ నిబంధలను తు.చ. తప్పకుండా పాటించే నిపుణులను ఎంచుకోవాలి. నాణ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, సమస్యల పరిష్కారానికి వారు అనువైన మార్గాలను ఎంచుకోగలుగుతారు. ఈ బృందం పనితీరులో అక్కడున్న పరికరాలు, యంత్రాల వినియోగం, వాటి నిర్వహణ, సిబ్బంది నైపుణ్యాలను పరిశీలించటం ఒక భాగం అవుతుంది.

2. ధృవీకరణ

ఎప్పటికప్పుడు అన్ని పనులు సక్రమంగా సాగుతున్నాయా లేదా అనేది గమనిస్తూ వాటిని రికార్డు చేయటం ఇందులో భాగం. అందులో విధానాలు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత, కంప్యూటర్ల పనితీరు, విశ్లేషణ విధానాలు... ఇలా నాలుగు అంశాల్లో పనితీరును ధ్రువీకరించుకోవలసి ఉంటుంది.

3. ఆకస్మిక తనిఖీలు

అప్పుడప్పుడు ఆకస్మికంగా ఆడిట్ చేపట్టటం నిర్దేశించుకున్న విధంగా అన్ని సక్రమంగా సాగుతున్నాయా లేదా అనేది నిర్ధారించుకోవటానికి దోహదం చేస్తుంది. ఎక్కడ అవి అమలుకాకపోతే, అందుకు మూల కారణం ఏమిటనేది తక్షణం పట్టుకోగలగాలి. అది ముదిరిపోకుండా చర్యలు తీసుకోవాలి.

4. శిక్షణ

జీఎంపీ ప్రమాణాలను అందరూ ఆచరించటానికి సిబ్బందికి శిక్షణ ఇవ్వటం అనేది మెరుగైన మార్గం. సమగ్రంగా రికార్డులను నిర్వహించటం, పారిశుద్ధ్యం అమలు, పరికరాల నిర్వహణ, లేబిలింగ్ చేయటం, ఎస్ ఓపీ వంటి అంశాలు శిక్షణలో భాగం కావాలి. దీనివల్ల జీఎంపీని సమగ్రంగా అర్థం చేసుకోగలుగుతారు. తమ పని తీరును మెరుగుపరచుకోవటానికి రోజువారీ పనిలో వాళ్లు చేసే తప్పులు తగ్గుతాయి.

డాక్టర్ పార్థసారథి చిరువోలు
సీనియర్ జర్నలిస్ట్

విశిష్టమైన జనఔషధి కేంద్రాలు

వైద్య, ఆరోగ్యానికి సంబంధించి మోదీ ప్రభుత్వం ప్రారంభించిన పథకాల్లో ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రాలు ప్రతిష్ఠాకరమైనవి. ప్రజలకు నాణ్యమైన మందులను అతి తక్కువ ధరకు అందించటం వీటి ఉద్దేశం. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఐదు జనరిక్ మందుల్లో ఒకటి భారత్‌లోనే తయారవుతోంది. అలాగే దేశంలో ఉన్న జన ఔషధి కేంద్రాలు మార్కెట్ ధర కంటే 50 నుంచి 80 శాతం తక్కువ ధరకు మందులను అందిస్తున్నాయి. గత ఎనిమిదేళ్ల కాలంలో ఈ అవుట్ లెట్ల సంఖ్య, వాటి అమ్మకాలు వందశాతం పెరిగాయి. సగటున 1.2 మిలియన్ల మంది ప్రజలు జన ఔషధి కేంద్రాలను రోజూ సందర్శిస్తున్నారు. ఈ పథకం కింద 1759 మందులు, 280 సర్జికల్ ఐటమ్స్ అందుబాటులో ఉన్నాయి. యాంటీ కేన్సర్ డ్రగ్‌లు కూడా ఇందులో ఉండటం విశేషం. దేశవ్యాప్తంగా 700 జిల్లాల్లో 8,689 జన ఔషధి కేంద్రాలున్నాయి. వాటికి తగినంత ప్రచారం కల్పిస్తే ప్రజల నుంచి వారికి మరింత ఆదరణ కలుగుతుంది. ఔషధ రంగంలో భారత్ గడించిన ఖ్యాతికిది నిదర్శనం.

ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవ్యా దాదాపు 100 మంది విదేశీ ప్రతినిధులతో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన పథకంపైన సమావేశం నిర్వహించారు. ఇందులో విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా పాల్గొన్నారు. కొవిడ్-19 పరిణామాల అనంతరం వైద్య ఆరోగ్యరంగంపైన దృష్టి సారించవలసిన అవసరం ఉందని చెప్పారు. 50 శాతం ఎగుమతులు నిర్వహిస్తున్న భారత్‌ను 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్' గా పిలవటం సమంజసమని పేర్కొన్నారు. పేదలకు కమర్షియల్ మార్కెట్‌తో పోలిస్తే 50 నుంచి 80 శాతం తక్కువ ధరకు నాణ్యమైన మందులను అందించటం జనఔషధి కేంద్రాల విశిష్టత అని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఇండియా ఫార్మా ఎగుమతిదారులతో కలిసి వేగంగా అమ్ముడయ్యే 50 రకాల మందులను సేకరించాలని, దానితో పాటు ఇతర దేశాలతో ఐటీ, సప్లై చెయిన్, ప్రచారం విధానాలను జోడించాలని సూచించారు. భారత్ ఆచరిస్తున్న ఉత్తమ విధానాలను గమనించి తమ దేశాలలో ఆచరించవలసిందిగా సూచించారు. విదేశాంగమంత్రి జైశంకర్ మాట్లాడుతూ, అభివృద్ధిచెందిన దేశాలలో సైతం ఆర్థిక అనమానతలు ఉన్నాయని, దానితో అంతర్జాతీయ ప్రపంచంలో అందరికీ వైద్యాన్ని అందుబాటులో తేవటం ఎలా అన్నది అందరినీ ఒక చోటకు చేర్చిందని పేర్కొన్నారు. మూడు 'ఏ'లు అందరినీ ఇక్కడకు చేర్చాయని అన్నారు. అవి స్తోమత, సౌలభ్యం, లభ్యత (ఎఫర్టబులిటీ, ఎక్సెసబులిటీ, ఎవైలబులిటీ).ఆయా దేశాలలో జనఔషధి కేంద్రాలు ఏర్పాటు చేయటానికి అవసరమైన సహకారం అందిస్తామని అన్నారు.

ఈ-ఫార్మశీల నియంత్రణకు బిల్లు

కేంద్ర ప్రభుత్వం ఆన్ లైన్ ఫార్మశీలను నియంత్రించటానికి సిద్ధమైంది. ఇందుకు న్యూ డ్రగ్స్, మెడికల్ డివైసెస్, కాస్మొటిక్ బిల్లును సిద్ధం చేసింది. ఆన్ లైన్ విధానంలో అమ్మే మందులను నిషేధించటం, నియంత్రించటం, క్రమబద్ధీకరించటం వంటివి ప్రభుత్వం చేయవచ్చు అని ఈ బిల్లు ముసాయిదాలో పేర్కొంది. ప్రభుత్వం అనుమతి

లేకుండా అవి ఇకపై మందులను అమ్మటం, పంపిణీ చేయటం వంటివి చేయకూడదు.

దేశవ్యాప్తంగా ఈ- ఫార్మశీలు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయి. అవి మందులపైన భారీ రాయితీని ఇస్తున్నాయి. దానితో వాటిని క్రమబద్ధీకరించాలనే డిమాండ్లు రిటైల్ కెమిస్టుల నుంచి, ఫార్మాస్యుటికల్ సంస్థల నుంచి వస్తున్నాయి.

రిజిస్ట్రేషన్ లేని ఈ-ఫార్మశీలపైన నిషేధం విధిస్తూ 2018లో కేంద్ర వైద్య ఆరోగ్యసంస్థ ముసాయిదా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇందులో ఆన్ లైన్లో నార్కోటిక్స్, సైకో ట్రోపిక్ డ్రగ్ లు, ట్రాంక్విలైజర్లను అమ్మకాలపైన నిషేధం విధించారు. ఇందుకోసం 1945 నాటి డ్రగ్స్, కాస్మొటిక్స్ నిబంధనలను సవరించింది.

2015లో ఈ ఫార్మశీలపైన కన్సల్టేటివ్ కమిటీని నియమించారు. ఉన్నతస్థాయిలో 86 సార్లు చర్చించిన అనంతరం 2016లో డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియాకు నివేదిక సమర్పించారు.

కొత్త బిల్లు ప్రకారం, తన సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకోవచ్చు. ప్రస్తుతం తయారీ లైసెన్సులన్నీ రాష్ట్రాల డ్రగ్ నియంత్రణ సంస్థల చేతుల్లో ఉన్నాయి. గత జులైలో ఈ ముసాయిదాను సలహాలు సూచనల నిమిత్తం ప్రజలకు అందుబాటులో ఉంచారు. దాంతో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖకు, సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌కు అనేక సూచనలు అందాయి. వీటన్నింటిని ఆధారంగా మంత్రిత్వశాఖ అవసరమైన సవరణలు చేసి మధ్యంతర సంప్రదింపుల కోసం పంపారు.

క్లినికల్ ట్రయల్స్‌కు సంబంధించిన అంశంలోనూ కొన్ని ప్రతిపాదనలు చేశారు. కొత్త చట్టం ప్రకారం, కొత్త ఔషధాల నిమిత్తం నిర్వహించే క్లినికల్ ట్రయల్స్, మెడికల్ డివైజెస్, అలాగే వీటిని నిర్వహించేటప్పుడు చనిపోవటంగానీ, గాయపడటం గానీ సంభవించటం.. ప్రయోగంలో భాగస్వాములయిన మెడికల్ మేనేజిమెంటు మొత్తం న్యూడ్రగ్స్ అండ్ క్లినికల్ ట్రయల్స్, 2019 పైన ఆధారపడుతుంది. మెడికల్ డివైజెస్‌ను కూడా డ్రగ్స్ గానే పరిగణిస్తారు తప్ప దానికి ప్రత్యేకమైన నిర్వచనం అంటూ ఉండదు. ఇంతకు ముందు ఆయుర్వేదం, యునాని, సిద్ధ ఔషధాలను. కాస్మొటిక్ లను మాత్రమే నియంత్రించే ఆయుష్‌లో సోవా, రిగ్పా, హోమియోపతి వ్యవస్థలను కూడా చేర్చారు.

మందులపైన నిషేధం

గత ఏడాది సెప్టెంబరులో కేంద్రవైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవ్య 27 విభాగాల్లో 384 మందులతో నేషనల్ లిస్ట్ ఆఫ్ ఎస్సెన్సియల్ మెడిసిన్స్ (ఎన్ఎల్ఈఎమ్) జాబితాను విడుదల చేశారు. ఇందులో 26 మందులను ఈ జాబితా నుంచి తొలగించారు. ఉదాహరణకు ఎసిడిటీకి, ఉదర సంబంధమైన ఇతర సమస్యలకు వాడే రాంటాక్, జైన్ టాక్, ఎసిలోక్ అన్న బ్రాండ్ నేమ్‌తో విక్రయించే రనిటుడీన్ కూడా ఇందులో ఉంది. ఇందులో కేన్సర్ కారక రసాయనాలు

ఉన్నాయన్న అనుమానంతో దానిని నిషేధించారు.

2020లో, ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ డి ఏ) మొత్తం రనిటుడీన్ మందులను వెనక్కి తీసుకుంది. ఇందులో తక్కువ స్థాయి నైట్రోసోడిమే థైల్మైన్ (ఎన్ డి ఎమ్ ఏ) ఉందని, ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫార్మకాలజీ అధ్యయనాన్ని ప్రకటించింది. దీనితో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా వాడే కొన్ని యాంటీబయోటిక్స్, వాక్సిన్లు, కేన్సర్ డ్రగ్‌ల ధరలను తగ్గించి వాటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

- మొత్తం 14 కాక్ డ్రయిల్ డ్రగ్స్ పైన నిషేధం విధించవలసిందిగా డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ)కు చెందిన ఎపెక్స్ ఎడ్విజరీ బోర్డు సూచించింది. రెండు లేదా అంతకు మించిన డ్రగ్‌లను తగిన నిష్పత్తిలో కలిపి ఒకే మందుగా రూపొందించటాన్ని కాంబినేషన్ డ్రగ్‌లుగా పిలుస్తారు. ఇందులో అనేక దగ్గు నివారణ మందులున్నాయి.
- 2018లో పెయిన్ కిల్లర్లు, యాంటీ బయోటిక్, శ్వాస, గ్యాస్ట్రో, ఇంటెస్టినాల్ వ్యాధులకు సంబంధించిన ఆరువేల బ్రాండ్లపైన నిషేధం విధించారు.

నిషేధిత మందుల సిఫార్సు

2016లో నిర్వహించిన ఒక సర్వేలో ఒక ఆసక్తికరమైన విషయం వెల్లడయింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిషేధిత 344 కాంబినేషన్ల మందులలో ఏదో ఒక దానిని తాము వ్యాధిగ్రస్తులకు సూచిస్తున్నామని దాదాపు 80 శాతం మంది వైద్యులు పేర్కొన్నారు. నిజానికి నిషేధించిన మందుల్లో ఎక్కువ యాంటీ బయోటిక్స్, పెయిన్ కిల్లర్లు ఉన్నాయి. వీటిని నిషేధించటం వల్ల తమ పేరుప్రతిష్ఠలపై ప్రభావం పడిందని భావిస్తున్నారు. హెల్త్ కేర్ సంస్థ ఈమెడ్ నెక్సెస్ ఈ సర్వే నిర్వహించింది. దేశంలో 4,892 మంది వైద్యుల నుంచి అభిప్రాయాలను రాబట్టింది. ఇందులో పాల్గొన్న పది మందిలో నలుగురు ఈ నిషేధం 'అనవసరం' అని అభిప్రాయపడ్డారు. దీనితో ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్స్ సంస్థ నిషేధం అంశాన్ని పున:పరిశీలించవలసిందిగా



డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియాకు లేఖ రాసింది. రెండు కంటే ఎక్కువ ఫార్ములాలు లేదా ఇంగ్రేడియెంట్స్ ఉండటం వల్ల కేంద్రం ఈ మందులపై నిషేధం విధించింది. "జలుబు ఒక్కటే బాధిస్తున్నప్పుడు రోగికి జ్వరం మందు ఇవ్వటం ఎందుకు. ఈ మందులను ఎక్కువగా ఉపయోగించటం వల్ల ఔషధ నిరోధక శక్తి ఎక్కువవుతోంది" అని వైద్యనిపుణులు చెబుతున్నారు. 60 శాతం మంది వైద్యులు నిషేధాన్ని సమర్థించారు. మీడియాలో నిషేధిత మందులను గురించి వార్తలు రావటం వల్ల, గతంలో ఈ మందులను వాడటం వల్ల ఏమైనా ఇబ్బందులు ఉంటాయా అని కొందరు వైద్యవృత్తిలో ఉన్నవారిని కలిసి అడిగారు.

కొవిడ్ అనంతర పరిస్థితుల్లో...

స్వాతంత్ర్యానంతరం భారత చరిత్రలో ఆరోగ్యరంగంలో దురదృష్టకర పరిణామాలు కొవిడ్-19 రెండో దశ నందర్భంగా 2021లో సంభవించాయి. తగిన వైద్యసేవలందక ప్రజలు అలమటించిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వాలు కూడా చాలా సందర్భాల్లో నిస్సహాయంగా ఉండిపోవలసి వచ్చింది. ఆసుపత్రులలో పడకలు, మెడికల్ ఆక్సిజన్, మందుల కోసం పడరాని పాట్లు పడ్డారు. ఈ సందర్భంగా కార్పొరేట్ ఆసుపత్రులు అందినకాడికి దోచుకున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో అరకొర సౌకర్యాలు ఉండటం వారికి కలిసొచ్చింది. డబ్బు ఖర్చయినా ఫరవాలేదు. ప్రాణాలు దక్కితే చాలు అనుకుని బాధిత కుటుంబాలు అప్పో సొప్పో చేసి లక్షలు తెచ్చి వైద్యుల చేతిలో పోశారు. అంత ఖర్చు చేసినా తమ వారి ప్రాణాలు దక్కక ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయారు. మే, జూన్ 2021లో దేశవ్యాప్తంగా అత్యధికంగా కేసులు, రోజువారీ మరణాలు సంభవించాయి. అప్పటి నుంచి ప్రజల్లో ఆరోగ్యం పట్ల భయం, అభద్రత అనేవి మరింతగా పెరిగిపోయాయి. ప్రజల అమాయ కత్వాన్ని, బలహీనతను వైద్యులు, ఫార్మసిస్టులు, మెడికల్ షాపులు, డయోగ్నస్టిక్ సెంటర్ల వాళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఇదో మాఫియాగా తయారైంది.

మారిన జీవనశైలివల్ల కావచ్చు, ఆహారపు అలవాట్ల వల్ల కావచ్చు, రోజువారీ జీవనపోరాటం వల్ల వచ్చే ఒత్తిడి వల్ల కావచ్చు. ఇప్పుడు రోగనిరోధక శక్తి చాలా తగ్గిపోయింది. దాంతో ప్రజలు ఇట్టే జబ్బు పడుతున్నారు. ఒకప్పుడు వాము, సొంఠి, పసుపు లాంటివి వాడి ఇంటి వైద్యాలతో బి.పి., సుగర్, థైరాయిడ్ లాంటివి తగ్గించుకునేవారు. ఇప్పుడు బాధితులు ఆసుపత్రులను ఆశ్రయించక తప్పటం లేదు. అదే దోపిడీకి నాంది. ముందుగా పరీక్షల ప్రహసనం. వైద్యుని దగ్గరకు వెళ్లగానే, అవసరం ఉన్నా లేకపోయినా సాధారణ జ్వరమే అయినా 10 నుంచి 15 రకాల పరీక్షలు రాస్తారు. ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న డయోగ్నస్టిక్ సెంటర్‌లోనే పరీక్ష చేయించాలి. ఆ తర్వాత చాంతాండంత మందుల జాబితా రాస్తారు. అన్ని ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రుల ప్రాంగణాల్లో మందుల షాపులు ఉంటాయి. ఆయా డాక్టర్లు రాసే మందులు అక్కడే లభ్యమవుతాయి. అక్కడే తీసుకోవాలని నిబంధన విధించి మరీ వాళ్ల చేత కొనిపిస్తారు. సదరు ఫార్మసీ కంపెనీతో వైద్యులకు ఒప్పందం ఉంటుంది. వారు అందించే కమిషన్లు, బహుమతులు, విదేశీ ప్రయాణాల కుకక్కుర్తి పడి వైద్యులు ఎక్కువ సంఖ్యలో మందులు రాస్తూంటారు. అవీ ఫార్ములేషన్ మందులు. మందు ఒకటే, అవి పనిచేసే లక్షణం ఒకటే అయినా, జెనరిక్ మందులు సిఫార్సు చేయరు. ఫార్మా కంపెనీలు ఆయా జబ్బులపై పరిశోధనలు చేస్తూ ఉంటాయి. ఇందులో విజయవంతం అయిన కంపెనీలు పేటెంట్ సాధిస్తాయి. దీనివల్ల 20 ఏళ్ల పాటు ఆ కంపెనీకి ఉత్పత్తిపైన గుత్తాధిపత్యం లభిస్తుంది. మరే కంపెనీ దాని ఫార్ములాను ఉపయోగించకూడదు. ఈ సంస్థలు తయారు చేసిన మందు లను 'బ్రాండెడ్ మందులు' అని వ్యవహరిస్తారు. పరిశోధనలు, ప్రయోగాలు, క్లినికల్ ట్రయల్స్ తదితరాలకు భారీగా ఖర్చు చేశామని చెప్పి మందులకు ఎక్కువ ధర నిర్ణయిస్తారు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత ఇతర కంపెనీలు అదే ఫార్ములాతో మందులను తయారు చేస్తాయి. వాటిని 'జెనరిక్ మందులు' అని పేర్కొంటారు. బ్రాండెడ్ మందులు పాటించవలసిన ప్రమాణాలన్నీ పోస్తాయి. పైగా తక్కువ ధరకే లభ్యం అవుతాయి. ఈ విషయం తెలిసినా వైద్యులు జెనరిక్ మందులు రాయరు. నూటికి 90 శాతం మంది నిబంధనలు పాటించరు.

మరోవైపు డాక్టర్లు సిఫార్సు చేసిన మందుల దుకాణదారు అందించాడా లేదా అన్నది ఎప్పుడూ చిక్కు ప్రశ్నే. డాక్టర్ల చేతి రాత అర్థంకాదు. నాసిరకం, నకిలీ మందులు అంటకట్టినా దానిని గుర్తించగలిగే పరిస్థితులు లేవు. జెనరిక్ మందులను ఫార్ములేషన్ మందుల పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఎంఆర్పీ ధరలకు వన్నులు కలిపి మరీ అమ్ముతున్నారు. దీన్ని నియంత్రించే వ్యవస్థ లేదు. డ్రగ్ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. తగిన విద్యార్హతలు ఉన్నవాళ్లని

మెడికల్ షాపుల్లో ఉంచాలని నిబంధనలు ఉన్నా అరకొర చదువులు ఉన్నవారిని తక్కువ జీతం ఇచ్చి పనిచేయించుకుంటున్నారు.

అమెరికాలో "ఆరెంజ్ బుక్" అనేది అమలులో ఉంది. ఆమోదం పొందిన మందులు, వాటి ఫార్ములా వివరాలన్నీ దాని ద్వారా తెలుసుకోవటం వీలవు తుంది. మనదేశంలో కూడా ఈ విధానం అమలు చేస్తే బావుంటుందని వైద్యరంగ నిపుణులు సూచిస్తు న్నారు. ఇకపోతే కల్తీ మందులను కనుగొనగలిగే వ్యవస్థ లేదు. అవన్నీ అందమైన ప్యాకింగ్‌లలో వస్తున్నాయి. భారత్‌లో తయారవుతున్న మందులలో 20 శాతం నకిలీవని, రూ.16వేల కోట్ల నకిలీ మందులు విక్రయం అవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐదేళ్లక్రితం ప్రకటించింది. ఇప్పుడు అది తగ్గుముఖం పట్టిందని చెప్పటానికి కూడా ఆధారాల్లేవు. ఫార్మా సెక్యూర్ కంపెనీ, ఎస్ఎంఎస్ ల్యాబ్‌తో కలిసి డేటా బ్యాంక్ రూపొందించింది. మందు పేరు, దాని బ్యాచ్ నెంబరు ఆ సంస్థకు ఎస్ ఎమ్ ఎస్ చేస్తే మందు నకిలీయా, నాణ్యమయినదా అని చెబుతానని గతంలో ప్రకటించింది.

ఫార్మా రంగంలో పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వస్తోంది. ఈ రంగంలో పరిశోధన, అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టిపెట్టాలని బడ్జెట్లో నిర్దేశం చారు. నైపుణ్యాభివృద్ధికి, స్థానీయంగా వైద్య ఉపకరణాల తయారీకి ఏర్పాట్లు చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందు కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్' లను ప్రారంభించా లన్న కేంద్ర నిర్ణయాన్ని పరిశ్రమల వర్గాలు స్వాగతించాయి.

కృత్రిమ మేధ ఆధారిత మూడు ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తారు. అలాగే కొత్త విద్యా సంస్థలను ఏర్పాటు చేసి వైద్య ఉపకరణాల రంగంలో నిపుణులయిన వైద్యనిపుణులను తయారు చేస్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్థానిక పరిశ్రమల వర్గాల వారు చవకగా లభించే చైనా ఉత్పత్తులతో పోటీ పడలేక పోతున్నారు. దానితో పాటు తక్కువ డ్యూటీ ధర, దిగమతులలో సౌలభ్యం వల్ల చైనా నుంచి విడిభాగాల ఉత్పత్తి పెరిగిపోతోంది. గత ఏడాది చైనా నుంచి దిగుమతి చేసుకున్న వైద్య ఉపకరణాల విలువ రూ.9 వేల కోట్ల నుంచి రూ. 15వేల కోట్లకు చేరింది. ఈ రంగంలో స్వావలంబనను సాధించాలంటే చాలా దూరం ప్రయాణించాలి. మరోవైపు ప్రజల ధన, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ మందుల పైన ప్రభుత్వ కొరడా ఝుళిపిస్తూ ఉండవలసిందే. 'ది ట్రూత్ పిల్: ది మిత్ ఆఫ్ డ్రగ్ రెగ్యులేషన్స్ ఇన్ ఇండియా' అన్న పుస్తకం కూడా సరైన సమయంలోనే విడుదలైందని చెప్పవచ్చు. దినేశ్ ఠాకూర్, ప్రశాంత్ రెడ్డి ఈ పుస్తకం ద్వారా వెల్లడించిన అంశాలు ప్రభుత్వం సత్వరమే కదల డానికి ఆస్కారం కల్పించాయి. జనరిక్ మందులు పేరుతో కంపెనీలు తయారు చేస్తున్నవి అసలు మందులంత నాణ్యమైనవని చెప్పడానికి సందేహించ వలసి ఉంటుందని రచయితల అభిప్రాయాన్ని కేంద్రం తీవ్రంగానే పరిగణించింది. అందుకే ఆ రంగానికి ఇంత కుదుపు ఇచ్చింది. తయారీతో దగ్గరే కాదు, అనుమతుల విషయంలోను సరైన నిబంధనలు అమలు కావడం లేదన్న ఆరోపణ కూడా ఈ పుస్తకంలో చేశారు. 1970 దశకం నుంచి వస్తున్న ఇలాంటి ఆరోపణలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని కేంద్రం నిర్ణయించడం స్వాగతించదగినదే. ★

విమర్శలకు దీటైన సమాధానం

కొందరు అంగుష్టమాత్రులు అదేపనిగా స్వాతంత్ర్య సమరయోధుల మీద బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారు. అలాగే పలువురు చరిత్రపురుషులను కూడా నిత్యం నిందిస్తూ ఉంటారు. ఇలాంటి వాళ్లకి తగిన సమాధానంగా ఏప్రిల్ 2, ఆదివారం మహారాష్ట్రలో 'సావర్కర్ గౌరవ యాత్ర' ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే స్వయంగా పాల్గొన్నారు. ఆయన తన స్వస్థలం థాణేలో యాత్రలో పాల్గొన్నారు. సావర్కర్ గౌరవార్థం ఒక యాత్రను నిర్వహిస్తున్నామని మార్చి మాసాంతంలోనే బీజేపీ–శివసేన పార్టీలు ప్రకటించాయి. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోను ఈ యాత్రను నిర్వహించాలని వారు నిర్ణయించారు.

వినాయక్ దామోదర్ సావర్కర్ భారత స్వాతంత్ర్యోద్యమంలో మేరునగధీరుడు. ఈ దేశంలో అధిక సంఖ్యాకులైన హిందువుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి స్వరాజ్యం సాధించుకోవడం అవాంఛనీయమన్న వాదనతో ఆయన నిలిచారు. హిందూ మహాసభ అధ్యక్షునిగా ఆయన స్వరాజ్య సమరంలో తనదైన పాత్రను నిర్వహించారు. గొప్ప వక్త. ఇంకా గొప్ప రచయిత. జీవితంలో ఇన్ని మహోన్నత కోణాలు ఉన్న ఒక సమరయోధుడిని గౌరవించడమే ధ్యేయంగా ఆ రెండు పార్టీలు ఈ యాత్రను ఆరంభించాయి.

వందలాది మంది పాల్గొన్న ఈ యాత్రలు కాషాయ రంగు జెండాలతో, టోపీలతో ధగధగలాడాయి. 'నేను సావర్కర్‌ను' అని టోపీల మీద రాసి, వాటిని ధరించి ఆ త్యాగధనుడి పట్ల ప్రజానీకం తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. సావర్కర్ జీవితం, రచనలను తెలియచేసే విధంగా నినాదాలు రాసిన వాహనం కూడా ఏర్పాటు చేశారు. నగరమంతా సావర్కర్ పెద్ద పెద్ద చిత్రాలను అలంకరించారు. రంగులు చల్లుకుంటూ, దేశభక్తి గీతాలు పాడుకుంటూ యాత్ర నిర్వహించారు.

బీజేపీ నాయకులు డాక్టర్ వినయ్ సహస్రబుద్ధె, థాణే ఎంఎల్ఏ సంజయ్ కేల్కర్, థాణే బీజేపీ శాఖ అధ్యక్షుడు, ఎంఎల్‌సీ నిరంజన్ దావ్‌ఖెర్, మాజీ మేయర్ ప్రతాప్ సర్నాయక్ తదితరులు కూడా ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్నారు. ముంబైలోను ఇదే తరహాలో యాత్ర నిర్వహించారు. నిజానికి మార్చి 30 నుంచి రాష్ట్రంలోను 288 నియోజకవర్గాలలోను సావర్కర్ గౌరవ యాత్రను నిర్వహిస్తానని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు

చంద్రశేఖర్ బవాన్‌కులే ఇంతకు ముందే ప్రకటించారు.

సావర్కర్ గౌరవార్థం ఉద్ధవ్ ఠాక్రే ఆధ్వర్యంలో కూడా మహావికాస్ ఆగాఢి తరఫున కూడా మరొక యాత్ర జరిగింది. మరాఠ్వాడా సాంస్కృతిక మండల్ మైదానంలో జరిగిన సభలో ఉద్ధవ్ ప్రసంగించారు. ఈ సమావేశంలో ఎన్‌సీపీ నాయకుడు అజిత్ పవార్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పాటోల్ కూడా పాల్గొనడం విశేషం. నిజానికి ఈ యాత్ర లన్నీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సావర్కర్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగానే జరిగాయి. ★

ఆధునిక కాలంలో రాజకీయాలను, నేరాలను వేరు చేసి చూడలేం. రెండూ కలగాపులగమయ్యాయి. రెండింటి మధ్య అవినాభావ సంబంధం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో రెండింటి మధ్య సంబంధం నానాటికీ బలపడుతోంది తప్ప బలహీనపడటం లేదు. దేశంలో పెద్ద రాష్ట్రమైన, దేశానికి గుండెకాయ వంటి ఉత్తర ప్రదేశ్‌లో ఇది మరింత వెర్రితలలు వేస్తోంది. దాని ఫలితాలను ఇప్పుడు చవిచూస్తోంది. రాజకీయ పార్టీలన్న తరువాత అక్కడక్కడా కొన్ని చీడపురుగులు ఉండటం సహజం. కానీ ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీల్లో ఇలాంటి చీడపురుగులకు లెక్కేలేదు. ఈ రెండు పార్టీలు నేరగాళ్ల అడ్డాగా మారిపోయాయి. నేరగాళ్ల కేంద్రంగానే అక్కడ రాజకీయాలు కొనసాగుతున్నాయి. మరీ ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ నేరగాళ్లకు చిరునామాగా మారింది. ఆ పార్టీలో రౌడీలు, గూండాలు, దోపిడీదార్లు, కిడ్నాపర్లకు కొదవలేదు. తాజాగా ఆ పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి అతిక్ అహ్మద్‌కు కిడ్నాప్ కేసులో ప్రయాగ రాజ్‌లోని ప్రజాప్రతినిధుల (ఎంపీ, ఎమ్మెల్యేలు) న్యాయస్థానం జీవితఖైదు, జరిమానా విధించింది.

నేరాలే అ

ఈ కేసులో మొత్తం 11 మందిపై పోలీసులు కేసు నమోదు చేయగా అతిక్‌తో పాటు మరో ముగ్గురిని కోర్టు దోషులుగా నిర్ధరించింది. నిందితుల్లో ఒకరు కేసు విచారణ సమయంలో మరణించారు. మరో ఏడుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. నలుగురు దోషులూ ఉమేష్ పాల్‌ను హతమార్చాలన్న ఉద్దేశంతో కిడ్నాప్ చేశారన్న ప్రాసిక్యూషన్ వాదనను కోర్టు విశ్వసించింది. ప్రాసిక్యూషన్ తరఫున గులాబ్ చంద్ అగ్రహరి వాదించారు. న్యాయమూర్తి దినేష్ చంద్ర శుక్లా తీర్పు వెలువరించారు. తీర్పు సందర్భంగా అహ్మదాబాద్‌లోని సబర్మతీ జైల్లో ఉన్న అతిక్‌ను పోలీసులు భారీ బందోబస్తు మధ్య కోర్టులో హాజరుపరిచారు. తొలుత గుజరాత్ నుంచి యూపీలోని నైనీ జైలుకు, అక్కడి నుంచి నిందితులను కోర్టుకు తరలించారు. శిక్ష ప్రకటన అనంతరం వెంటనే దోషులను మళ్లీ అదే జైలుకు తరలించారు.

అతిఫ్ అహ్మద్ ఆషామాషీ నాయకుడు కాదు. అదే సమయంలో సాధారణ నేరగాడు కూడా కాదు. నేరాలే శ్వాసగా బతుకుతున్న వ్యక్తి. ఆయనపై వందకు పైగా క్రిమినల్ కేసులు వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. తన కండబలంలో వరుసబెట్టి చట్ట సభలకు ఎన్నికయ్యాడు. అలహాబాద్ (పశ్చిమ) ప్రస్తుత ప్రయాగరాజ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అయిదుసార్లు గెలుపొందిన వీరుడు. 2014లో శ్రావస్తి నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు పోటీచేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చేతిలో పరాజయం పాలయ్యారు. కారాగారంలో ఉండటంతో 2019 ఎన్నికల్లో పోటీ చేయలేదు. మధ్యలో పార్టీ బహిష్కరించడంతో బీఎస్పీలో చేరారు. తరవాత రోజుల్లో మళ్లీ ఎస్పీ పంచన చేరారు. తాలిరోజుల్లో పూల్‌పూర్ నియోజకవర్గం నుంచి నేరుగా పార్లమెంటుకు ఎన్నికయ్యాడు. ప్రథమ ప్రధాని పండిట్ నెహ్రూ వంటి ప్రజాస్వామ్యవాది పోటీచేసిన నియోజకవర్గమిది. అలాంటి స్థానం నుంచి కరడుగట్టిన నేర చరితుడు పోటీ చేయడం, గెలుపొందడం చూసిన తరువాత ప్రజాస్వామం ఎటుపోతోందో అన్న బాధ, ఆవేదన కలగక మానదు.

తాజాగా ఒక హత్య కేసులో సాక్షి అయిన ఉమేష్ పాల్ కిడ్నాప్ కేసులో ప్రయాగరాజ్‌లోని ప్రజా ప్రతినిధుల (ఎంపీ, ఎమ్మెల్యేల)కోర్టు మార్చి 29న కోర్టు జీవితఖైదు, రూ. 5000 జరిమానా విధించింది. ఉమేష్ పాల్ జిల్లా పంచాయతీ బోర్డు సభ్యుడు. ఇది ఇప్పటి కేసు కాదు. దీనికి దాదాపు రెండు దశాబ్దాల చరిత్ర ఉంది. సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు అయిన అతిక్ నేర సామ్రాజ్యంలో చెలరేగిపోయేవాడు. ముఖ్యంగా ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు అడ్డూ అదుపూ ఉండేది కాదు. ఆ పార్టీ అధినేతలకు కుడిభుజంలా, నోట్లో నాలుకలా ఉండేవాడు. అధినేతల పరోక్షమద్దతు, భరోసా, సహకారంతో అతని నేర కార్యకలాపాలకు హద్దే ఉండేది కాదు. బహుజన్ సమాజ్ పార్టీ అధి కారంలో ఉన్నప్పుడు కూడా ఆయన కార్యకలాపాలకు పెద్దగా అడ్డేమీ ఉండేది కాదు. ఆ సర్కారు కూడా ఆయన్ని చూసీచూడనట్లు వదిలేసింది. దీంతో దాదాపు రెండు దశాబ్దాలుగా అతిక్ నేర సామ్రాజ్యం అవిచ్ఛిన్నంగా

తిక్ శ్వాస!

జైల్లో ఉండగా అతిక్ చేసిన వాదన వింతగా ఉండేది. యూపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎన్‌కౌంటర్లు చేస్తోందని ఆరోపించారు. అందువల్ల తనకు రక్షణ కల్పించాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇందుకు కోర్టు తిరస్కరించింది. అతిక్ వాదన పూర్తిగా అర్థరహితం. జైల్లో ఉన్న వారిని ఎలా ఎన్‌కౌంటర్ చేస్తారో ఎవరికీ అర్థం కాని విషయం. దానికి తందానా అన్నట్లు ఎస్పీ, బీఎస్పీ నాయకులు ప్రకటనలు చేయడం గమనార్హం.

కొనసాగింది. ఆయన 2006లో బహుజన్ సమాజ్ పార్టీ శాసనసభ్యుడు రాజుపాల్ హత్య కేసులో ప్రథమ ముద్దాయి. ఈ కేసులో ఉమేష్ పాల్ ప్రత్యక్ష సాక్షి. దీంతో పాల్ బతికుంటే తనకు ఎప్పుడైన ముప్పు తప్పదని, తనకు కటకటాలు తప్పవని భావించిన అతిక్, అతన్ని ఎలాగైనా అడ్డు తొలగించు కోవాలను కున్నాడు. దీంతో 2007లో అతన్ని కిడ్నాప్ చేశాడు.

కానీ నేరచరితులపై కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలన్న సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు, బీజేపీ నేత యోగి ఆదిత్య నాథ్ 2017లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టడంతో ఒక్కసారిగా రాష్ట్ర ముఖచిత్రమే మారిపోయింది. యోగి కఠినంగా వ్యవహరిస్తూ, నేరగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేశారు. పోలీసులకు స్వేచ్ఛను ఇచ్చి వారిని కట్టడి చేశారు. మరీ ముఖ్యంగా 2022లో యోగి తిరిగి అధికారంలోకి వచ్చిన ఆయన నేరగాళ్లపై మరింత పకడ్బందీగా ఉక్కుపాదం మోపారు. నేరగాళ్లను వెతికి వెతికి పీచ మణిచారు. వారికి ఊపిరాడకుండా, ఉక్కపోత పోసేలా చేశారు.

జైల్లో ఉండగా అతిక్ చేసిన వాదన వింతగా ఉండేది. యూపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎన్‌కౌంటర్లు చేస్తోందని ఆరోపించారు. అందువల్ల తనకు రక్షణ కల్పించాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇందుకు కోర్టు తిరస్కరించింది. అతిక్ వాదన పూర్తిగా అర్థరహితం. జైల్లో ఉన్న వారిని ఎలా ఎన్‌కౌంటర్ చేస్తారో ఎవరికీ అర్థం కాని విషయం. దానికి తందానా అన్నట్లు ఎస్పీ, బీఎస్పీ నాయకులు ప్రకటనలు చేయడం గమనార్హం. నేరస్తులపై ఉక్కుపాదం మోపడం, ఎన్‌కౌంటర్ చేయడం వేర్వేరు అన్న విషయాన్ని విస్మరించ రాదు. నేరగాళ్లను అణచివేయడం, వారిపై ఉక్కుపాదం మోపడం చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వ బాధ్యత. శాంతిభద్రతలను కాపాడటం ప్రభుత్వ విహిత కర్తవ్యం. యోగి సర్కారు గత అయిదేళ్లుగా చేసింది, ఇప్పుడు చేస్తున్నది అదేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చట్టవ్యతిరేకంగా సర్కారు వ్యవహరిస్తే జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో కోర్టులు సదా సిద్ధంగా ఉంటాయన్న విషయాన్ని విస్మరించరాదు. గత అయిదేళ్లలో, ఇప్పుడూ నేరగాళ్ల అణచివేత విషయంలో సర్కారు వ్యవహార శైలిపై కోర్టులు జోక్యం చేసుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. అటు కింది స్థాయి న్యాయ స్థానాలు గానీ, ఇటు ఉన్నత, సర్వోన్నత న్యాయస్థానం కానీ జోక్యం చేసుకున్న సందర్భాలు లేవు. కేసులు దాఖలైన పరిస్థితీ లేదు.

ఈ నేపథ్యంలో యోగీ సర్కారు నేరగాళ్లను ఎన్‌కౌంటర్ చేస్తోందని విపక్షాలు ఎలా చెప్పగలవు? ఆధార రహిత ఆరోపణలు ఎలా చేయగలవు? ఇక కోర్టుల సంగతిని పక్కన పెడితే నిజంగా యోగి సర్కారు చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే 2017 తరవాత 2022లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఎలా విజయం సాధించ గలదు? అందునా యోగి సాధించిన విజయం సాధారణ విజయం కాదు. సంపూర్ణ మెజార్టీతో ఆయన ఎన్నికైన విషయాన్ని మనం గుర్తించాలి. అరకొర మెజార్టీతోనో, మిత్రపక్షాల మద్దతుతోనో ఆయన ఎన్నికల గండం గట్టెక్కలేదు. చిల్లర రాజకీయాలకు స్వస్తి పలికి శాంతిభద్రతల పరిరక్షణలో సర్కారుకు సహకరించడం విపక్షాల విహిత కర్తవ్యం.

నేరచరిత గల నాయకులు ఎన్నికల్లో పోటీచేయడం, గెలుపొందడం, మంత్రి పదవులు చేపట్టడం కొత్తేమీ కాదు. దేశవ్యాప్తంగా ఉన్న కథే. కానీ యూపీలో మాత్రం అది పరాకాష్టకు చేరుకుంది. ఉదాహరణకు 2022 ఫిబ్రవరి 21న యూపీలో అయిదోదశ ఎన్నికల సందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ 59 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేయగా, వారిలో42 మంది నేరచరితులే కావడం విశేషం. ఇంత పెద్దసంఖ్యలో నేరచరితులను బరిలోకి దించిన ఘనత ఆ పార్టీకే చెల్లింది. మిగతా పార్టీలు నేరచరితులను పోటీకి దించలేదా? అన్న ప్రశ్న ఇక్కడ ఉత్పన్నం కావచ్చు. బహుజన్ సమాజ్ పార్టీ, కాంగ్రెస్, బీజేపీలు ఏమన్నా పులుకడిగిన ముత్యాలా? అంటే కానేకాదు. కానీ ఎస్పీ పార్టీ బరిలోకి దించిన నేరచరితుల సంఖ్య ముందు ఇతర పార్టీలలో అలాంటివారి సంఖ్య దిగదుడుపే అని చెప్పడం అతిశ యోక్తి కాదు. గ్రహించాల్సిన అసలు విషయం ఇదీ.

వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్



తెలంగాణను ప్రశ్నపత్రాల లీకేజీ బెడద పట్టి పీడిస్తోంది. విద్యార్థులను మానసికంగా ఆందోళనకు గురిచేస్తోంది. కొందరి దుర్మార్గపు చేష్టలు లక్షల మందిని బాధ పెడుతున్నాయి. ఇప్పటికే ఉద్యోగ నియామకాల పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను వెంటాడుతోంది. రాష్ట్రంలో ప్రకంపనలు పుట్టిస్తోంది. విపక్షాల ఆగ్రహ జ్వాలలు, ప్రభుత్వం నష్ట నివారణ ప్రయత్నాలు వంటి పరిణామాలతో రాష్ట్రం అట్టుడికిపోతోంది. సరిగ్గా ఇదే సమయంలో మరో పరీక్షపత్రం లీకయ్యింది. మొన్నటి టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటన మంటలు ఆరకముందే పరీక్షల తొలి రోజే ఎస్సెస్సీ పరీక్ష పేపర్ లీకయ్యింది.

ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడటం, సంబంధిత ఉన్నతాధికారుల అలసత్వం, ఏం జరిగినా ఏమీ కాదనే ధైర్యం, పెద్దల అండదండలుంటే ఏం చేసినా సమర్థించుకోవచ్చనే వెసులుబాటు తత్వం వంటి పరిణామాలు విద్యార్థులు, నిరుద్యోగ యువకుల పాలిట శాపంగా మారుతున్నాయి. అసలే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ల లీకేజీ వ్యవహారం తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తుంటే.. ఇదే సమయంలో జరుగుతున్న ఎస్సెస్సీ పరీక్షలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాల్సింది పోయి.. పర్య వేక్షణను గాలికొదిలేయడంవల్లే తాజా పరిణామం జరిగిందన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. అయితే, పదో తరగతి పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై పాఠశాల విద్యాశాఖ మాత్రం వెంటనే స్పందించింది. పోలీస్ విభాగం, విద్యాశాఖ ఉమ్మడిగా విచారణ చేపట్టాయి. ఇప్పటికే నలుగురు విద్యాశాఖ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో స్కూల్ నెం.1 సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్, ఇద్దరు ఇన్విజిలేటర్లను సస్పెండ్ చేశారు.

తవ్వినకొద్దీ బయటపడుతున్న లింకులు

ఇక, టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారం మాత్రం మామూలుగా లేదన్న సంగతి దర్యాప్తులో స్పష్టంగా బట్టబయలవుతోంది. ఏకంగా మనీ ల్యాండరింగ్ జరిగిందన్న ఆధారాలు బయటకు వచ్చాయి. దీంతో, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్-ఈడీ ఎంటరయ్యింది. ఇప్పటిదాకా స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ - సిట్ చేపట్టిన దర్యాప్తును మరింత లోతుగా విశ్లేషించేందుకు సన్నాహాలు చేస్తోంది. మరోవైపు.. ఈ కేసులో నిందితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అంతేకాదు, ఈ కేసు పెద్దల మెడకు కూడా చుట్టుకునే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఏకంగా టీఎస్‌పీఎస్సీ పెద్దలను కూడా సిట్ అధికారులు విచారించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

ఈ పరిణామాల నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు అనేక మలుపులు తిరుగుతోంది. చిన్న ఉద్యోగుల నుంచి ప్రారంభమైన విచారణ కమిషన్‌లోని పెద్దల వరకు వెళ్లింది. ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ సెక్రెటరీ అనితా రామచంద్రన్, సభ్యుడు లింగారెడ్డిలను సిట్ అధికారులు విచారించారు. హిమాయత్ నగర్‌లోని సిట్ కార్యాలయంలో అధికారులు ఇద్దరినీ ప్రశ్నించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ ఇద్దరిని వేర్వేరుగా సిట్ చీఫ్, నగర పోలీస్ అదనపు కమిషనర్ (క్రైమ్స్) ఏఆర్ శ్రీనివాస్, ఇతర అధికారులు దాదాపు రెండున్నర గంటలపాటు విచారించారు. సిట్ అధికారులు అనితా రామచంద్రన్‌ను.. ప్రవీణ్‌కుమార్ మీ వద్ద పీఏగా ఎలా వచ్చాడు? పీఏలుగా వచ్చే వారి అర్హత, వారి విధి విధానాలు ఏమిటి? ప్రవీణ్‌పై గతంలో వచ్చిన ఆరోపణలు, తీసుకున్న చర్యలు, ప్రశ్నపత్రాలు ఉండే విభాగానికి, మీకు మధ్య ఉండే సంబంధాలు, కస్టోడియన్ శంకర్ లక్ష్మిపై ఏమైనా ఆరోపణలున్నాయా? ఏటా సైబర్ ఆడిటింగ్ జరిగిందా? ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పాత్ర ఏంటి? టీఎస్‌పీఎస్సీలో పనిచేస్తూ కమిషన్ ఆధ్వర్యంలో జరిగే పరీక్షలు రాయవచ్చా? మీ పీఏ గ్రూప్-1 పరీక్ష రాస్తున్న విషయం మీకు తెలుసా? తదితర అంశాలపై ఆమెను ప్రశ్నించినట్టు తెలిసింది. దీనికి అనితా రామచంద్రన్ సవివరంగా సమాధానాలిచ్చినట్టు సమాచారం. ప్రవీణ్ గ్రూప్ 1 పరీక్ష రాసినట్టు తనకు తెలుసని అనితా రామచంద్రన్ సిట్ ముందు చెప్పారు. అయితే ప్రవీణ్ డిస్‌క్వాలిఫై కావడంతో అతనిపై అనుమానం రాలేదని చెప్పారు. కాగా తన పీఏ రమేష్ గ్రూప్ 1 రాసినట్టు తనకు తెలియదని లింగారెడ్డి చెప్పారు. మొత్తం పరీక్షల నిర్వహణ, కాన్ఫిడెన్షియల్‌పై సిట్ అధికారులు వివరాలు రాబట్టారు. అంతేకాదు, కమిషన్ ఛైర్మన్ జనార్దన్‌రెడ్డి వాంగ్మూలాన్ని కూడా నమోదు చేయాలని సిట్ భావిస్తున్నట్టు సమాచారం.

టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1, అసిస్టెంట్ ఇంజినీర్



సుజాత గోపగోని, 6302164068



న్న లీకేజీలు!

పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారంలో చాలా పెద్ద చైన్ లింక్ ఉన్నదని సిట్ అధికారులు ఓ అంచనాకు వచ్చారు. ఇప్పటివరకు వలు దఫాలుగా ఈ కేసులో నిందితులను కస్టడీలోకి తీసుకొని విచారించిన దర్యాప్తు అధికారులు.. మళ్లీ మళ్లీ వాళ్లను విచారిస్తే మరిన్ని డొంకలు కదిలే అవకాశం ఉందని న్యాయస్థానానికి విన్నవించారు. తొలుత కస్టడీలోకి తీసుకున్న సమయంలో చాలామంది నోరు మెదప లేదని తదుపరి విచారణలో వివరాలు వెల్లడిస్తున్నారని సిట్ అధికారులు అంటున్నారు. అందుకే నిందితులను ఎక్కువ రోజులు కస్టడీలోకి తీసుకొని విచారిస్తేనే కేసులో ఉన్న లింకులన్నీ బయటపడతాయని చెబుతున్నారు.

ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన రాజశేఖర్, ప్రవీణ్ కుమార్, రేణుక పేపర్ లీక్ చేసి చాలామంది దగ్గర డబ్బులు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో నిందితుల బంధువులు, స్నేహితులు ఎవరైనా టీఎస్‌పీఎస్సీ పరీక్షలు రాశారా? అనే అంశాన్ని సిట్ అధికారులు పరిశీలిస్తున్నారు. నిందితులు ఎంతమందికి పేపర్లు లీక్ చేశారు? అనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే గ్రూప్-1లో 100కుపైగా మార్కులు సాధించిన అభ్యర్థుల జాబితాను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. దీంతో ఈ కేసులో రెండో నిందితుడిగా ఉన్న రాజశేఖర్ సమీప బంధువు ప్రశాంత్ గ్రూప్-1 పరీక్ష రాసినట్లు బయటపడింది. న్యూజిలాండ్‌లో ఉంటున్న అతడు.. గతేడాది అక్టోబర్‌లో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాసినట్లు గుర్తించారు. పరీక్ష రాసిన అనంతరం ప్రశాంత్ తిరిగి న్యూజిలాండ్ వెళ్లినట్లు సిట్ గుర్తించింది. అంతేకాకుండా ప్రశాంత్‌కు 100కుపైగా మార్కులు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో అతడికి ఎలా పేపర్ లీక్ చేశారనే అంశాన్ని పోలీసులు విచారిస్తున్నారు. ప్రస్తుతం రాజశేఖర్ పోలీసుల కస్టడీలో ఉండగా.. అతడిని ప్రశాంత్‌కు పేపర్ లీక్ చేసిన విషయం గురించి ప్రశ్నించారు. ప్రశాంత్ తన సమీప బంధువు అని రాజశేఖర్ అంగీకరించాడు. కానీ పరీక్ష పేపర్ విషయం చెప్పలేదని సమాచారం. అలాగే నిందితు లందరినీ కూడా ఇదే కోణంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే రేణుక ద్వారా కూడా చాలా మందికి పేపర్ లీక్ అయినట్లు గుర్తించారు. దీంతో ఆమె నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు.

ప్రతిపక్షాల విమర్శలు

రాజకీయంగానూ ఈ కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌లకు సిట్ నోటీసులు ఇవ్వడం, ఆ ఇద్దరికి కేటీఆర్ కూడా లీగల్ నోటీసులు పంపడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలకు మరింత పదును పెట్టాయి. ప్రభుత్వ కనుసన్నల్లోనే అక్రమాలు జరిగాయని, భారీ ఎత్తున లావాదేవీలపై విచారణ చేయాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. మొత్తం ఘటనపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేస్తేనే అసలు నిజాలు బయటకొస్తాయని బీజేపీ డిమాండ్ చేసింది. పేపర్ లీకేజీకి బాధ్యుడైన కేసీఆర్ తనయుడిని బర్తరఫ్ చేసే దాకా పోరాడతామని బండి సంజయ్ ఉద్ఘాటించారు. లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నష్టపోయిన నిరుద్యోగులకు లక్ష రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు బండి సంజయ్. అంతేకాదు, బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టింది. మా కొలువులు మాగ్గావాలె అనే నినాదంతో హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా నిర్వహించింది.

ప్రభుత్వ తీరుపై అనుమానాలు

ప్రశ్నపత్రం లీకేజీలో ప్రభుత్వంలోని పెద్దల పాత్రపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేతలు ఈడీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో కావాల్సిన వాళ్లను ప్రభుత్వం కాపాడుతూ.. చిన్న చిన్న ఉద్యోగులను ఇరికిస్తోందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు.

రాష్ట్రపతికి ప్రవీణ్ కుమార్ లేఖ

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో మొదటి నుంచి తాము చెబుతున్నట్లుగానే కేసీఆర్ కుటుంబానికి సంబంధం ఉందన్న విషయం రోజురోజుకు మరింత బలపడుతోందని బీఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. తనకు సంబంధం లేదంటూనే టీఎస్‌పీఎస్సీ తరఫున కేటీఆర్ వాకాల్తా పుచ్చుకుని మాట్లాడుతున్నారని ఆరోపించారు. మార్చి 13న పేపర్ లీకేజీ బయటపడిన సమయంలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారని, ఇక అప్పటి నుంచి మీడియా ముందుకు ఆయన ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులు చెప్పాల్సిన విషయాలను మంత్రి కేటీఆర్ ఎందుకు చెబుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. అంతేకాదు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అంశం ఇప్పుడు రాష్ట్రపతి వరకూ వెళ్లింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, టీఎస్‌పీఎస్సీ వ్యవహారంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. ఈ కేసును సీబీఐకి అప్పగించి సమగ్ర విచారణ జరిపించాలని లేఖలో కోరారు. ప్రస్తుత కమిషన్‌ను బర్తరఫ్ చేయాలని కూడా లేఖలో పేర్కొన్నారు.

వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్

విశాఖలో కార్యనిర్వాహక రాజధానికి ఉత్తరాంధ్ర ప్రజలు మద్దతు ఇవ్వరని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తేలిపోవడంతో అమరావతి రాజధాని, దానిని డిమాండ్ చేసే వారి పట్ల వైసీపీ ప్రభుత్వానికి కక్ష, అసహనం పెరిగి పోయాయి. శాసనసభ ఎన్నికలకు గడువు ఏడాది మాత్రమే ఉండటం,వాటికి ఈ గ్రాడ్యుయేట్ ఎన్నికలను సెమీఫైనల్‌గా వైసీపీ నాయకులే భావించడం, 108 అసెంబ్లీ స్థానాల్లో జరిగిన 3 గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోవడం, వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు బహిరంగంగానే విమర్శించ డంపై పెద్దఎత్తున చర్చ జరుగుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వంలో ఆందోళన ప్రారంభమైంది. వైసీపీ నాయకులు వాస్తవాలను జీర్ణించుకోలేకపోతున్నారు. అమరావతి రైతులు, అమరావతి ఉద్యమానికి మద్దతు ఇచ్చిన మేధావులు, రాజకీయ పార్టీలపై గత నాలుగేళ్లుగా చేస్తున్న దాడులు చివరి ఏడాది మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రజల సమస్యలను, వారు పడుతున్న బాధలు విపక్షాలు వినినీయకుండా చేయడం, ప్రతిపక్షాలు ప్రజలకు మద్దతును ఇవ్వనీయకుండా, వాటి గళాలను విప్పనీయకుండా ప్రభుత్వం అన్నిరకాల నియంత్రణ చర్యలు చేపట్టింది. జీవో నెంబరు 1 తీసుకొచ్చి ప్రతిపక్షాల బహిరంగ సభల నిర్వహణపై నియంత్రణ విధించింది.

ఈ నేపథ్యంలో అమరావతి రైతుల ఉద్యమం 1200వ రోజులకు చేరిన సందర్భంగా ఆ ప్రాంతంలో జరిగిన సమావేశానికి హాజరైన అన్ని పార్టీల ప్రతినిధులు రైతు ఉద్యమానికి మద్దతు కొన సాగిస్తూనే, ప్రభుత్వ దమననీతిని దుయ్యబట్టారు. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, నాతో పాటు కొందరు బీజేపీ నేతలం హాజరయ్యాం. వైసీపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై సత్యకుమార్, ఆదినారాయణరెడ్డి ఎప్పటిలానే విమర్శలు చేశారు. వీరిపై ఎప్పటి నుంచో కక్ష పెంచుకున్న వైసీపీ నాయకులు మాటువేసి, తిరిగి వెళ్తున్న బీజేపీ నాయకులపై పోలీసుల సమక్షంలోనే భౌతిక దాడులకు దిగారు. ముఖ్యమంత్రి ఆదేశంతో, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ పథకం ప్రకారం ఈ దాడులు చేయించారని బీజేపీ నాయకులు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. పైగా బాధితులపైనే కేసులు నమోదు చేశారు. బీజేపీ చేసిన ఆందోళనలు, ఒత్తిడి మేరకు ఆ ప్రాంతంలోని జార్జి అనే వ్యక్తిని (సత్యకుమార్ కారుపై రాయి వేసినట్లు చెప్పి) అరెస్టు చేసి సాధారణ కేసు పెట్టారు.

సంఘీభావమే నేరమా...?

ఈ సంఘటనలో బాధితులైన సత్యకుమార్ తదితర నేతలు మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం, అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలంటూ భూములిచ్చిన రైతులు చేస్తున్న ఉద్యమం మార్చి 31 నాటికి 1200వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మందడంలోని దీక్షా శిబిరం వద్ద జరిగిన కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, వల్లూరు జయప్రకాష్ నారాయణ తదితరులు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమరావతిని నిర్వీర్యం చేసిందంటూ మాట్లాడారు. ప్రసంగం ముగిసిన తర్వాత చేయి నొప్పిగా ఉందంటూ ఆదినారాయణ రెడ్డి విజయవాడ వెళ్లిపోగా, కార్యక్రమం అనంతరం సత్యకుమార్, బీజేపీ ఇతర నాయకులు...సీడ్ యాక్సిస్ రోడ్డు మీదుగా విజయవాడకు పయన మయ్యారు. వారి వాహనశ్రేణి మందడం మలుపు వద్ద గల మూడు రాజధానులు దీక్షా శిబిరం వద్దకు చేరుకునే సరికి అక్కడ పెద్ద సంఖ్యలో మాటువేసి ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా దూసుకొచ్చి రోడ్డుకు అడ్డంగా కూర్చున్నారు. సత్యకుమార్ ఉన్న వాహనంపైకి రాళ్లు రువ్వారు. జెండా కర్రలతో కొట్టడంతో కారు అద్దం పగిలింది. సత్యకుమార్, ఆదినారాయణ రెడ్డిలను అసభ్య పదజాలంతో దూషిస్తూ, 'వారెక్కడ'? అంటూ అన్ని వాహనాల్లో వెతికారు. సత్యకుమార్ వాహనానికి రక్షణగా నిలిచిన బీజేపీ శ్రేణులపై వైసీపీ కార్యకర్తలు, నాయకులు దాడికి దిగి పిడిగుద్దులు గుద్దారు. సత్యకుమార్ వ్యక్తిగత సహాయకుడు కాశయ్యను ఈడ్చుకుంటూ కొట్టుకుంటూ తీసుకెళ్లారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన బీజేపీ ఎస్సీ నాయకుడు పణతల సురేష్ మరి కొంతమంది పైనా దాడి చేసి, చొక్కాలు చించేశారు. ఈ ఘటనలో వారికి గాయాలయ్యాయి. సత్యకుమార్ వాహనానికి ముందున్న వాహనం అద్దాల్ని కర్రలు, బండరాళ్లతో కొట్టి ధ్వంసం చేశారు. వాహనం దిగేందుకు యత్నించిన సత్యకుమార్‌ను పోలీసులు అడ్డుకున్నారు. వాహనశ్రేణికి అడ్డంగా నిలిచిన వైసీపీ నాయకుడిని తొలగించి సత్యకుమార్‌ను, ఆయన వాహనశ్రేణిని అక్కడి నుంచి పంపించారు.

వైసీపీ నాయకులు దాడి చేస్తూంటే పోలీసులు చోద్యం మాశారు. దాడి చేయడాన్ని అడ్డుకోబోయిన బీజేపీ నాయకుల్ని, కార్యకర్తలను రోప్ పార్టీలతో నియంత్రించారు. బీజేపీ నేతల వాహనాలపై దాడిని అడ్డుకోలేదు. ఆ సమయంలో అక్కడున్న 500 మందికి పైగా పోలీసులు తలచుకుంటే అసలు దాడే

వైసీపీ నాయకులు దాడి చేస్తూంటే పోలీసులు చోద్యం మాశారు. సత్య కుమార్ సహాయకుడు కాశయ్యనువ వైసీపీ శ్రేణులు ఈడ్చుకెళ్లి దాడి చేయడాన్ని అడ్డుకోబోయిన బీజేపీ నాయకుల్ని, కార్యకర్తలను రోప్ పార్టీలతో నియంత్రించారు. బీజేపీ నేతల వాహనాలపై దాడిని అడ్డుకోలేదు. ఆ సమయంలో అక్కడున్న 500 మందికి పైగా పోలీసులు తలచుకుంటే అసలు దాడే జరగకుండా చూసే అవకాశమున్నా అలాంటి ప్రయత్నమే చేయలేదు. సత్యకుమార్, ఆదినారాయణ రెడ్డి మార్చి 31 ఉదయం రాజధాని ఉద్యమ శిబిరం వద్దకు వెళ్లినప్పుడు మూడు రాజధానుల శిబిరం వద్ద పోలీసులు, వైసీపీ కార్యకర్తలు ఎవరూ లేరు. కానీ బీజేపీ నాయకులు తిరిగి వచ్చేసరికి వైసీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని దాడికి పాల్పడ్డారు.



జరగకుండా చూసే అవకాశమున్నా అలాంటి ప్రయత్నమే చేయలేదు. సత్యకుమార్, ఆదినారాయణ రెడ్డి మార్చి 31 ఉదయం రాజధాని ఉద్యమ శిబిరం వద్దకు వెళ్లినప్పుడు మూడు రాజధానుల శిబిరం వద్ద పోలీసులు, వైసీపీ కార్యకర్తలు ఎవరూ లేరు. కానీ బీజేపీ నాయకులు తిరిగి వచ్చేసరికి వైసీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని దాడికి పాల్పడ్డారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం బాపట్ల ఎంపీ నందిగం సురేష్ పక్కా ప్రణాళిక ప్రకారమే ఈ దాడులు జరిగాయని ఆరోపిస్తూ, బీజేపీ నాయకులు గుంటూరు రేంజ్ డీఐజీ త్రివిక్రమవర్మకు ఫిర్యాదు చేశారు. ఆ దాడులకు నిరసనగా బీజేపీ రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలు నిర్వహించింది.

బాధితులపైనే కేసులు

ఎక్కడైనా నేరం చేసినట్లు ఆరోపణలు ఉన్నవారిపై కేసులు నమోదు చేస్తారు. కాని ఆంధ్రప్రదేశ్‌లో అందుకు విరుద్ధమైన పరిస్థితి. దాడికి పాల్పడింది వైసీపీ నాయకులు, కార్యకర్తలు కాగా, బీజేపీ శ్రేణులు బాధితులు. కానీ గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు మాత్రం బాధితులపై తీవ్ర సెక్షన్ల కింద , దాడి చేసిన వైసీపీ వారిపై తేలికపాటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వైసీపీ సానుభూతి పరుడు బేతపూడి రాజేంద్రకుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు బీజేపీ శ్రేణులపై కేసు నమోదు చేశారు. మరణానికి దారితీసేలా, తీవ్రగాయాలు కలిగించేలా భయోత్పాతం సృష్టించారని, నేరపూరిత బెదిరింపులకు పాల్పడ్డారని, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని, నేర సంఘటనలకు కారణమవుతుందని తెలిసి అవతలి వారిని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే అవమానించారని, అసభ్యకరంగా నినాదాలు చేశారంటూ ఐపీసీ 504, 505(2), 506, 294 సెక్షన్ల కింద బీజేపీ వారిపై కేసు నమోదు చేశారు. వైసీపీ శ్రేణుల దాడిలో గాయపడ్డ బీజేపీ దళిత నాయకుడు పణతల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వైసీపీ నాయకులపై తేలికపాటి సెక్షన్ల కింద కేసు నమోదైంది. బహిరంగ ప్రదేశంలో అసభ్యకరంగా నినాదాలు వేశారని, దాడికి పాల్పడ్డారంటూ ఐపీసీ 323, 204, 27 రెడ్‌విత్ 31 సెక్షన్ల కింద కేసు పెట్టారు.కాగా, ఇది పోలీసుల ఏకపక్ష వైఖరికి నిదర్శనమని బీజేపీ నాయకులు పేర్కొంటున్నారు. వాస్తవానికి తమపై మోపిన నేరారోపణలన్నీ వైసీపీ వారు చేసినవని, తమతో సమానంగా వారిపైనా కేసులు పెట్టాలని బీజేపీ నేతలు చెబుతున్నారు.



గుంటూరు రేంజ్ డీఐజీ త్రివిక్రమవర్మ ఫిర్యాదును అందచేస్తున్న వల్లూరు జయప్రకాష్ నారాయణ..

వల్లూరు జయప్రకాష్ నారాయణ

పోటీ ఉద్యమం పేరుతో రౌడీయిజం

అమరావతి రాజధాని రైతులు ఒక పక్క దీక్షలు చేస్తుంటే అదే ప్రాంతంలో మూడు రాజధానులకు మద్దతు ఇచ్చేవారి పేరిట మరో శిబిరంలో దీక్ష చేస్తున్నారు. అయితే వీరంతా వైసీపీ డబ్బిచ్చి తెచ్చిన వారేనని ఆరోపణలు ఉన్నాయి. ఈ శిబిరం ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇక్కడికి రోజూ పది మంది మాత్రమే వచ్చి, సాయంత్రానికి వైసీపీ నాయకులిచ్చే 'కూలి' డబ్బులు తీసుకుని వెళ్లిపోతారని విమర్శలున్నాయి. అమరావతి రైతులు ఏదైనా పెద్ద కార్యక్రమం, అన్ని పార్టీల సమావేశం నిర్వహించినపుడు వీరికి పనిపడుతుందట. ఈ సమయాల్లో ఎక్కువ మందిని అద్దెకు తెచ్చి, తమ రౌడీలతో కలసి విపక్ష నాయకులపై భౌతికదాడులు చేయడం ఇప్పటికి ఎన్నోసార్లు జరిగింది. ప్రభుత్వమే ఈ పోటీ ఉద్యమం దీక్షా శిబిరాన్ని పెంచి పోషిస్తుండటం ఉద్రిక్తతలు, గొడవలకు కారణం అవుతోందని విపక్ష పార్టీల ఆరోపణ.

ప్రజావిశ్వాసం కోల్పోతున్న పోలీసులు

రాష్ట్రంలో పోలీసులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారు. అధికార పార్టీకి గులాంగిరీ చేసే పోలీసుల వల్ల మొత్తం పోలీసు వ్యవస్థ అంటేనే ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. శాంతిభద్రతలను అదుపుచేయాల్సిన బాధ్యత పోలీసు శాఖదే. తప్పుచేసిన వారిని అరెస్టు చేసి, బాధితులకు న్యాయం చేయడం, ప్రజలకు రక్షణ కల్పించడం పోలీసుల విధి. కాని కొందరు పోలీసు అధికారులు తమ వ్యక్తిగత స్వార్థం కోసం అధికార పార్టీకి దాసోహం అయ్యారు.

అధికార పార్టీ చేసే రౌడీయిజాన్ని సమర్థిస్తూ, బాధితులపై కేసులు నమోదు చేస్తూ ఉద్యోగ ధర్మాన్ని వెక్కిరిస్తున్నారు. ప్రతిపక్షాలను పోలీసు అండతో వేధిస్తే, అవి అధికారంలోకి వచ్చి ఇదే రీతిన కక్ష సాధింపు చర్యలకు పాల్పడవచ్చు. పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం కోల్పోయిన ప్రజలు ఆందోళనకారులు అవుతారు. దాంతో సమాజంలో శాంతిభద్రతలు లోపిస్తాయి. ఇది ప్రజల భద్రత, ప్రజాస్వామ్యానికి సమస్యగా మారుతుంది.

వ్యాసకర్త: ఛైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ.

మహాసాధ్వి మండోదరి

రామాయణ కథానాయికగా రామపత్ని సీత ఎంతటి స్థానం సంపాదించుకుందో, ప్రతి నాయకుడు రావణాసురుడి ఇల్లాలు మండోదరి కూడా అంతే పేరు తెచ్చుకోవడమేగాక పంచకన్యలలో ఒకరిగా ప్రఖ్యాతి పొందింది? మండోదరి పాత్ర మొట్టమొదటసారిగా సుందరకాండలో పరిచయం అవుతుంది. సీతాన్వేషణలో భాగంగా లంకకు చేరిన హనుమ అక్కడి అంతఃపురాన్ని, మారుమూల ప్రాంతాలన్నీ గాలించడం ప్రారంభించాడు. ఆ సందర్భంలో అంతఃపురంలో ఓ సుందరమూర్తిని చూచి సీతగా భావిస్తాడు. తర్వాత పునఃపరిశీలించుకుని 'నా తల్లి సీతమ్మగాదు. ఈమె రావణుని ఇల్లాలు మండోదరి అయి వుంటుంది' అని తన భావన తప్పని నిర్ధారించుకుంటాడు. 'మండోదరి అచ్చు సీతమ్మ వంటి అందగత్తె' అని తెలియచెప్పడంగా ఇక్కడ మనం అర్థం చేసుకోవలసింది. అందంలో ఇద్దరికి అంత అభేదకత్వం ఉన్నదన్నమాట.

మయాసురుడనే రాక్షసుడు మహాశిల్పి. మహామహా నగరాలను సైతం ఎంతో చాతుర్యంతో అద్భుతంగా నిర్మించగలడు. అందుకే అతడికి 'మయబ్రహ్మ' అని పేరు. ఆయన భార్య హేమ. ఆమె గంధర్వకాంత. వారి సంతానమే మండోదరి. ఆమె అత్యంత సౌందర్యవతి. సుగుణవతి. సౌశీల్యవతి. తనకు ఒక అందమైన భవనం నిర్మించాలని అడగడం కోసం మయుడి వద్దకు వెళ్లిన రావణుడు అక్కడ మండోదరిని చూసి మొదటి చూపులోనే మనసు పడతాడు. ఆమెను తనకు ఇచ్చి పెళ్లి చేయాలని మయుణ్ణి అడుగుతాడు. మయుడు ఒప్పుకోకపోవడంతో నయానా భయానా ఆ దంపతులను ఒప్పించి, నొప్పించి మరీ ఆమెను వివాహం చేసుకుంటాడు రావణుడు.

సహృదయం, ఔన్నత్యం, నేర్పు, సౌశీల్య సంపద గల ఉత్తమ ఇల్లాలు మండోదరి. అయితే ఆమెను ఏరి కోరి పెళ్లాడిన రావణుడు, కొద్దికాలానికే పరకాంతల పొందుకోసం వెంపర్లాడుతుంటాడు. భర్తలోని బుద్ధిలోపాలన్నీ ఒకటొకటిగా తెలిసి కుమిలి కుమిలి ఏడ్చింది మండోదరి. ఇంద్రజిత్తు వంటి వీరునకు తల్లియై కొంత ఊరట చెందుతుంది. కన్నతల్లిగా తన బిడ్డకు సుశిక్షణనిచ్చి ప్రథమోపాధ్యాయిని అయింది. భర్త ఎంత గొప్ప శివభక్తుడైనా, వేదాలు చదివినా, ఎంతటి పరాక్రమవంతుడయినా పరస్త్రీ వ్యామోహమనే అవలక్షణం వల్ల ఆతనికి ఎప్పటికయినా ముప్పేనని గ్రహిస్తుంది. అయినా చేసేదేం లేక ఆతని చేష్టలను మౌనంగా సహిస్తుంది. శివపూజ చేసే భర్తకు అన్ని విధాలా సహకరిస్తూ, తానూ శివుడిని ఆరాధించడం ఆరంభిస్తుంది. ఈ క్రమంలోనే తానూ శివపార్వతులకు ప్రియ భక్తురాలిగా మారిపోతుంది.

భర్త రావణుడు లంకా నగరానికి అధిపతి అయినప్పటికీ, అనవసరంగా అందరి మీదా కయ్యానికి కాలు దువ్వడం, నచ్చిన కన్యను లేదా పడటం వలన ఒక చెట్టు ఉద్భవించిందని, ఆ చెట్టుకు గరుడుని మీద 'గరుడ చెట్టు' అని పేరు వచ్చిం దని పురాణం గాథ ఉంది. అమృతం నుండి జన్మించి నందున, దాని గుణాలు కూడా అమృతంతో సమానమని వర్ణించారు.

❋ 'మొక్క'బడి ❋

ఇది గరుడ అనే పేరుగల ఒక పెద్ద వృక్షం. ఇది అరుదైనది. చాలా తక్కువ ప్రదేశాలలో కనిపిస్తుంది. ఈ భూమిపై ఉన్న పురాతన వృక్షాల్లో ఒకటి, దీని మూలం సుమారు 3 బిలియన్ సంవత్సరాల క్రితం నాటిది. మీటర్ వరకు ఎత్తు ఉంటుంది. పాము చర్మంలా కనిపించే అతి సూక్ష్మమైన పారదర్శక పొర దానిపై ఉంటుంది.

గరుడుడు తన తల్లి వినతను కద్రువ దాస్యం నుండి విముక్తి చేయడానికి స్వర్గం నుండి అమృతంతో తిరిగి వస్తున్నప్పుడు, భూమిపై కొన్ని చుక్కలు

గరుడ చెట్టు, దాని చెక్క అద్భుతమైన ఔషధ గుణాలతో నిండి ఉన్నాయి. గరుడుడిని పాములకు శత్రువుగా భావించే విధానం, ఈ చెట్టు కూడా వర్తిస్తుంది. ఈ వృక్షం ఉన్న ప్రదేశానికి 100 మీటర్ల పరిధిలో ఏ పాము సంచరించదని చెబుతారు. ఈ చెట్టు దగ్గరకు పాము వెళ్తే చనిపోతుందని నమ్మకం. పాములు,ఇతర ఇతర విష కీటకాల నుండి రక్షణ పొందేందుకు గ్రామాలలో ప్రజలు తమ ఇళ్ల ముందు ఈ చెట్టును నాటుతారు.

ఈ చెట్టు ఆకులు కూడా పత్రి ఆకుల వలె మూడుగా ఉంటాయి. విశిష్టమైన ఔషధ గుణాల కారణంగా దీనిని గరుడబి సంజీవని అని అంటారు. దీని కాండాన్ని పడకగదిలో ఉంచుకుంటే పాముల పీడకలలు రావని, దీని దగ్గర ఉంచుకోవడం వల్ల కాలసర్ప దోషం నుండి కూడా విముక్తి పొందుతారని చెబుతారు. కాండంపై కుంకుమను ఉంచి, దానిని నగదు నిల్వ ఉంచే ప్రదేశంలో ఉంచుకుంటే, లక్ష్మీ దేవి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని నమ్మకం.

మెచ్చిన పరస్త్రీని అపహరించి తీసుకురావడాన్ని ఆమోదించలేకపోయేది. భార్యగా భర్తకు హితం చెప్పడం ధర్మం కనుక, పరస్త్రీల జోలికి వెళ్లకూడదని మాత్రం చెవినిల్లు కట్టుకుని పదే పదే చెప్పేది. ఆతను సీతను అపహరించుకుని తెచ్చి అశోకవనంలో బంధించినప్పుడు మండోదరి ఆయన చర్యను తీవ్రంగా వ్యతిరేకించింది. 'సీత నీ పాలిట కాళరాత్రి, రాముడు ఏదో ఒకరోజు లంకను నాశనం చేస్తాడు' అని తెలుసుకో అని హెచ్చరించి, 'ఆమెను వెంటనే రాముడి దగ్గరకు పంపించమ'ని ప్రాధేయపడింది.

రామరావణ యుద్ధానికి ముందురోజు మండోదరి భర్తకు చివరిసారిగా హితబోధ చేసింది. కాని ఆ ప్రయత్నమూ విఫలమయ్యింది. రాముని పరాక్రమానికి చకితుడై, ఒకరొకరుగా దూరం అవుతున్న పుత్ర, మిత్ర, పరివారాన్ని చూసుకుని కుమిలిపోతున్న పతిని ఊరడిస్తూ, అతని శౌర్య ప్రతాపాలన్నింటిని వివరించింది. ఆతడి అపారమైన చతురంగ బలాన్ని గురించి గుర్తు చేసింది. ఆయన గతంలో యుద్ధరంగంలో ఆర్జించుకున్న విజయాలన్నింటి ఏకరువు పెట్టింది. శత్రుభంజనం చేయవలసిన నీవు ఇప్పుడు బేలగా మారడం తప్పంటూ కర్తవ్యాన్ని గుర్తుచేసింది. రామబాణ ప్రభావంతో పతి కుప్పకూలాడని తెలిసిన మండోదరి పరుగు పరుగున రణభూమికి వెళ్లింది. మహావీరుడైన తన భర్త విగతజీవుడై పడి ఉండడం ఆమెను కలచి వేసింది. రాముడిని చూసిన ఆమె, ఆయన విష్ణువు అవతారమని గ్రహించింది. స్త్రీల పట్ల ఆయనకు గల గౌరవాన్ని, ఆదరాభిమానాలనూ స్వయంగా చూసి తెలుసుకుంది. రాముడికి నిండు మనస్సుతో నమస్కరించి, ఆయన మన్ననలు అందుకుంది. అభిమానానికి పాత్రురాలయింది. తన పతి పార్థివ దేహానికి అంతిమ సంస్కారాల నిర్వహణకు అనుమతిని అర్థించగా, దానిని మన్నించిన ఆయన విభీషణుని పిలిచి తదుపరి కర్తవ్యాన్ని ఆదేశించాడు. మహా పతివ్రత అయిన మండోదరి పేరు విన్నంతనే పాపాలన్నీ తొలగిపోతాయనీ వరం ఇస్తాడు. భర్తలోని దుర్లక్షణాలను ఖండించే వ్యక్తిత్వం గల ఉన్నత స్త్రీగా, ఉత్తమ ఇల్లాలిగా, పతివ్రతగా మండోదరి ప్రసిద్ధి పొందింది. భర్త చేసే మంచి పనులకు సంపూర్ణ సహకారం అందించడంతో పాటు ఆతను నడవడి సరిగా లేనప్పుడు సన్మార్గంలో పెట్టేందుకు ప్రయత్నించాలన్నది మండోదరి పాత్ర ద్వారా వెల్లడి అవుతోంది. ★

పాముకాటుకు గురైతే, ఈ కర్ర సంజీవనిలా పనిచేస్తుంది. ఆ చెక్కను మించిన నీటిని పాముకాటు బాధితుడికి తాగిస్తే, విషం వెంటనే విరిగి పోతుందని, ఈ మూలికను రాత్రంతా నీటిలో ఉంచిన తర్వాత, దానితో స్నానం చేస్తే, శరీరంపై విషతుల్యమైనవి కూడా తొలగిపోతాయని అంటారు

దీని కొమ్మ (కర్ర భాగం) అద్భుతమైన లక్షణాన్ని కలిగి ఉంది, ఇది ఎల్లప్పుడూ నీటి అంచుకు ఎదురు దిశలో కదులుతుంది. దానిపై నీరు వేసినా, అది దాని అంచుతో పాటు పైకి వస్తుంది. ఇదే కాకుండా, నీటి అంచుకు వ్యతిరేకంగా ఏ నిర్జీవ వస్తువు కూడా ఈదదు. దీన్ని చూడటం నిజంగా అద్భుతంగా చెప్పాలి.

శాస్త్రవేత్తలు దీనిని అద్భుతంగా పరిగణించనప్పటికీ శాస్త్రీయ ప్రక్రియగా కూడా పరిగణించలేదు, వారి ప్రకారం, గరుడబిచెట్టు కర్ర భాగం వక్రంగా ఉంటుంది కాబట్టి, అది నీటికి వ్యతిరేక దిశలో తేలుతుంది. కానీ ఇతర చెక్క, ప్లాస్టిక్ మొదలైన వక్రమైన వస్తువులు చాలా ఉన్నాయి, కానీ వీటిలో ఏవీ నీటి అంచు నుండి వ్యతిరేక దిశలో వెళ్లలేవు. ఇది ఈ చెట్టు ప్రత్యేకత.

ఈ కలప నగరాలకు కొత్త అయినప్పటికీ, నేటికీ దేశంలోని అడవులలో నివసించే గిరిజనులు దీనిని ఉపయోగిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ మొదలైన రాష్ట్రాల గిరిజన ప్రజలు ఇప్పటికీ పాముల నుండి రక్షించుకోవడానికి ఈ మూలికను ఉపయోగిస్తున్నారు.

★

❋ తాత్వి'కత' ❋

అన్యోన్యతకు ఉపాయం

ఆ ఊరుకి ఒక స్వామీజీ ఇద్దరు శిష్యులతో వచ్చారు. ఊరి బయటి గుడి ప్రాంగణంలో నివాసం ఏర్పాటు చేసుకుని, గుడికి వచ్చే భక్తులకు మంచి విషయాలను బోధించే వాడు గురువు. ఆధ్యాత్మిక సందేహాలు, సమస్యలపై తగిన సలహాలిచ్చేవారు స్వామీజీ.

ఒకరోజు పొద్దున్నే వచ్చిన యువజంట ఆయనకు నమస్కరించింది. "మాది ప్రేమ వివాహం. అన్యోన్యంగా ఉండాలనుకున్నా ఉండలేక పోతున్నాము. నాకు కోపం వస్తే ఆయనని తిడుతున్నాను. అది భరించలేక అతడు నన్ను కొడుతున్నాడు. మేం సంతోషంగా ఉండాలంటే ఏంచెయ్యాలి?" అని అడిగింది యువతి. వారిని పరీక్షగా చూసి "నీకు భర్తని తిట్టాలనిపిస్తే అతడిలో మీ నాన్నని ఊహించుకో" అని, యువకుడితో 'నీకు భార్యని కొట్టాలనిపిస్తే ఆమెలో మీ అమ్మని ఊహించుకో" అని చెప్పి పంపించాడు స్వామీజీ.

"పాలూ, నీరు, పూలూ దారంలా అన్యోన్యంగా కలసి జీవించమని చెబుతారనుకుంటే ఇలా చేశారేమిటి?" అనుకున్న శిష్యులు.."వద్దని చెప్పాలి కానీ తిట్టుకోమని, కొట్టుకోమని సలహా ఇస్తారా?"అని అడిగారు..

స్వామీజీ మౌనంగా నవ్వాడు తప్ప జవాబివ్వలేదు.

పదిరోజుల తరువాత యువజంట మళ్లీ వచ్చింది.

వారిని చూసి 'తామనుకున్నట్టే గురువు గారిచ్చిన సలహా వికటించి ఉంటుంది' అనుకున్నారు శిష్యులు.

ఆ జంట స్వామీజీ కాళ్లకు నమస్కరించి, "మా కాపురం చక్కబడింది" అని చెప్పగా వాళ్లను దీవించాడు స్వామీజీ. ఆశ్చర్యపడిన శిష్యులు "మాకేం అర్థం కాలేదు గురువు గారూ! గతసారి సలహాతో సరిపుచ్చి పంపారు. ఇప్పుడేమో దీవించారు" అని సందేహం వ్యక్తపరిచారు.

స్వామీజీ చిన్నగా నవ్వి "ఆ రోజు జంటను చూడగానే గొడవలకు అలవాటు పడ్డ వాళ్లుగా గ్రహించాను. ఎలాగూ జరిగేది ఆపలేను కాబట్టి ప్రయోగం చేయాలనుకుని అలాంటి సలహా ఇచ్చాను. అది ఫలితం ఇచ్చింది" అన్నాడు స్వామీజీ. మరింత వివరంగా చెప్పమని శిష్యులు అడగడంతో...

"సాధారణంగా అమ్మాయిలకి అమ్మ కంటే నాన్న మీద ప్రేమ, గౌరవం ఎక్కువ ఉంటాయి. అది గుర్తు పెట్టుకునే తిట్టేముందు భర్త స్థానంలో ఆమె నాన్నని ఊహించుకోమన్నాను. అతడిలో నాన్నని ఊహించుకుని తిట్టలేక పోయింది. ఆవిడ తిట్టనప్పుడు యువకుడు కొట్టడం లేదు కదా. అలా సమస్య తగ్గిపోయింది. ఒకవేళ ఆమె ఎపుడైనా తిట్టిందే అనుకుందాం. అప్పుడా యువకుడు ఆమె స్థానంలో అమ్మను ఊహించుకుంటాడు. కాబట్టి కొడుకులకు అమ్మ మీద ఉండే ప్రేమ, అభిమానం, అనురాగం వలన కొట్టడానికి చెయ్యి ఎత్తలేదు. అదే జరిగింది వాళ్ల విషయంలో. అందువలన గొడవలు తగ్గాయి. అందుకే అన్యోన్యంగా ఉండమని దీవించాను". ★

వరాహమిహిరుడు 16

పారసీక సేన రెండు రోజులకే లొంగి పోయింది. పార్థియను వంశస్థుడైన రాజు తాను ఓడి పోతున్నట్లుగా అంగీకరించి, సంధికై విక్రమాదిత్యుని వద్దకు రాయబారులను పంపాడు. అటు తర్వాత పాలకుల మధ్య చర్చ జరిగింది. ఎట్టి పరిస్థితిలోనూ భరతభూమిపై దండెత్తబోమనీ, విక్రమాదిత్యునికి యుద్ధ నిమిత్తమయిన వ్యయాన్నీ, వేయి పారసీక అశ్వాలను సమర్పించుకుంటాననీ రాజు భరత చక్రవర్తికి విన్నవించాడు.

"అంతేకాదు... మా కుమార్తెను మీకిచ్చి వివాహం చేయగలను".

విక్రమాదిత్యునికి తన పట్ట మహిషి పలుకులు గుర్తుకు వచ్చి పెదవులపై చిరునవ్వు మెరిసింది.

చక్రవర్తి నవ్వుకు కారణం తెలియని పారసీక రాజు "విజేతలకు కన్యను సమర్పించడం పరిపాటి అని విన్నాను. ఇదివరలో పారసీక రాజ్యాన్ని తమ అధీనంలోనికి తెచ్చుకుని యవనులు ఏలినారు. గ్రీకు రాజు సెల్యూకస్ తన కుమార్తె హెలీనాను మగధ చక్రవర్తికిచ్చి వివాహం చేసిన మాట వాస్తవమే కదా!" అన్నాడు.

"కన్యను ఆమె అంగీకారం లేకుండా వివాహం చేసుకోవడం ధర్మం కాదు. ఆమె అంగీకారం ముఖ్యం. మా పండితులతో, మంత్రి మండలితో చర్చించి మా నిర్ణయం తెలియజేయగలం!"

పారసీక రాజు సెలవు తీసికొని వెళ్లిన తర్వాత విక్రమాదిత్యుడు మిహిరుని వైపు చూశాడు.

పాలంకి సత్య

అంతవరకూ వరాహమిహిరుడు పారసీక భాష తెలిసినందున ఇరువురికీ ఒకరి మాటలు ఒకరికి భాషాంతరీకరణం చేసి చెప్పాడు. మిత్రుడు తన అభిప్రాయం తెలుసుకోవాలనుకుంటున్నాడా లేదా అన్నది మిహిరునికి తెలియలేదు. మనసులోని భావాలను వెలువరించకుండా ఉండగలగడం ప్రభువులకు వెన్నతో పెట్టిన విద్య.

"మిహిరా! ఏమంటావు?"

"ఈ విషయంలో నేనేమి అనగలను? మిత్రునిగా అభిప్రాయం చెప్పే సమయం కాదు. చక్రవర్తిగా నీవు తీసికొనవలసిన నిర్ణయం".

ఖనా వివాహం విషయంలో మా ఆమోద ముద్ర అవసరమని గురువర్యులు ఆదిత్యదాసు అన్నారు. నా విషయములో నిర్ణయాధికారమెవరిది?"

ఖనా పారసీకుల ఇంట పెరిగినదే కానీ ఆమె భారతీయ కన్య. ఆమె జన్మ రహస్యం తక్కువ మందికే తెలుసు. నేడు బహిర్గత మవనేల? వరాహమిహిరుడు "నీవు పండితులతో, మంత్రి మండలితో చర్చించి నిర్ణయించడం మేలు" అన్నాడు.

మంత్రుల పారసీక రాజకన్యతో వివాహం రాజ్యానికి శ్రేయోదాయకమన్నారు. పారసీక రాజకన్య పట్టమహిషి కాబోదు కనుక అభ్యంతర ముండదన్నారు.

వివాహం జరిగిన తర్వాత నూతన వధువును సఖీ, పరిచారికా సమేతంగా ఉజ్జయినికి పంపే ఏర్పాటు చేసిన అనంతరం విక్రమాదిత్యుని సేన పశ్చిమ దిశగా కదలింది. పారసీక పంచతంత్ర గ్రంథాన్ని తమ భాషలో రచించమని వరాహ మిహిరుని కోరాడు. మిహిరుడు అంగీకరించాడు.

* * *

విక్రమాదిత్యుని సేన అనేక చిన్న రాజ్యాలను జయిస్తూ, పశ్చిమ మెసపటోమియా ముఖ్య నగరం బాబిలాను చేరుకున్నది. ఆ నగరమూ, పరిసర ప్రాంతాలూ గ్రీకుల అధీనంలో ఉన్నాయి. సెల్యూకసు అనంతరం పాలకులు ఎవరూ గొప్పవీరులు కానందున అతని సామ్రాజ్యం విచ్ఛినమై కొంత భాగం ఏలుతున్న బలహీనుడైన రాజు విక్రమాదిత్యునికి లొంగిపోయి, శరణుజొచ్చాడు. విక్రమాదిత్యుని తన నగరంలో కొంత కాలం ఉండమని కోరాడు. సేన విశ్రాంతికీ, నగర విశేషాలను చూడడానికీ విక్రమాదిత్యుడు ఆ ఆహ్వానాన్ని మన్నించి నగర ప్రవేశం చేశాడు.

* * *

ఉజ్జయినీ నగరమంతా అట్టుడికినట్లుగా ఉన్నది. ఎవరి నోట విన్నా ఒక్కటే మాట. మహాకవి, చక్రవర్తి గౌరవించి, ఆస్థానకవిగా చేసిన కవికి, కవి కులగురువుకు ఇంత అవమానమా? ఒక సాధారణ వ్యక్తి కాళిదాసు మహాకవిని క్షురకునితో పోల్చడమా?

మహాకవికి మాత్రం వార్త చేరినట్లు లేదు. చేరినా ఆయన పట్టించుకోలేదో! కుమార సంభవమనే మహా కావ్య రచనలో నిమగ్నుడై ఉన్నాడు. వార్త పట్టమహిషి వీరలక్ష్మీదేవికి తెలిసింది. ఆమె చారులను పిలిచి విషయ సేకరణ చేసింది. కుమార సంభవ కావ్యంలో మహాకవి హిమవంతుని వర్ణిస్తూ శ్లోకాన్ని రచించాడు.

అనంత రత్న ప్రభవస్య యస్య
హిమం న సౌభాగ్య విలోపి జాతం
ఏకోహి దోషో గుణ సన్నిపాతే
నిమజ్జతీందోఃకిరణేష్వివాంకఃరత్నముల వంటి అనేక శ్రేష్ఠ వస్తువులను కలిగిన పర్వత రాజుకు మంచు వలన సౌభాగ్యం తగ్గలేదు. అనేక గుణాలున్నచోట ఒక్క దోషం చంద్ర కిరణాలలో మచ్చవలె కనిపించకుండా పోతుంది.

పై శ్లోకం సత్రంలో కూర్చున్న ఒక వ్యక్తి కాళిదాసును స్తుతిస్తూ చదివాడట. సత్రానికి భోజనార్థమై వచ్చిన ఒక పేద బ్రాహ్మణుడు మహాకవిని నిందిస్తూ ఒక శ్లోకం చెప్పాడట.

ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

ఏకోహి దోషో గుణ సన్నిపాతే
నిమజ్జతీందోరితి యో బభాషే
నూనం నదృష్టం కవినాపితేన
దరిద్ర దోషో గుణరాశి నాశి

అనేక గుణాలున్న చోట ఒక దోషం చంద్రునిలో మచ్చ వలె కనిపించదని ఎవరు అన్నారో కానీ వారికి దరిద్ర దోషం అన్ని గుణాలకూ నాశనకారి అని కనిపించలేదు కదా అని భావం.

అంతవరకూ బాగానే ఉన్నది. ఆ బ్రాహ్మణుడు కవి నాపితుడనే పద ప్రయోగం చేశాడు. నాపితుడన్న మాటకు క్షురకుడని అర్థం కదా. ఆ పదాలే ఉజ్జయినీ వాస్తవ్యులను కోపితులను చేశాయి.

పట్టమహిషికి శ్లోక భావం కన్నా శ్లోక కర్త గురించిన వివరాలు ఆశ్చర్యం కలిగించాయి. యాత్రికుల కోసం, ఉజ్జయినీ నగరానికి కార్యార్థివై వచ్చే వారికీ సత్రమున్నది. అక్కడ ఎవరైనా భుజించవచ్చును. కానీ శ్లోక కర్త పేదవాడట. అతని దుస్తులు చీలిక పీలికలై ఉన్నవట. తన ప్రాణేశ్వరుడు, భరతఖండ చక్రవర్తి విక్రమాదిత్యుల వరిపాలనలో పేదరికమన్నమాట వినబడరాదే.

ఆమె బ్రాహ్మణుని తన ప్రాసాదానికి పిలిపించింది. ఆమెను ఆశీర్వదించిన అనంతరం అతడు ఆమె చూపించిన ఆసనం మీద కూర్చున్నాడు.

"మీరు రచించిన శ్లోకం మేం విన్నాం. కవికుల గురువును దూషింపతగునా?"

"చక్రవర్తిని మన్నించాలి. నేను ఎవరినీ దూషించలేదు. కాళిదాసుల కవిత్వం గొప్పది. కానీ దరిద్రుల విషయంలో గుణనంవద వలన ప్రయోజనం లేదని వారు గుర్తించలేదన్నాను."

"పద్య భావం వివరించగలరా?"

"మహారాజ్ఞీ! తమకు వివరించవలెనా? కానీ నేను, కవినాపితేన, అన్న చోట ప్రజలు విపరీతార్థం గ్రహించి, నన్ను దూషించసాగారు. నత్ర నిర్వాహకుడు నాకు భోజనం పెట్టించడానికి కూడ ఇష్టపడలేదు. అమ్మా, కవినాపితేన అన్న పదాలను కవినా, అపి, తేన అని విడగొట్టాలి. అంతటి కవికి కూడా అన్న అర్థంలో నేను ప్రయోగించినాను. కవి, నాపితేన అని విడగొట్టి నన్ను దూషించుట నా దురదృష్టం. జన్మించిన నాటి నుంచి శోకమయమైన జీవితమే. నేడు వేరొక రకంగా ఉండజాలదు".

"ఆ విషయం అడగడానికే మిమ్ము పిలిపించినది. భరతఖండాన్ని విక్రమాదిత్య చక్రవర్తి ఏలుతుండగా, దారిద్ర్యమన్న మాట వినిపించరాదే".

"చంద్రునిలో మచ్చవలె సార్వభౌముల పాలనలో నావంటివారు కొందురుండుట ఆశ్చర్యం కాదు".

"మీ వివరాలు....."

"చక్రవర్తినీ! నా నామధేయం ఘటకర్పరుడు".

"ఘటకర్పరుడంటే విరిగిన కుండ అని అర్థం. అదేమి పేరు?"

"నేను జన్మించిన సమయంలో నాతల్లి ప్రసూతి వ్యాధితో మరణించినదట. తన ప్రియసతి మరణానికి నేనే కారణమన్న కోపంతో నా తండ్రి నాకు ఘటశ్రాద్ధం చేసినాడట. నాకు నామకరణాది కార్యములేవీ ఆయన చేయలేదు. బంధువులు ఘటకర్పరుడని వెక్కిరించేవారు. అదే నా పేరుగా మిగిలినది. గురువుల దయ వలన చదువుకున్నాను. కరుణ కలిగిన తల్లులు పెట్టిన అన్నంతో పెరిగాను. రాజధానికి వచ్చి జీవనోపాధికై ప్రయత్నిస్తున్నాను".

"మీరు రచించిన శ్లోకం మెచ్చతగినదే. మా కోసం ఒక లఘు కావ్యం రచింపమని కోరిక. దూర దేశాలలో ఉన్న భర్తకు అతని ప్రియసతి పంపిన సందేశం కావ్య రూపంలో రచించగలరు. అంతవరకూ నగరంలోనే మీకు భోజన వసతులు కల్పిస్తారు.

"మహాదేవీ, కృతజ్ఞుణ్ణి"

* * *

విక్రమాదిత్య, వరాహమిహిరులు బాబిలోని యాను పర్యటించేందుకు ఆ దేశాధీశుడు ఏర్పాట్లు చేసినాడు. ఆ దేశంలో యవనుల రాకకు ముందు మట్టి పలకలపై లిఖించేవారట. వారి లిపిని క్యూనిఫారం అంటారని తెలిసింది. అక్కడ దేవతారాధనా విధానాలను గమనించిన తర్వాత రాజభటులు వారిని పర్వతాకారంలో నిర్మించిన ప్రాచీన ప్రాసాదం చూపేందుకు తీసికొని వెళ్లినారు.

ఆ రాజ ప్రాసాదాన్ని నెబుకద్నజర్ అనే రాజు తన భార్య కోసం నిర్మించాడట. ఆమె పర్వత ప్రాంతమైన మిడియా దేశపు రాజ కుమార్తె. నదీ తీరంలోనున్న బాబిలాను నగరానికి వచ్చిన ఆమె పర్వత శిఖర దర్శనం కోసం తహతహలాడినది. మహారాజు తన ప్రియసతి ఆనందం కోసం పర్వతాకారంలో ఒక ప్రాసాదం నిర్మించినాడు. పర్వతం రూపంలో భవనం ఉంటే సరిపోతుందా? పర్వతం మీద మహావృక్షాల మాటలేమిటి? ఎత్తైన రాతి స్తంభాలను ఒక్కొక్క అంతస్తులో కట్టించి, రాతి స్తంభములను దొలిపించి, మట్టితో నింపినాడు. తాటి చెట్టంత ఎత్తుగా ఉన్న స్తంభాలను దొలచటం, వాటిని మట్టితో నింపడం కష్టమే అయినా పని నడిచింది. ఆ మట్టిలో వృక్షాలు పెంచారు. వదిహేను అంతస్తులతో ఎత్తైన భవనం. పక్కనే ఉన్న యూఫ్రటీస్ నదీ జలాలతో సాగు జరుగుతున్నది.

రాజభటులు యవన భాషలో చెప్పిన దానిని వరాహమిహిరుడు విక్రమాదిత్యునికి సంస్కృతంలో వివరించి, భవన ప్రాంతాన్ని వ్రేలాడే వనాలని అంటారనీ, యవనులు ప్రపంచంలోని ఏడు వింతలలో ఒకటిగా లెక్కిస్తారనీ అన్నాడు.

"ఉద్యానవనాలు వ్రేలాడడమేమిటి? పైకి పెరుగుతున్నవి కదా!"

"భాషాంతరీకరణంలోని కష్టమదే. యవన భాషా పదం క్రెమస్టాస్, దీనికి మన భాషలో అంతకన్న మంచి పదం దొరకలేదు".

"పంచతంత్రాన్ని పారసీక భాషలో రాయడం నీకు సులభంగానే ఉన్నట్లున్నది."

"రెండు రాజ్యాల సంస్కృతీ, సంప్రదాయాలు ఒక తీరుగనే ఉన్నాయి కదా!"

"ఆ మాట నిజమే" అన్న విక్రమాదిత్యుని మనసులో నూతన వధువు పారసీక రాకుమారి

మిహిరుని ముఖ కవళికలను బట్టి అతని మనసును గ్రహించిన విక్రముడు "లేఖలో నీ జననీ, జనకులు, మామగారు కుశలముగా ఉన్నారని ఉన్నది. పారసీక రాజకన్యకు సంస్కృత భాషనూ, భారతీయ సంస్కృతీ సంప్రదాయములనూ నీ ధర్మపత్ని నేర్పుతున్నట్లు తెలియవచ్చినది. నీ కుమారుడు చక్కగా మాటలాడుతున్నాడు. చిన్నచిన్న శ్లోకాలు అప్పగించడమే కాక నవగ్రహాల పేర్లను సైతం నేర్చుకున్నాడట" అన్నాడు.

మెదలింది. అదే సమయంలో అతని వద్దకు వచ్చిన ఉజ్జయినీ రాజదూతలు ప్రభువుకు నమస్కరించి, కొన్ని పత్రాలను సమర్పించారు.వాటిని చూసిన విక్రమాదిత్యునికి వాటిని పట్ట మహిషి పంపిందని అర్థమైంది. చక్రవర్తి కనునన్నపై దూతలు నిష్క్రమించారు. బాబిలోనియా రాజభటులు దూరంగా వెళ్లి నిలిచారు.

అక్కడ ఉన్న రాతి తిన్నెపై కూర్చుని విక్రమాదిత్యుడు పత్రాలను పరిశీలించాడు. పట్టమహిషి ఆజ్ఞపై ఆస్థాన లేఖకునిచే లిఖితము అని ఉంది. వీరలక్ష్మీదేవి రాజ్యంలోని కొన్ని విశేషాలను తెలియజేసిన అనంతరం ఘటకర్పరుని గురించిన వివరాలు రాయించింది. కాళిదాస మహాకవి రఘు వంశ కావ్యం పూర్తిచేసి, కుమార సంభవ మారంభించిన సంగతినీ, మిగిలిన సంఘటనలను తెలిపింది.

"మహాప్రభూ! నేనాతనిని ఒక సందేశ కావ్యం రచించమని కోరాను. ఆ లఘు కావ్యాన్ని ఈ లేఖతో పంపుతున్నాను. చిత్తగించవలెను".

తన ప్రియసతి లేఖను చదివిన విక్రమాదిత్యుడు కావ్యాన్ని పరిశీలించాడు. ఇరువది రెండు శ్లోకములున్న చిన్న గ్రంథం. దేశాంతరాలలోనున్న ప్రియునికి ఒక స్త్రీ తన విరహ వేదనను వర్ణిస్తూ పంపిన సందేశమది. వీర ఈ గ్రంథాన్ని ఎందుకు రచింపచేసి, తనకు పంపిందో తెలుస్తూనే ఉంది.

విక్రమాదిత్యుని పెదవులపై చిరునవ్వు మెరిసినది. "వీరా" అని మనస్సులోనే తన భార్యను స్మరించి, ఒకసారి తల ఎత్తి వరాహమిహిరుని వైపు చూశాడు. మిహిరుడు తన పంచతంత్ర గ్రంథానికి మెరుగులు దిద్దుకుంటున్నాడు.

"మిహిరా!" అని పిలిచి, విక్రముడు "ఉజ్జయినికి ఒక కవీశ్వరుడు ఈ మధ్యకాలంలోనే వచ్చినాడట. అతడు రచించిన లఘు కావ్యాన్ని దూతలు తెచ్చినారు. పరీక్షించి, నీ అభిప్రాయం చెప్పు!" అని పత్రాలు ఇచ్చినాడు.

వరాహమిహిరుడు శ్లోకాలు చదివినాడు. కవీశ్వరుడు కవిత్వ శక్తి కలవాడని గుర్తించి, ఆ విషయమే విక్రమునికి చెప్పినాడు. సందేశ కావ్యమతనికి ప్రియకాంతను గుర్తు తెచ్చినది. 'ఖనా! నన్ను విడిచి ఎట్లున్నదో. తాను వస్తానని అన్నది. యుద్ధ యాత్ర ముగిసేదెప్పుడు? తాను విద్యార్జన పూర్తి చేసి తిరిగి వెళ్లేదెప్పుడు?"

మిహిరుని ముఖ కవళికలను బట్టి అతని మనసును గ్రహించిన విక్రముడు "లేఖలో నీ జననీ, జనకులు, మామగారు కుశలముగా ఉన్నారని ఉన్నది. పారసీక రాజకన్యకు సంస్కృత భాషనూ, భారతీయ సంస్కృతీ సంప్రదాయములనూ నీ ధర్మపత్ని నేర్పుతున్నట్లు తెలియవచ్చినది. నీ కుమారుడు చక్కగా మాటలాడుతున్నాడు. చిన్నచిన్న శ్లోకాలు అప్పగించడమే కాక నవగ్రహాల పేర్లను సైతం నేర్చుకున్నాడట" అన్నాడు.

మిహిరుడు ''నీవు అంగీకరిస్తే నేను అలెక్సాండ్రియా వెళ్లగలను. పారసీకంలోని యవన భాషకూ, ఇక్కడ మాట్లాడే యవన భాషకూ భేదమున్నది. పశ్చిమానికి వెళ్లిన కొలదీ తేడా ఎక్కువ కావచ్చును. నా కన్నా మేలైన ద్విభాషి పండితులను నీవు వినియోగించుకొనవచ్చును" అన్నాడు.

"యవన భాష అంతటా ఒకటిగా ఉండదా? ఆశ్చర్యమేమి? ప్రాకృత భాషలో మహారాష్ట్రీ, అర్ధమాగధీ, శౌరసేనీ, పైశాచీ వంటి భేదాలున్నాయి కదా! ఆ సంగతికేమి కాని, జూడియా దేశం మీద దండయాత్రకు వెళ్లాలి. ఆపైన నేను సేనతో భరత ఖండానికి తిరిగి పోగలను. నీవు అలెక్సాండ్రియాకు వెళ్లవచ్చును".

మిహిరుడు అంగీకరించి పారసీక భాషలో తన పంచతంత్ర రచన పూర్తి కావచ్చినదనీ, విక్రముడు తిరుగు ప్రయాణంలో పారసీక రాజుకు అందజేయ వచ్చుననీ అన్నాడు. **(సశేషం)**

మతపరమైన రిజర్వేషన్‌లకు తాము వ్యతిరేకమని బీజేపీ మరొకసారి ఆచరణాత్మకంగా చూపించింది. మార్చి 25న కర్ణాటక ముఖ్యమంత్రి బస్వరాజ్ బొమ్మై ప్రకటించిన సరికొత్త రిజర్వేషన్ విధానం ఇందులో భాగమే. ఈ రిజర్వేషన్‌లు ఒక వర్గంవారికి మోదం, మరో వర్గంవారికి ఖేదానికి కారణమయ్యాయి. ముఖ్యంగా లింగాయత్‌లు, ఎస్సీల్లో ఒక వర్గం దీన్ని ఆహ్వానించగా, ముస్లింలు, బంజారా వర్గాల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ వర్గాలు మార్చి 27న రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ధర్నాలకు, నిరసనలకు దిగాయి. అయినా విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీల అంతర్గత రిజర్వేషన్ కేటాయింపుల్లో మార్పులు చేసి బొమ్మై ప్రభుత్వం గొప్ప సాహసమే చేసిందని చెప్పాలి.



మత రిజర్వేషన్‌కు స్వస్తి

శాసనసభ ఎన్నికల షెడ్యూలు ప్రకటించడానికి కాస్త ముందు వెలువడిన ఈ నిర్ణయం నుంచి అనూహ్య ఫలితాలను మాత్రం ఆశించగలరు. ప్రభుత్వ వివరణ ప్రకారం రాజ్యాంగంలోని 341(2) అధికరణం మేరకు రాష్ట్రంలో ఎస్సీలు నాలుగు వర్గాలుగా ఉన్నారు. వీరికి కేటాయించిన మొత్తం 17% రిజర్వేషన్లలో ఎస్సీ (లెఫ్ట్) వర్గం కిందికి వచ్చే మాదిగ, ఆది ద్రావిడ, బాంబి కులాలు ఇప్పుడు 6% అంతర్గత రిజర్వేషన్ పొందుతారు. ఎస్సీ (రైట్) వర్గం కిందికి వచ్చే ఆది కర్ణాటక హొలెయ, చల్వాది తదితర 25 కులాలకు 5.5%, ఇక 'టచ్‌బుల్స్' కిందికి వచ్చే బంజారా, భోవి, కొరాచ, కొరమ కులాలకు 4.5%, ఆరె అల్మేరి, అల్మేరి అనే సంచార జాతులకు మిగిలిన 1% రిజర్వేషన్లు దక్కుతాయి. ఇదే సమయంలో గత 27 ఏళ్లుగా వెనుకబడిన వర్గాల కింద ముస్లింలకున్న 4% రిజర్వేషన్‌ను తొలగించింది. తాజా సవరణ ప్రకారం వీరిని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కిందకు చేర్చారు. అంటే 10% రిజర్వేషన్ కలిగిన బీసీయేతర వర్గాలు బ్రాహ్మణులు, వైశ్యులు, జైనులతో పాటు చేర్చింది. ముస్లింలకు తొలగించిన 4% రిజర్వేషన్‌ను రాష్ట్రంలో అత్యంత శక్తిమంతమైన కులాలు లింగాయత్‌లు, వక్కలిగలకు చేర్చడంతో, లింగాయత్‌ల రిజర్వేషన్ 5% నుంచి 7%కు, వక్కలిగల రిజర్వేషన్లు 4% నుంచి 6%కు పెరిగాయి.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

బంజారాల ఆందోళన

ఇప్పటివరకు రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లలో అత్యధికంగా ప్రయోజనం పొందుతున్నది బంజారాలే. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఎస్సీ అంతర్గత రిజర్వేషన్లలో చేసిన మార్పుల కారణంగా తమ రిజర్వేషన్ వాటా తగ్గిపోతుందన్న భయం బంజారాల్లో వ్యక్తమవుతోంది. దీని ఫలితమే వీరి ఆందోళన. తక్షణమే ఈ రిజర్వేషన్‌ను విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నది వారి డిమాండ్. నిజానికి అంతకుముందు రాష్ట్రంలో అన్ని ఎస్సీ వర్గాలకు కలిపి 15% రిజర్వేషన్ అమల్లో ఉండగా, బీజేపీ ప్రభుత్వం దీన్ని 17%కు పెంచింది. 'ఎస్సీ టచ్‌బుల్స్' కిందికి వచ్చే బంజారాలు ఈ కొత్త రిజర్వేషన్ విధానంలో తమకు అన్యాయం జరిగిందని భావిస్తున్నారు. అంతకుముందు అమల్లో ఉన్న రిజర్వేషన్ విధానంలో బంజారాలకు ఎస్సీ అంతర్గత రిజర్వేషన్లలో 10శాతం వరకు వాటా ఉండేది. ప్రస్తుతం ప్రభుత్వం దీన్ని 4.5శాతానికి కుదించడం వారి ఆగ్రహానికి కారణం. ఇది అశాస్త్రీయమని, బీజేపీ ప్రభుత్వం బహిరంగ చర్చకు అవకాశమివ్వకుండా ఏకపక్షంగా సదాశివ కమిటీ నివేదికను అమలు చేస్తున్నదని బంజారాల ప్రధాన ఆరోపణ. బొమ్మై ప్రభుత్వం మాత్రం తాము కేబినెట్-సబ్‌కమిటీ సిఫారసులను మాత్రమే అమలు చేస్తున్నామని, సదాశివ కమిటీ నివేదికను కాదని స్పష్టం చేస్తున్నా వారు విశ్వసించడంలేదు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఆందోళనను విరమించే ప్రసక్తే లేదని తెగేసి చెబుతున్నారు.

ప్రభుత్వ వాదన-విపక్ష రాజకీయం

"రాజ్యాంగంలో మతపరమైన రిజర్వేషన్లకు సంబంధించి ఏవిధమైన నిబంధన లేదు. కేవలం కులాల వారీగా మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయాలని సాక్షాత్తు డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ముస్లింలను ఇప్పటి వరకు ఉన్న 2బి గ్రూపు నుంచి ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈబీసీ)కు మార్చాం" అని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వాదన సరైనదిగానే ఉన్నప్పటికీ,

ఇప్పటికే మైనారిటీల బుజ్జగింపు రాజకీయాలు చేసే కాంగ్రెస్, ఇతర విపక్షాలకు ఇది రేపు ఎన్నికల్లో ప్రధాన ఆయుధంగా మారుతుందనడంలో సందేహం లేదు. ఇప్పటికే కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్, తాము అధికారంలోకి వస్తే ముస్లింలకు 4% రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ప్రకటించడం గమనార్హం. ఇక మరో కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య ముస్లింలకు రిజర్వేషన్ మార్పును తీవ్రంగా వ్యతిరేకించారు. కేవలం ఎన్నికల్లో ప్రయోజనం కోసమే బీజేపీ ఈ చర్యకు పాల్పడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు.

బీజేపీ వ్యూహం ఫలించేనా?

తన తాజా రిజర్వేషన్ వ్యూహంతో బీజేపీ ఎస్సీ(లెఫ్ట్) వర్గాల్లో సానుకూలతను పొందడం ద్వారా కాంగ్రెస్ 'అహిందా' (మైనారిటీలు, దళితులు, వెనుకబడిన వర్గాలు)లోకి చొచ్చుకుపోవడంలో

కొంతమేర విజయం సాధించిందనే చెప్పాలి. నిజానికి ఈ ఎస్సీ అంతర్గత రిజర్వేషన్‌లో మార్పుల డిమాండ్ ఇప్పటిది కాదు. బుజ్జగింపు రాజకీయాలకే పరిమితమైన గత ప్రభుత్వాలు, ఈ 'తేనెతుట్టె'ను కదిలించడానికి భయపడి సమస్యను నాన్చుతూ వచ్చాయి. ముఖ్యంగా ఎస్సీల్లో ఆధిపత్య గ్రూపుల ఆగ్రహానికి గురికావడం నాటి ప్రభుత్వాలకు సుతరామూ ఇష్టంలేదు. ఎస్సీల్లో అంతర్గత కోటాల్లో మార్పులు చేయాలని సిఫారసు చేసింది జస్టిస్ ఎ.జె. సదాశివన్ కమిషన్ నివేదిక. ఈ కమిటీని 2005లో అప్పటి ప్రభుత్వం నియమించగా, 2012లో తన నివేదికను సమర్పించింది.

రాష్ట్రంలో లింగాయత్‌లు శక్తిమంతమైన కులమైతే, వీరిలో పంచమశాలి లింగాయత్‌లు బలీయమైన వర్గం. వీరు తమను 3బి (5%) రిజర్వేషన్ కేటగిరీ నుంచి 2ఎ (15%) కేటగిరీకి మార్చాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా రు. ఒబీసీ 3ఎ కేటగిరీలో 4% రిజర్వేషన్ సదుపాయాన్ని అనుభవిస్తున్న మరో బలమైన కులం ఒక్కళిగలు కూడా సరిగ్గా ఇదే చేస్తున్నారు. పాత మైసూరు ప్రాంతంలో తన పట్టును పెంచుకోవాలని బీజేపీ ఎప్పటినుంచో ప్రయత్నిస్తోంది. ఈ ప్రాంతంలో ఒక్కళిగ ప్రాబల్యం ఎక్కువ. ఒక పక్క ఎన్నికలు తరుముకొస్తున్న తరుణంలో, ఒక్కళిగలను 2ఎ కేటగిరీలో, లింగాయత్‌లను 2డి కేటగిరీల్లో చేర్చడం ద్వారా వీరి రిజర్వేషన్ కోటాలను పెంచడంలో బొమ్మై వ్యూహాత్మక వైఖరి అనుసరించారు. ఇప్పటి వరకు 3బి కేటగిరీలో ఉన్న పంచమశాలి లింగాయత్‌లు అంతర్గతంగా 5% రిజర్వేషన్‌ను వీరశైవ-లింగాయత్ గ్రూపులు, మరాఠా, జైన్, క్రైస్తవ, బంట్, సాతాని కులాలతో కలసి పంచుకున్నారు. ఇప్పుడు వీరిని 2ఎ కేటగిరీకి మార్చడంతో కురుబ, ఇదిగ, దేవడిగ, కుంబర, విశ్వకర్మ, తిగాల వంటి గ్రూపులతో కలిసి రిజర్వేషన్లను పంచుకోవాలి. ప్రస్తుత ప్రభుత్వం మార్పులు చేపట్టకముందు కర్ణాటక ఓబీసీలో మొత్తం నాలుగు కేటగిరీలుండేవి -2ఎ, 2బి, 3ఎ, 3బి. ఈ గ్రూపుల్లో అన్నింటికన్నా వెనుకబడింది గ్రూపు 2ఎ. ఇక 2బి మధ్యరకం కాగా, 3ఎ, 3బి గ్రూపులు పై రెండు గ్రూపులకంటే కొంచెం మెరుగైనవి. ఒక్కళిగలు, పంచమశాలిలు 3ఎ, 3బి కేటగిరీల్లో కొనసాగేవారు.

రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం

ప్రభుత్వం 2022, అక్టోబర్ 6న ఎస్సీ/ఎస్టీల రిజర్వేషన్ కోటాను పెంచుతూ బొమ్మై ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ జారీచేసింది. జస్టిస్ హెచ్.ఎన్. నాగమోహన్ దాస్ కమిషన్ సిఫారసు మేరకు ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుంది. ఈ ఆర్డినెన్స్‌నే "ది కర్ణాటక షెడ్యూల్డ్ క్యాస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (రిజర్వేషన్ ఆఫ్ సీట్స్ ఇన్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ అపాయింట్ మెంట్స్ ఆర్ ది పోస్ట్స్ ఇన్ ది సర్వీసెస్ అండర్ ది స్టేట్) బిల్-2022" పేరుతో గత డిసెంబర్‌లో శాసనభలో ప్రవేశపెట్టగా సభ అందుకు ఆమోదం తెలిపింది. బెళగావిలో జరిగిన ఈ సమావేశంలో ఆమోదించిన ఈ బిల్లు ప్రకారం అప్పటివరకు 15శాతంగా ఉన్న ఎస్సీ రిజర్వేషన్లను 17శాతానికి, ఎస్టీలకు 3% నుంచి 7%కు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఎస్సీ (ఆధిపత్య) వర్గాలతో పోరాటం సలపలేని స్థితిలో ఉన్న ఎస్సీ (లెఫ్ట్) వర్గాలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ఎస్సీ అంతర్గత రిజర్వేషన్లలో మార్పుల చేసినట్టుగా ప్రభుత్వం చెప్పుకుంది. ఈ రిజర్వేషన్లలో భాగంగానే పంచమశాలీలను 2ఎ కేటగిరీలో చేర్చింది. సరిగ్గా ఈ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే పంచమశాలీలు 2ఎ రిజర్వేషన్ కేటగిరీలో మార్పుల చేయాలంటూ బెళగావిలోని 'సువర్ణ సౌధ' (శాసనసభ) ఎదుట డిసెంబర్ 22, 2022న పెద్దఎత్తున ధర్నాకు దిగడం గమనార్హం. ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేసే రివైజ్డ్ పాలసీ కింద 56% రిజర్వేషన్లు అమలవుతున్నాయి. రిజర్వేషన్లకు 50% సీలింగ్ విధిస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు ఇది విరుద్ధం. మార్చి 23న కర్ణాటక హైకోర్టు తన 'యథాతథస్థితి' ఆదేశాలను తొలగించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పెంచిన రిజర్వేషన్లకు రాజ్యాంగ పరమైన ఆమోదం కోసం, 9వ షెడ్యూలులో సవరణ చేపట్టాలంటూ కేంద్రానికి అదేరోజు లేఖ రాసింది. కేంద్రం ఈ విషయంలో రాజ్యాంగ సవరణ చేస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పెంచిన రిజర్వేషన్లతో ఎస్సీలకు-17%, ఎస్టీ-7%, ఓబీసీ-32%కు చేరుకున్నాయి.

హైకోర్టులో పిటిషన్

లింగాయత్ ఉపకులమైన పంచమశాలీలకు రిజర్వేషన్ కల్పనను నిరోధిస్తూ ఆదేశాలు జారీ చేయాలంటూ బెంగళూరుకు చెందిన డి.జి. రాఘవేంద్ర అనే వ్యక్తి వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని స్వీకరించిన రాష్ట్ర హైకోర్టు, వక్కళిగలు, లింగాయత్‌ల రిజర్వేషన్ల విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలంటూ గత జనవరిలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వక్కళిగలకు 2సి, లింగాయత్‌లకు 2డి కేటగిరీలుగా పరిగణించడం న్యాయ సమీక్ష పరిధిలోకి వస్తుందని కూడా స్పష్టం చేసింది. కర్ణాటక వెనుకబడిన తరగతుల కమిషన్ సిఫారసు మేరకు బీజేపీ ప్రభుత్వం 3ఎ, 3బి గ్రూపులను రద్దుచేసి వీటి స్థానంలో 2సి, 2డి గ్రూపులను ఏర్పాటు చేసింది. కాగా మార్చి 23న కర్ణాటక హైకోర్టు తన 'యథాతథస్థితి' ఆదేశాలను తొలగించడంతో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఆమోదించిన చట్టాన్ని అమలు చేసింది. రాష్ట్రంలోని లింగాయత్ జనాభాలో పంచమశాలీలు 80% కాగా

రాష్ట్రం మొత్తం జనాభాలో వీరి జనాభా 17%. నిజం చెప్పాలంటే 2000 నుంచి లింగాయత్‌లు బీజేపీకి మద్దతుదార్లు. ఇక ఒక్కళిగలు రాష్ట్ర జనాభాలో 14%. వీరు కూడా బీజేపీ మద్దతుదారులే. ఓల్డ్ మైసూరు ప్రాంతంలో వీరి ప్రాబల్యం అధికం. అంతేకాకుండా ఒక్కళిగలు మొత్తం 89 నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్నారు. వీటిల్లో కాంగ్రెస్, జనతాదళ్ (సెక్యులర్) పార్టీలు బలంగా ఉన్న నియోజకవర్గాలు కూడా ఉండటం విశేషం. రాష్ట్రంలో ముస్లింల జనాభా 12.92%. సంప్రదాయికంగా వీరు కాంగ్రెస్ మద్దతుదార్లు.

ముస్లింల రిజర్వేషన్ చరిత్ర

1916 ప్రాంతంలో నాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మొదలైన బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమం మైసూరు రాష్ట్రానికి కూడా పాకింది. అప్పటి మైసూరు పాలకుడు నాల్గవ శ్రీనల్వాడి కృష్ణరాజ వడయార్‌కు వక్కళిగలు, లింగాయత్ వర్గాలకు చెందిన నాయకులు 'బ్రాహ్మణేతరులకు' మైసూరు సంస్థానంలో ప్రాతినిధ్యం కల్పించాలంటూ ఒక వినపతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన మైసూరు పాలకుడు 1918లో నాటి "ఛీఫ్ కోర్ట్ ఆఫ్ మైసూరు"కు చెందిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మిల్లర్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించి "బ్రాహ్మణేతరులకు" మైసూరు ప్రభుత్వ సర్వీసుల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు అవకాశాలు పరిశీలించమని కోరారు. ఈ కమిటీ సిఫారసుల మేరకు మైసూరు మహారాజు, హిందువుల్లోని బ్రాహ్మణేతర వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తూ 1921లో ఉత్తర్వులు జారీచేశారు. వీరిలో వక్కళిగలు, లింగాయత్‌లు వీరితో పాటు ముస్లింలు కూడా ఉండటం విశేషం. ఈ కమిటీ సిఫారసులను భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య తీవ్రంగా వ్యతిరేకించారు. అవకాశాలను ప్రతిభ ఆధారంగా ఇవ్వాలని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికోసం మరిన్ని పాఠశాలలు ఏర్పాటుచేసి వారిని విద్యా వంతులు మరింత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని వాదించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కేవలం రిజర్వేషన్ల కల్పన వల్ల ఏవిధమైన ఫలితం ఉండదని అభిప్రాయపడ్డారు. కేవలం ఈ వర్గాలను సంతృప్తిపరచడానికి మైసూరు మహారాజు ఈ చర్య తీసుకున్నాడని ఆయన విమర్శించారు కూడా. 'బ్రాహ్మణ వ్యతిరేక' ఉద్యమం వల్ల పూర్వ మైసూరు సంస్థానంలో (నేడు ఓల్డ్ మైసూరు ప్రాంతం)ని ముస్లింలు, బ్రాహ్మణేతర వర్గాలతో పాటు రిజర్వేషన్ సదుపాయాన్ని పొందుతూ వస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1962లో ఆర్. నాగన గౌడ కమిషన్ సిఫారసు మేరకు మైసూరుకు చెందిన ముస్లింలలోని కొన్ని కులాలకు ఓబీసీ (ఇతర వెనుకబడిన కులాలు) కేటగిరీ కింద మొట్ట మొదటిసారి రిజర్వేషన్ కల్పన జరిగింది. దీని తర్వాత కర్ణాటక హైకోర్టు, భారత సుప్రీంకోర్టుల్లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటికి సంబంధించి హావనూర్ కమిషన్, వెంకటస్వామి కమిషన్, చిన్నప రెడ్డి కమిషన్ల నివేదికలు కూడా కోర్టుల పరిశీలనలో కొనసాగాయి. ఈ లిటిగేషన్లు కొనసాగుతున్న తరుణంలోనే నవంబర్ 1,1956న ఏర్పాటైన మైసూరు స్టేట్ పేరును, రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ చట్టం కింద 1973లో కర్ణాటకగా మార్చారు. అయితే అప్పటికి హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో దాఖలు చేసిన లిటిగేషన్లు ఒక కొలిక్కి రాకపోవడంతో ఈ కమిషన్ల అభిప్రాయం మేరకు రాష్ట్రంలోని మొత్తం ముస్లిం వర్గాలను 2బి రిజర్వేషన్ కేటగిరీలో చేర్చారు. ఈ కేటగిరీలకు 6శాతం రిజర్వేషన్ సదుపాయం ఉంది. కాగా మండల్ కమిషన్ నివేదికపై విచారించిన సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఓబీసీ కోటాను 27శాతానికి కుదించింది. తదనుగుణంగా 1995లో ముస్లింల కోటాను ప్రభుత్వం 4%కు కుదించింది. అదే ఇప్పటివరకు కొనసాగుతోంది.

ఈ ఏడాది కర్ణాటక ఎన్నికల తర్వాత మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరం, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలకు, ఇతర రాష్ట్రాల్లో ఈ ఏడాది జరుగబోయే ఎన్నికలకు కర్ణాటక ఫలితాలను ప్రీఫైనల్‌గా విపక్షాలు గట్టిగా ప్రచారం చేయకమానవు. కర్ణాటక ఫలితాలు ఈ అంశానికి కొత్త కోణాన్ని ఇవ్వక తప్పదు. ★

కబ్జాల కశ్మీరం

జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే 370 అధికరణను అక్కడి కుటుంబ పార్టీలు, ఉగ్రవాద మద్దతుదారులు ఎందుకు వ్యతిరేకించాయో నెమ్మదిగా వెల్లడవుతున్నది. కశ్మీర్‌లోయ అనే భూతల స్వర్గాన్ని కబ్జా చేసే కుట్ర అందులో ఉంది. కొన్ని వేల ఎకరాలను ఇప్పుడు కబ్జాదారుల చేతుల నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నది. అనేక నిరసనల మధ్య జనవరి నుంచి ఆక్రమణలను తిరిగి స్వాధీనం చేసుకునే కార్యక్రమం నిర్విఘ్నంగా సాగిపోతున్నది. రోష్ని చట్టాన్ని అడ్డం పెట్టుకుని పెద్ద పెద్ద రాజకీయ నాయకులంతా వందల ఎకరాలను కబ్జా చేశారు. ఈ మూడు మాసాలలో 15.83 లక్షల కానళ్ల (ఎనిమిది కానళ్లు ఒక ఎకరం) గవర్నర్ పాలనలోని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అసలు ఎంత ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనదో తెలుసుకోవడానికి కొద్దికాలం క్రితం ఒక సర్వే నిర్వహించారు. దాని ప్రకారం మొత్తం 22.40 లక్షల కానళ్ల భూమి అన్యాక్రాంతమైందని తేలింది. అంటే

కబ్జాల నుంచి విడిపించిన 244 ఎకరాల భూమిని ఎయిమ్స్ నిర్మాణం కోసం గతంలోనే అధికారులు పత్రాలు అందించినప్పటి చిత్రం

71 శాతం ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఇంతకీ ఆక్రమణలో ఉన్న భూమిలో ఎక్కువ భాగం పలుకుబడి కలిగిన వారి చేతులలో ఉందన్న సంగతి కూడా వెల్లడయిందని అధికారులు తెలియచేశారు. అందులో మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు, ఇప్పుడు ఉద్యోగంలో ఉన్న, పదవీ విరమణ చేసిన అధికారులు కూడా కబ్జాదారులలో ఉన్నారు. ఈ కార్యక్రమం మీద ఎన్ని విమర్శలు, వత్తిడులు వచ్చినా కూడా అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకునే పని నిలిపివేయడం జరగదని జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రకటించారు కూడా. నేను ఒక విషయం స్పష్టం చేస్తున్నాను. మేం స్వాధీనం చేసుకుంటున్నదంతా ప్రభుత్వ భూమి. ప్రభుత్వ భూమి మీద ప్రభుత్వానికే అధికారం ఉండాలి అని ఆయన స్పష్టంగా ప్రకటించారు. స్వాధీనం చేసుకున్న భూములలో ఉన్న దుకాణ సముదాయాలు, నివాసాలు మొత్తం బుల్‌డోజర్లతో కూలుస్తున్నారు. అయితే తాము పేదల జోలికి వెళ్లడం లేదని కూడా అధికారులు చెబుతున్నారు. స్వాధీనం చేసుకున్న భూమిని విప్లవాత్మకంగా భావిస్తున్న ఇంధన పరిశ్రమల రంగం కోసం వినియోగిస్తామని కూడా ఆయన తెలియచేశారు. ఇదంతా కోర్టు ఆదేశాల మేరకు, నిబంధనలు పాటిస్తూ జరుగుతున్న కార్యక్రమమని మధ్యలో ఆపడం సాధ్యం కాదని అధికారులు కూడా తెగేసి చెబుతున్నారు. ఇదంతా రోష్ని చట్టంతో వచ్చిన కదలిక. దానిని ముందు ప్రభుత్వాలు తీసుకువచ్చాయి. ఆక్రమించుకున్న భూములకు ఎలాంటి ధర లేదా ప్రీమియం చెల్లించకుండా అధీనంలో ఉంచుకునే వెసులుబాటును రోష్ని చట్టం కల్పిస్తున్నది. ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని జమ్ముకశ్మీర్ హైకోర్టు 2020 అక్టోబర్‌లో తీర్పు చెప్పింది. ఇదంతా చూస్తే హిరణ్యాక్షుడు భూమిని చుట్టేసినట్టు చుట్టేయాలని కశ్మీర్ మాజీ నేతలంతా చూసినట్టే ఉంది. ★

ఏప్రిల్ 13 'బాగ్' దురంతం

భారతీయ
ఛిద్రం చేసి

ఏప్రిల్ 13, 1919.. వైశాఖ పండగ రోజున ఓ తోటలో వేలాది మందితో సభ జరుగుతోంది. హఠాత్తుగా ఓ సైనిక బలగం అక్కడికి వచ్చి నిమిషాల వ్యవధిలోనే కాల్పులు మొదల పెట్టింది. ఏం జరుగుతోందో అర్థం కాక హాహాకారాలు మొదలయ్యాయి. ఎవరూ తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది. ఆనాటి విషాద ఘటనలో వందలాది మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో నెత్తురోడిన చీకటి రోజు అది. 104 ఏళ్ల క్రితం జలియన్ వాలాబాగ్‌లో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ జరిపిన మారణ కాండ బ్రిటిష్ పాలనపై పోరాటాన్ని మలుపు తప్పింది.

భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో అత్యంత విషాదకర, దురదృష్టకర, హేయమైన సంఘటనగా జలియన్ వాలాబాగ్ దురాగతం నిలిచిపోయింది. స్వాతంత్ర్యం కోసం అన్నిరకాల పద్ధతుల్లో పోరాడుతున్న భారతీయులకు ఒక హెచ్చరిక అన్నట్లుగా బ్రిటిష్ వారు ఈ చర్యకు పాల్పడినా, దాని పరిణామాలు ఏ స్థాయిలో ఉంటాయో ఊహించ లేకపోయారు. ఇందుకు దారితీసిన పరిణామాలను మొదటి ప్రపంచ యుద్ధం కన్నా ముందు నుంచే గమనించ వచ్చు..

బెంగాల్‌లో వందేమాతర ఉద్యమం, విప్లవ కారుల దాడులు, తిరుగుబాట్లకు బెంబేలెత్తిపోయిన బ్రిటిష్ పాలకులు రాజధానిని కలకత్తా నుంచి న్యూఢిల్లీకి మార్చారు. ఇంతలోనే మొదటి ప్రపంచ యుద్ధం వచ్చింది. బ్రిటిష్ వారికి భారీగా సైన్యం కావాల్సి వచ్చింది. భారతదేశం నుంచి సైనికులను సమీకరించుకోవడానికి స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న జాతీయవాదుల సాయం కోరారు. యుద్ధం తర్వాత స్వాతంత్ర్యం పొందాలనే ఆలోచనతో కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు అందుకు అంగీకరించాయి. ఆ యుద్ధంలో 43 వేల మంది భారతీయ సైనికుల్ని పోగొట్టుకున్నాం. అంతేగాక మన దేశం నుంచి భారీగా ధనం కూడా తీసుకెళ్లడంతో ద్రవ్యోల్బణం తీవ్రమైంది. బ్రిటిష్ వారు ప్రజలపై మరిన్ని పన్నులు విధించారు.

నిరంకుశ రౌలత్ చట్టం

మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ వారికి చేసిన సాయానికి ప్రతిగా స్వాతంత్ర్యం ఇవ్వాలని జాతీయవాదులు పట్టుబట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో స్వాతంత్ర్యం బదులు పరిపాలనలో మాంటేగ్–చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలను ప్రవేశపెట్టారు. ఇవి ఏ మాత్రం చాలవని భారతీయులు స్పష్టం చేయడంతో బ్రిటిష్ వారు కొత్త కుట్రలకు తెరలేపారు.

దేశ ప్రజల్లో నానాటికీ రగులుతున్న అసంతృప్తిని దృష్టిలో ఉంచుకుని 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి సిడ్నీ రౌలత్ ఆధ్వర్యంలో ఒక కమిటీని (రౌలత్ కమిటీ)ఏర్పాటు చేసింది. ఈ కమిటీ భారతదేశంలో గదర్ కుట్ర నేపథ్యంలో పంజాబ్, బెంగాల్ ప్రాంతాలలో మిలిటెంట్ ఉద్యమానికీ, రష్యా, జర్మనీకి సంబంధాలు ఏమైనా ఉన్నాయా? అనే అంశంపై దర్యాప్తు చేసింది. రౌలత్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో రూపొందించిన భారతీయ రక్షణ చట్టానికి అదనంగా 1919లో రౌలత్ చట్టాన్ని ప్రతిపాదించింది.

ఈ నల్లచట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచివేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలని కట్టబెట్టారు. పత్రికలపై సెన్సార్‌షిప్‌తోపాటు విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం ప్రకారం, నేరస్థుడిపై కేసు నమోదు చేసిన వ్యక్తి పేరును తెలుసుకునే హక్కు కూడా రద్దు చేశారు. రౌలత్ చట్టంపై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. నిరసనలు, ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి. ఆందోళన లను కట్టడి చేయడంలో భాగంగా బ్రిటిష్ ప్రభుత్వం డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ, సత్యపాల్ వంటి నేతలను అరెస్ట్ చేసి, దేశ బహిష్కరణ విధించింది. దీనిని ఖండిస్తూ దేశవ్యాప్తంగా ప్రజాందోళనలు నిర్వహించారు. రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా అరెస్టయిన వారికి సంఘీభావం ప్రకటిస్తూ అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్‌లో కూడా ఒక సభ ఏర్పాటైంది.

గర్జించిన తుపాకులు

జలియన్ వాలాబాగ్‌లో భారీ సభ జరుగుతున్న విషయం ప్రభుత్వానికి ముందుగానే తెలుసు. సరిగ్గా వైశాఖీ పండుగ ముందురోజే జనరల్ రెజినాల్డ్ డయ్యర్ జలంధర్ నుంచి అమృతసర్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యాడు. అతడు వచ్చీ రాగానే బహిరంగ ప్రదేశాల్లో జనం గుమిగూడటంపై ఆంక్షలు విధించాడు. వీటిని లెక్క చేయకుండా జలియన్ వాలాబాగ్‌లో సభ నిర్వహించడాన్ని జీర్ణించు కోలేకపోయాడు. డయ్యర్ నగరంలో కర్ఫ్యూ విధించి సైనికులతో కవాతు నిర్వహించాడు.

ఏప్రిల్ 13తేదీ సాయంత్రం. జలియన్ వాలాబాగ్ కిక్కిరిసి పోయింది. ఆ రోజు సిక్కులు, పంజాబీలకు ఎంతో పవిత్రమైన వైశాఖీ (బైశాఖీ) పండుగ దినం. వేలాది మంది సభకు తరలి వచ్చారు. కుటుంబసమేతంగా నగరంలో వ్యాహ్యాళి కోసం వచ్చినవారు కూడా వారిలో ఉన్నారు. దాదాపు 20 వేల మంది ఉంటారు. ఇందులో హిందువులు, సిక్కులు, ముస్లింలతో పాటు మహిళలు, వృద్ధులు, చిన్నారులు కూడా ఉన్నారు. వక్తల ప్రసంగాలను ఆసక్తిగా వింటున్నారు.

సూర్యాస్తమయ సమయంలో ఆకాశంలో ఓ విమానం చక్కర్లు కొడుతూ కనిపించింది. అక్కడున్న వారిలో చాలామందికి విమానాన్ని చూడటం అదే తొలిసారి. అప్పుడు బూట్లతో కవాతు శబ్దం వినిపించింది. జలియన్ వాలాబాగ్ తోటను అప్పటికే 90 మంది సైనికులు చుట్టుముట్టారు. వీరితో సైనిక శకటాలు కూడా ఉన్నాయి. ఇంతలో పెద్దగా బూట్ల చప్పుడు మొదలైంది. కొన్ని క్షణాల్లోనే జలియన్ వాలాబాగ్‌కు వచ్చే ఇరుకైన దారినుంచి 50మంది సైనికులు లోనికి వచ్చారు. ఇద్దరేసి చొప్పున 'ఫార్మేషన్'గా ఏర్పడుతూ బాగ్‌కు రెండు వైపులా విస్తరిం చారు. 25 మంది గోరా, 25 మంది బలూచ్ సైనికుల్లో సగంమంది కూర్చొని, సగంమంది నిల్చొని పొజిషన్ తీసుకున్నారు. వారిని చూసిన జనం ఆందోళనతో లేచారు. అప్పుడే 'కూర్చోండి.. కూర్చోండి.. వాళ్లు కాల్పులేమీ జరపరు' అని ఎవరో అనేసరికి అంతా కూర్చుండి పోయారు.

ఆత్మను
న తూటాలు

ఈ సైనికులతో పాటు జనరల్ డయ్యర్ కూడా వచ్చాడు. ఎలాంటి హెచ్చరిక లేకుండా, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా 'ఫైర్' అంటూ ఆదేశించాడు. సైనికులు తుపాకులు గురిపెట్టి కాల్పులు మొదలు పెట్టారు. సభలో హాహాకారాలు మొదలయ్యాయి. జనాలు గాయపడుతూ, ప్రాణాలు వదులుతూ నేల కొరుగుతున్నారు. సైనికుల తూటాలేవీ వృథా కావడం లేదు. వరుసగా రీలోడ్ చేసి కాల్పులు కొనసాగించారు. డయ్యర్ ఒక పెద్ద గుంపును చూసి అటువైపు కాల్చమని పురమాయించాడు. జలియన్ వాలాబాగ్ చుట్టూ ఎత్తయిన గోడలు, ఒకే ద్వారం ఉండటంతో ఎవరూ తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది. ద్వారం వైపు పరిగెత్తే గుంపును కూడా లక్ష్యం చేసుకున్నారు. నేల మీద పడుకొని రక్షించుకునేందుకు ప్రయత్నించిన వారినీ వదలలేదు. పార్కు గోడలపైకి ఎక్కేందుకు కొందరు విఫలయత్నం చేశారు. ఆ తోటలో ఉన్న బావిలో దూకి ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేశారు. కానీ ఒకరిపై ఒకరు పడి ఊపిరాడక చని పోయారు.

శవాల గుట్టలు, క్షతగాత్రుల రోదనలు

జనరల్ డయ్యర్ పక్కనే ఉన్న సార్జంట్ ఆండర్సన్, కెప్టెన్ బ్రిగ్స్ 'కాల్పులు ఇక ఆపుదామ'ని చెప్పినా, ఆయన సలహాను డయ్యర్ లెక్క చేయలేదు. వారితో పాటు మరో ఇంగ్లీషువాడైన ఎస్పీ రీహేల్ కూడా ఉన్నాడు. జలియన్‌వాలాబాగ్‌లో పది నిమిషాల వరకూ ఆ కాల్పులు కొనసాగాయి. మొత్తం 1650 రౌండ్ల కాల్పులు జరిపారు. సైనికులు ఆ తోటలోకి ఎంత వేగంతో ప్రవేశించారో కాల్పులు పూర్తయిన వెంటనే అంతే వేగంతో అక్కడి నుంచి నిష్క్రమించారు. డయ్యర్ కారులో కూర్చోగా, వెనకాలే సైనికులు కవాతుగా అనుసరించారు.

కాల్పులు జరిగిన ప్రాంతంలో నిషేధాజ్ఞలు విధించారు. అక్కడ ఎన్నో శవాలు గుట్టగా పడి ఉన్నాయి. వాటి మధ్యలో క్షతగాత్రులు సాయం కోసం రోదిస్తున్నా పట్టించుకునేవారు లేరు. రాత్రి దాటే వరకూ ఎవరికీ వైద్యసాయం అందలేదు. మృత దేహాలను, క్షతగాత్రులను తీసుకువెళ్లేందుకు వారి కుటుంబసభ్యులను, బంధువులను సైతం అనుమతించలేదు. ఈ కారణంగా మరణాలు మరింతగా పెరిగాయి.

జలియన్ వాలాబాగ్‌లో కాల్పుల తర్వాత జనరల్ డయ్యర్ మొత్తం పట్టణానికి విద్యుత్, నీటి సరఫరాను నిలిపేయించాడు. రాత్రి పది గంటలకు పట్టణంలో మరోసారి పర్యటించి, ఆంక్షలు అమలవుతున్న తీరును పరిశీలించాడు. ఆ రాత్రి డయ్యర్‌కు రోడ్లమీద జనం కనిపించకున్నా, పట్టణమంతా రోదిస్తూ జాగారం చేసింది. తెల్లవారేసరికి జలియన్ వాలాబాగ్‌లో గద్దలు ఎగరడం మొదలుపెట్టాయి. ఎండ కారణంగా శవాలు కుళ్లిపోసాగాయి. సాయాన్ని కూడా అడ్డుకోవడానికి మించిన క్రూరత్వం ఏముంటుంది?

తేలని మరణాల సంఖ్య

జలియన్‌వాలాబాగ్ కాల్పులు జరిగినప్పుడు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న ఓ. డ్వాయర్‌కు డయ్యర్ పంపిన నివేదికలో 200 మంది మరణించారని పేర్కొన్నారు. అయితే ఫైరింగ్‌లో మొత్తం 378 మంది మరణించినట్లు హంటర్ కమిటీ తేల్చింది. వారిలో 337 మంది పురుషులు, 41 మంది చిన్నారులు ఉన్నట్లు నిర్ధారించింది. కానీ అనధికారిక లెక్కల ప్రకారం వెయ్యి మందికి పైగా మరణించగా, రెండు వేల మంది గాయపడ్డారు. మరో కథనం ప్రకారం 502 మంది మృతుల వివరాలను ధ్రువీకరించారు. గుర్తు తెలియని మృత దేహాలు 45 లభించాయి. జలియన్ వాలాబాగ్ తోట ఇరుకైన సందులో చుట్టూ పెద్ద ఇళ్లు, భవంతులతో ఉంటుంది. ఈ కారణంగా సైనిక శకటాలు లోనికి వెళ్లలేక పోయాయి. అవి కూడా వెళ్లి ఉంటే పరిస్థితి మరింత ఘోరంగా ఉండేది. ఆ స్థలంలోకి వాహనాలు వెళ్లగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని డయ్యర్ చెప్పుకున్నాడు. జలియన్ వాలాబాగ్ ఉదంతం చరిత్రలో ఓ విషాద దినంగా, చీకటి రోజుగా మిగిలిపోయింది.

బ్రిటిష్‌వారు ఎంత దాచాలని ప్రయత్నించినా జలియన్ వాలాబాగ్ ఘటన దేశమంతా తెలిసి పోయింది. ప్రజలంతా బ్రిటిష్ వారిపై ప్రతీకారంతో, దేశభక్తి జ్వాలలతో రగిలిపోయారు. ఇంత భయంకరమైన క్రూరత్వాన్ని చూసినా దేశ భక్తుల ధైర్యం ఓడిపోలేదు. స్వాతంత్ర్య కాంక్ష ప్రజల్లో మరింత ఉధృతంగా పెరగడం మొదలైంది. ఎంతో మంది ఆ ప్రదేశాన్ని సందర్శించి రక్తంతో తడిసిన ఆ నేలను చూసి తల్లడిల్లిపోయారు. జలియన్ వాలాబాగ్ ఘటనకు నిరసనగా మహాత్మా గాంధీ తనకు వచ్చిన అన్ని పతకాలను వెనక్కి ఇచ్చేశారు. రవీంద్రనాథ్ ఠాగూర్ 'నైట్‌హుడ్' బిరుదును వెనక్కి ఇస్తున్నట్లు వైస్రాయ్ చామ్స్‌ఫోర్డ్‌కు లేఖ రాశారు.

నరహంతకునికి ప్రశంసలు

జలియన్ వాలాబాగ్ మారణకాండకు కారకుడైన జనరల్ డయ్యర్‌ను భారతీయులతో పాటు బ్రిటిష్ ప్రజలు కూడా ఛీత్కరించారు. అదే సమయంలో ఆ నరహంతకునిపై బ్రిటిష్ ప్రభుత్వంలోని చాలామంది ప్రశంసలు కురిపించారు. 'నేను నా కర్తవ్యాన్ని నిర్వహించాను' అని డయ్యర్ చెప్పుకున్నాడు. ఇంత పెద్ద హత్యాకాండ జరిగినా బ్రిటిష్ ప్రభుత్వం డయ్యర్‌పై మొదట ఎలాంటి చర్యలు చేపట్టలేదు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో దర్యాప్తు కోసం హంటర్ కమిటీని నియమించగా, ఆ కమిషన్ నివేదిక

జనరల్
రెజినాల్డ్ డయ్యర్

(1920లో) డయ్యర్‌ను, అప్పటి పంజాబ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓ డ్వాయర్‌ను మాత్రం ఏమీ అనలేదు. హంటర్ కమిటీ నివేదిక తర్వాతే బ్రిటిష్ ప్రభుత్వం డయ్యర్‌ను రాజీనామా కోరింది. ఉద్యోగం నుంచి తొలగించి, భారత్‌లో మళ్లీ పనిచేయకుండా లండన్‌కు పంపింది. తర్వాత 'సర్' బిరుదుతో సత్కరించింది. అయితే బ్రిటన్ పార్లమెంటు దిగువ సభ హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఈ అంశంపై తీవ్రమైన చర్చ జరిగింది. 'డయ్యర్‌ది పూర్తిగా తప్ప'ని సభ నిర్ణయించింది. కానీ, హౌస్ ఆఫ్ లార్డ్స్ దీన్ని తిరస్కరించింది. డయ్యర్‌కు అన్యాయం జరిగిందని బ్రిటిష్ ప్రభుత్వానికి చెప్పింది. హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యులు ఆ క్రూరుడి చర్యల్ని సమర్థిస్తూ 'పంజాబ్ రక్షకుడు' అంటూ బిరుదులను అంకితం చేశారు. ఆనాటి కొన్ని బ్రిటిష్ పత్రికలు కూడా డయ్యర్‌ను మెచ్చుకున్నాయి. అతని సంక్షేమం కోసం విరాళాలు కూడా సేకరించారు. బ్రిటిష్ ప్రభుత్వం ఇంత తేలికగా డయ్యర్‌ను వదిలేసినా, భారతీయులు మాత్రం వదల్లేదు.

ఉద్ధమ్ సింగ్-భగత్ సింగ్‌ల ప్రతిజ్ఞ

స్వాతంత్ర్య సమర పోరాటంలో అతివాద మార్గాన్ని ఎంచుకొని అమరులైన ఇద్దరు వీరులు ఉద్ధమ్‌సింగ్, భగత్‌సింగ్‌ల జీవితాలను జలియన్ వాలాబాగ్ ఘటన మలుపు తప్పింది. ఉద్ధమ్ సింగ్ కేవలం డయ్యర్‌ను హతమార్చడానికే ఇంగ్లండ్ వెళ్లి ఆ ప్రయత్నంలో విజయం సాధించాడు.

పంజాబ్‌లోని సంగ్రూర్ జిల్లాలోని సునం తెహసీల్‌కు చెందిన కలన్ గ్రామంలో డిసెంబరు 26, 1899న జన్మించిన ఉద్ధమ్ సింగ్ చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. బతుకుబండిని ఈడ్చడానికి కూలీ పనులు చేశాడు. ఏప్రిల్ 13, 1919న జలియన్ వాలాబాగ్‌లో జరిగిన సభకు మంచినీళ్లు అందించే వాలంటీర్‌గా వెళ్లాడు. ఆ రోజున తన కళ్ల ముందు జరిగిన ఘోరాన్నిచూసి తీవ్రంగా చలించిపోయాడు. కన్నీరు ఉబికివస్తుండగా రక్తంతో తడిసిన మట్టిని తీసుకొని 'ఈ దురాగతానికి కారకుడైన వ్యక్తిని చంపిన తర్వాతే నేను చస్తాను' అని శపథం చేశాడు.

మరోవైపు ఆర్యసమాజ్ నడిపే వైదిక్ స్కూలులో చదువుతున్న 13 ఏళ్ల భగత్‌సింగ్‌ను జలియన్ వాలాబాగ్ ఘటన కలచివేసింది. స్కూలు నుంచి 12 మైళ్లు నడచి జలియన్ వాలాబాగ్ వెళ్లి, రక్తంతో తడిసిన మట్టిని తిలకంగా దిద్దుకొని తనకు తాను దేశానికి అంకితం చేసుకుంటూ శపథం చేశాడు.

ఉద్ధమ్ సింగ్, భగత్ సింగ్ మంచి స్నేహితులు కూడా. ఇద్దరూ కలిసి విప్లవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డయ్యర్‌ను చంపడమే లక్ష్యంగా పెట్టుకున్న ఉద్ధమ్ తుపాకీ కాల్చడం నేర్చుకున్నాడు. పార్లమెంట్‌లో బాంబు వేసి అరెస్టయిన భగత్ సింగ్‌ను జైలుకు తరలించారు. అదే జైలులో ఉద్ధమ్ కూడా ఉన్నాడు. భగత్ తనకన్నా చిన్నవాడైనా ఉద్దాం అయన్ని గురువుగా సంబోధించేవాడు. భగత్ సింగ్‌ను జైలులో ఉరి తీయడం ఉద్ధమ్‌కు కలచివేసింది.

ఉద్ధమ్ సింగ్

భగత్ సింగ్

ఉద్ధమ్ సింగ్, భగత్ సింగ్ మంచి స్నేహితులు కూడా. ఇద్దరూ కలిసి విప్లవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డయ్యర్‌ను చంపడమే లక్ష్యంగా పెట్టుకున్న ఉద్ధమ్ తుపాకీ కాల్చడం నేర్చుకున్నాడు. పార్లమెంట్‌లో బాంబు వేసిన అరెస్టయిన భగత్ సింగ్‌ను జైలుకు తరలించారు. అదే జైలులో ఉద్ధమ్ కూడా ఉన్నాడు. భగత్ తనకన్నా చిన్నవాడైనా ఉద్దాం అయన్ని గురువుగా సంబోధించేవాడు. భగత్ సింగ్‌ను జైలులో ఉరి తీయండ ఉద్ధమ్‌కు కలచివేసింది.

ఉద్ధమ్ తుపాకీకి డయ్యర్ హతం

ఉద్ధమ్ సింగ్ జైలు నుంచి విడుదలయ్యాక ఇంజనీరింగ్ చదవాలనే కారణం చూపి ఇంగ్లండ్ పయనమయ్యాడు. లండన్ చేరుకున్న తర్వాత మైఖేల్ డయ్యర్‌ను అనునిత్యం వెంటాడుతూ, సందర్భం కోసం ఎదురు చూశాడు ఉద్దాం. దీనికోసం చాలా కష్టాలు పడ్డాడు. ఆకలితో నిద్రలేని ఎన్నో రాత్రులు గడిపాడు. చివరకు అనుకున్న సమయం రానేవచ్చింది.

ఆరోజు 13 మార్చి 1940. లండన్ కాక్స్‌టన్ హాల్‌లో డయ్యర్ ఒక కాన్ఫరెన్స్‌కు హాజరు కాబోతున్నాడని ఉద్ధమ్‌కు సమాచారం అందింది. ఎంతో కష్టపడి ఎంట్రీ పాస్ సంపాదించాడు. ఒక పుస్తకం మధ్యలో కాగితాలను కత్తిరించి అందులో పిస్టల్ దాచాడు. పుస్తకం చేత పట్టుకొని హాలులోకి ప్రవేశించాడు. ఆ సభలో ఆంగ్లేయులంతా డయ్యర్ గొప్ప వీరుడని కీర్తిస్తుంటే ఉద్ధమ్ రక్తం మరిగి పోయింది. కళ్ల ముందు జలియన్ వాలాబాగ్ ఘటననాటి అమాయకుల ఆర్తనాదాలు గుర్తుకు వచ్చాయి.

కొద్దిసేపటి తర్వాత డయ్యర్ ప్రసంగం ముగిసింది. జనాలు ఆయన్ని అభినందించడానికి ఆయన దగ్గరకు వెళ్లారు. ఉద్ధమ్ కూడా దగ్గరకు వెళ్లాడు. డయ్యర్ ఆయన వేషధారణ చూసి కంగారుపడి అప్రమత్తమయ్యేందుకు ప్రయత్నించారు. ఉద్ధమ్ సింగ్ మెరుపు వేగంతో పుస్తకంలోంచి తుపాకీ తీసి డయ్యర్ మీద గుళ్లు కురిపించాడు. డయ్యర్ రక్తపు మడుగులో పడిపోయాడు. ఉద్ధమ్ అక్కడే నిల్చొని 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేశాడు. ఉద్ధమ్ సింగ్‌ను చుట్టుముట్టిన కొందరు ఆయనపై పిడిగుద్దులు కురిపించారు. 'ఇతన్ని చంపడానికే నేను ఇన్ని రోజులు బతికాను. నన్ను ఏమైనా చేసుకోండి' అంటూ అరిచాడు ఉద్ధమ్.

బ్రిటన్ కోర్టులో ఉద్ధమ్‌సింగ్‌ను విచారించారు. డయ్యర్‌ను ఎందుకు హత్య చేయాల్సి వచ్చిందో ధైర్యంగా చెప్పి, ఆ పని చేసినందుకు గర్వంగా ఉందన్నాడు ఉద్ధమ్. న్యాయస్థానం ఆయనకు మరణశిక్ష వేసింది. 31 జూలై 1940న ఆల్బర్ట్ పియర్‌పాయింట్ పెంటోన్‌విల్లే జైలులో ఉరితీశారు. ఉద్ధమ్‌సింగ్ అవశేషాలను అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్‌లో భద్రపరిచారు.

స్మారక స్తూపం

జలియన్ వాలాబాగ్ దుర్ఘటన జరిగి0న స్థలంలో ఒక స్మారక స్తూపాన్ని నిర్మించారు. 1923లోనే ఇందుకు కావలసిన స్థలం కొనుగోలు చేశారు. పంజాబ్ కాంగ్రెస్ ప్రముఖులు. అమెరికాకు చెందిన బెంజమిన్ పోల్క్ అనే ఆర్కిటెక్టు స్మారక స్తూపానికి రూపకల్పన చేశాడు. 1961 ఏప్రిల్ 13న అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ చేతులమీదుగా, నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వంటి నాయకుల సమక్షంలో ఈ స్తూపాన్ని అవిష్కరించారు. నిరంత రాయంగా మండుతూ ఉండే అఖండ జ్వాలను ఆ తర్వాత కాలంలో జోడించారు. జలియన్ వాలాబాగ్‌లో గోడలు, ప్రక్కనున్న భవనాలపై బుల్లెట్ గుర్తులను ఇప్పటికీ చూడవచ్చును. తొక్కిసలాటలో అనేక మంది మరణించిన బావి కూడా ఒక స్మారక చిహ్నం. జలియన్ వాలాబాగ్ స్తూపాన్ని రెండేళ్ల క్రితం ఆధునీకరించారు. 2021ఆగస్టు 28న ప్రధాని మోదీ దానిని ఆవిష్కరించారు.

★

తెలిదేవర భానుమూర్తి, 9959150491

అనుభవసారాలే ఆ కథలన్నీ

ఆటోవాలాగా జీవితం గడిపినప్పుడు తన కెదురైన సంఘటనలనే చక్రధర్ కథలుగా మలిచారు. జర్నలిస్టుగా, జర్నలిజం అధ్యాపకుడిగా, రచయితగా, ప్రచురణకర్తగా, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడిగా ఆయన సుపరిచితుడు. 'గ్రాడ్యుయేట్ ఆటో సర్వీస్' కథా సంపుటి వచ్చే దాకా ఆటో వాలాగా ఆయన అపరిచితుడే. ఒక స్థాయికి వచ్చాక గతంలో ఆటో నడిపానని చెప్పుకోవడానికి ఎవరూ ఇష్టపడరు. చక్రధర్ అందరిలాంటి వాడు కాదు. జిలుగువెలుగుల పరదాల చాటున నిజాన్ని దాచడం ఆయనకెంత మాత్రం ఇష్టం లేదు.

బి.ఎస్సీ పూర్తి అయ్యాక ఉద్యోగాల కోసం వేచి ఉండకుండా సొంత కాళ్ల మీద నిలబడాలను కొన్నాడు చక్రధర్. తన బాబాయ్ హరకుమార్ స్ఫూర్తితో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ కింద బ్యాంక్ లోన్ తీసుకున్నారు. ఆటో కొన్నారు. కొంత కాలమయ్యాక తమ్ముడి పేరుతో లోన్‌మీద మరో ఆటో కొన్నారు. మొదటి ఆటోకు 'లక్ష్మి' అని, రెండో ఆటోకు 'పార్వతి' అని పేరు పెట్టుకొన్నారు. 'పన్.. టు... త్రీ.. గో' కథలో రచయిత ఇదంతా చెప్పారు.

అలవాటు లేని కారణంగా చక్రధర్‌కు మొదట బేరాలు తగిలేవు కావు. ఎలా మార్కెట్ చేసుకోవాలి? అందరి దృష్టిని ఎలా ఆకర్షించాలి? అని తీవ్రంగా ఆలోచించి 'అన్ ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్ ఆటో సర్వీస్' అని ఆయన ఆటో ముందు రాయిస్తారు. అలా రాయించినందుకు ఆయన నాన్న నొచ్చు కొంటారు. 'మాంసం తింటున్నామని ఎముక లెక్కడన్నా వెళ్లో వేసుకొంటామా?' అని అడగలేదు. నిరుద్యోగ గ్రాడ్యుయేట్‌నని చెప్పుకోవడం ద్వారా ప్రయాణికులను ఆకర్షించడంలో నైతికత లేదని భావించి ఆటో మీద రాయించిన అక్షరాల్ని ఆయన తొలగిస్తారు. వాళ్ల నాన్న బతికున్న పక్షంలో గ్రాడ్యుయేట్ ఆటో సర్వీస్ అనే ఈ కథ రాసినందుకు అభ్యంతరం చెప్పేవారే.

గ్రాడ్యుయేట్ ఆటో సర్వీస్ కథల్లో సస్పెన్స్ థ్రిల్లర్లున్నాయి. విచిత్రాలున్నాయి. విస్మయాలున్నాయి. విషాదాలున్నాయి. అన్నిటినీ మించి జీవితానుభవాలున్నాయి. ఇందులోని 'సాంబయ్య మాస్టారు' అనే కథ విషాదాంతమైనది. దీనిలో రచయిత సంఖ్యా శాస్త్రం గురించి ప్రస్తావించారు. ఆటో నంబరూ, పీజీ పరీక్ష హాల్ టికెట్ నంబరూ ఒకటే కావడం కాకతాళీయమా లేక అంతకు మించినది ఏమైనా ఉందా? అనే సందేహం రచయితకు కలిగింది. సందేహ నివృత్తి కోసం ఆయన తన గురువు సాంబయ్య మాస్టారును సంప్రదించారు. మాస్టారు జోతిష్య సంఖ్యాశాస్త్రవేత్త. సరిగ్గా అప్పుడే ఆయన కాశీవాస దీక్షలో ఉంటారు. '2021 సెప్టెంబర్ 16వ తేదీన నా భార్యతో కలిసి కాశీ వెళ్లాను. తిథుల ప్రకారం మా నాన్న జన్మదినం సెప్టెంబర్ పదహారే. కాశీలో మా సత్రం గది నంబర్ పదహారే. మాణిక్యమ్మ అనే ఒరియా మహిళ ఆ సత్రాన్ని కట్టిచ్చింది. మా అమ్మ పేరు కూడా మాణిక్యమ్మే. తేదీలు, పేర్లు కలవడంపై అధ్యయనం



గ్రాడ్యుయేట్ ఆటో సర్వీస్
రచయిత : గోవిందరాజు చక్రధర్
ప్రచురణ : మీడియా హౌస్ పబ్లికేషన్స్
ప్రతులకు : 9849870250
పే. : 120, **వెల :** రూ.120/-

చేయ్యాల్సి ఉందని సాంబయ్య మాస్టారంటారు, రచయిత సందేహాన్ని నివృత్తి చేయకుండానే మాస్టారు కాశీలో మరణిస్తారు.

అర్ధరాత్రి ఆటోస్టాండ్ ఒంటరి యువతి కథ సస్పెన్స్ థ్రిల్లర్. అర్ధరాత్రి ఆటో కోసం ఒక యువతి ఆటోస్టాండ్‌కొస్తుంది. ఆటో డ్రైవర్లు ఆమె చుట్టూ మూగుతారు. ప్రతి డ్రైవర్ కళ్లలో కామం, ఓ రకమైన ఉన్మాదం... కొద్ది దూరంలో ఉన్న రచయిత ఇదంతా గమనిస్తుంటారు. ఆయనతోపాటు ఆయన అసిస్టెంట్ శేఖర్ కూడా ఆటోలో ఉంటాడు. ఎక్కడికెళ్లాలంటే పెదకాకాని అని ఆ అమ్మాయి చెబుతుంది. శేఖర్ ఆ అమ్మాయిని తీసుకొచ్చి ఆటోలో కూర్చుండ బెడతాడు. అమ్మాయిని వెంటబెట్టుకొని ఆటోలో వెళుతుంటే ఇద్దరు బైక్ మీద ఆటోను వెంబడిస్తారు. ఆటో స్పీడ్ పెరిగితే బైక్ స్పీడ్ కూడా పెరుగుతుంది. చక్రధర్‌ను వెనక సీటులో కూర్చోమని చెప్పి మనోవేగంతో శేఖర్ ఆటో తోలుతాడు. పెదకాకాని దగ్గరబడగానే బైక్ వెనుదిరిగిపోతుంది. ఊళ్లోకెళ్లగానే ఆ యువతి ఒకచోట దిగి వెళ్లిపోతుంది. యువతిని క్షేమంగా చేర్చామనే ఆనందంతో రచయిత వెనుదిరుగుతారు.

'మోహరాగం' కథ పేరుకు తగ్గట్టే ఉంది. ఇది పాఠకుల్లో కూడా మోహాన్ని కలుగజేస్తుంది. కథ చదువుతుంటే ఏదో జరిగిపోతుందనిపిస్తుంది. కానీ ఏమీ జరగదు. మరేదో ఆశించిన పాఠకుడికి నిరాశ కలుగుతుంది. తన గ్రామంలోని ఒక పెద్దాయనకు సహాయం చేసేందుకు గుంటూరు ఆస్పత్రికి వచ్చిన కోమలి అనే యువతిని తన ఆటోలో రచయిత ఆమెను ఊరికి తీసుకెళతారు.

ఆమె రైతు భార్య. ఆ రాత్రి అక్కడే ఉండి పొమ్మని రచయితను కోరుతుంది. తిని హాయిగా పడుకొని తెల్లవారి వెళ్లండని ఆమె భర్త అంటాడు. చేను కాపలాకు అతను వెళ్లిపోతాడు. రచయితలో కోరికలు పొంగి పొర్లుతుటాయి. ఆలోచిస్తూనే నిద్రపోయిన రచయితకు తెల్లవారి మెలకువ వస్తుంది. అర్ధరాత్రి... ఆటోస్టాండ్... ఒంటరి యువతి కథ పురుషులందు పుణ్యపురుషులు వేరయా అని చెబితే మోహరాగం కథ పురుషులందు పుణ్యపురుషులు ఏరయా? అని ప్రశ్నిస్తున్నది.

ఆటో డ్రైవర్ నుంచి జర్నలిజం కాలేజీ ప్రిన్సిపల్ దాకా అనే శీర్షికలో ఆంధ్రప్రభ వీక్లీలో ఇంటర్వ్యూ వస్తుంది. అది చదివిన రచయిత చిన్నమ్మ శారద ఫోన్ చేసి చీవాట్లు పెడుతుంది. 'నువ్వు ఏ పాటి ఆటోలు నడిపావో తెలుసులే. రెండు ఆటోలకు ఓనరువి. దాన్ని కప్పిపుచ్చి డ్రైవర్‌నని చెప్పుకున్నావు' అని నిష్కారంగా అంటుంది. ఈ విషయాన్ని కూడా దాచకుండా చెప్పడంతో చక్రధర్ నిజాయతీ కనిపిస్తుంది.

గ్రాడ్యుయేట్ ఆటో సర్వీస్ కథల్లో ఆటోవాలాగా తన అనుభవాల్ని ఆకట్టుకునే విధంగా చక్రధర్ చెప్పారు. గూగుల్‌పే లేదా ఫోన్ పే ద్వారా 98498 70250 నంబర్‌కు రూ. 120 చెల్లించి పోస్టులో ఈ పుస్తకాన్ని పొందవచ్చు. అందరూ చదువుదగ్గదీ పుస్తకం. ★

నిషేధ నిశీథిలో క్షణక్షణం..

ఆర్య సమాజం నుండి దొరికిన బొంబాయి, మద్రాసులలోని నిషేధిత పత్రికలలోని క్లిప్పింగ్‌లు, కరపత్రాలను జైలు ఉద్యోగి, క్షురకుడు సుబ్బన్న తన పొదిలో దాచుకుని రహస్యంగా జైలులోని ఆళ్వారుస్వామి తదితరులకు అందచేసే వాడు. జైలులోని వారికి అలా అనేక నిషేధ వార్తలు చదివే అవకాశం కలిగింది. ఉర్దూలో వచ్చిన ఒక కరపత్రంలో 'బక్రీద్ పండుగ నాటి గొర్రెల్లా మీరంతా సఫా. బతికి బయట పడతామని ఆశ పడకండి. ఇండియన్ సైన్యం సరిహద్దు దాటిందో... మీ పీకల్లో నుంచి ప్రాణాలు దాటినట్లే' అని ఉంది. అయితే ఎవరో ఆకతాయి రాసి ఉంటాడని, ఖాతరు చేయకండని ఒకరన్నారు. 'లేదండోయ్ మనని చంపి వాళ్లు చస్తారు' అన్నాడు మరో ఖైదీ. అయినా గుండెల్లో గుబులు. ఇంతలో ఆంగ్లంలో మరో కరపత్రం వచ్చింది. 'భయపడకండి. మీ ప్రాణానికి మా ప్రాణం అడ్డువేస్తాం. జైలు మీద దాడి చేసిన వారిని కాల్చేస్తాం. సరిహద్దుల్లో సంచలనం, తస్మాత్ జాగ్రత్త! వందేమాతరం' అని ఉంది.

కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

బ్రిటిష్ వారు దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించారు. స్వాతంత్ర్యం వచ్చిందన్న ఆనందం కన్నా అటు కాశ్మీర్ సమస్య, ఇటు నాలుగు వందల పైచిలుకు సంస్థానాల విలీనం సమస్య, అందులోనూ హైదరాబాద్ సంస్థానం అంశాన్ని ఎలా పరిష్కరించాలన్న ఆలోచనలే నాయకులను పట్టి పీడిస్తున్నాయి. ఈలోగా గాంధీజీ హత్య. దేశ సమస్యలలో భారతీయులుండగా, హైదరాబాద్ నైజాం మాత్రం ఈ చిన్నపాటి హైదరాబాదు సంస్థాన సమస్యను పెద్దదిగా ఐక్యరాజ్య సమితికి నివేదించాడు. అందుకు సామ్రాజ్యవాదుల అండను పొందాడు. బ్రిటిష్ పాలకులకు అణగిమణిగి ఉంటూ హైదరాబాద్‌లోని వారి ప్రతినిధులైన రెసిడెంట్ల కోరికలు తీర్చడానికి దివారాత్రాలు గానాబజానాలతో తృప్తి పరుస్తూ కాలక్షేపం చేసిన నిజాం నవాబు, తనను సర్వ స్వతంత్రునిగా ప్రకటించుకున్నాడు. బ్రిటిష్‌వారి సైన్యం శతాబ్దాలుగా బొలారం, తిరుమలగిరి (సికింద్రాబాద్) ప్రాంతాలలో ఉంటే కిక్కురుమనని నిజాం 'భారత సైన్యం మా రాష్ట్రంలో వుండడానికి వీల్లేదని' మూర్ఖించాడు. యథాతథపు ఒప్పందం ప్రకారం, ఏడాది పాటు భారత సైన్యాలు పెట్టే బేడా సర్దుకుని వెళ్లిపోయాయి. ఇది ఎత్తుగడ మాత్రమేనని కొందరు, నిజాం నక్కజిత్తులకు భారత ప్రభుత్వం చిత్తయిపోయిందని మరికొందరు బాహాటంగానే చెప్పుకున్నారు. అయితే భారత ఏజెంట్ జనరల్‌గా కనియాలాల్ మానెక్లాల్ మున్షీ (కె.ఎం.మున్షీ) బొలారంలో బస చేయడం భారతీయులకు కొంత ఊరట కలిగించిన అంశం.

గుజరాత్‌కు చెందిన మున్షీ భారత స్వాతంత్రోద్యమకర్త, వృత్తిరీత్యా న్యాయవాది, రచయిత, ముందు చూపున్న రాజకీయ దురంధరుడు.ఆయన కలం పేరు ఘనశ్యామ్ వ్యాస్. 1938లో భారతీయ విద్యాభవన్ అనే ఓ ఎడ్యుకేషనల్ ట్రస్టును స్థాపించి భారతదేశ చరిత్రను లిఖించాడు. ఆయన విశ్వహిందూ పరిషత్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. హైదరాబాద్ రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి చర్యను కనిపెడుతూ కేంద్రానికి తెలియజేస్తూ వుండేవాడు. నిజాం ప్రభుత్వం చేసే యుద్ధ సన్నాహాలు, ఆయుధ ఉత్పత్తి రహస్యాలు, వందేమాతరం రామచంద్రరావు, వీరభద్రరావు వంటి దేశభక్తుల ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కేంద్రాన్ని హెచ్చరించే వాడు.

'వందేమాతరం' రామచంద్రరావు ఇంటి పేరు కాదు. 1940లో చంచల్ గూడా జైల్లో నిర్భంధంలో ఉన్న రామచంద్రరావుకు మూడు డజన్ల కొరడా దెబ్బలు కొట్టాలని శిక్ష విధించారు. అలా ప్రతి దెబ్బకు 'వందేమాతరం' అంటూ నినదిస్తూ, బాధను ఓర్చుకున్నాడు. అలా ఆయన 'వందేమాతరం' రామచంద్ర రావు అయ్యారు. కొంతసేపటికి ఆ దెబ్బలకు తాళలేక స్పృహ తప్పిపోయాడు. అయినా దెబ్బలు కొడుతూనే ఉన్నారట. ఆ సమయానికి స్వామి రామానందతీర్థ అక్కడే సింగిల్ సెల్‌లో నిర్భంధంలో వున్నారు. 'నేను వందేమాతరంను చూడాలని కోరగా, ఒక షరతు మీద అనుమతిస్తామని, చూసి వెంటనే వచ్చేయాలి. ఆయనతోఓ ఏమీ మాట్లాడకూడదు'అని జైళ్ల ఐజీపీ చెప్పారని ఆయన రాసుకున్నారు. 'వందేమాతరం గారిని చూశాను ఛిన్నా భిన్నమై పోయిన శరీరంతో పడి వుండగా చూచి వచ్చేశాను' పేర్కొన్నారు. ఈలోగా సిడ్నీ.కాటన్ ఆయుధాలు సరఫరా చేయడానికి నిజాంతో ఒప్పందం చేసుకున్నాడు. మహా ఘనత వహించిన నిజాం ప్రభువు హైదరాబాదు రాష్ట్రాన్ని ఇస్లామిక్ స్టేట్‌గా ప్రకటిస్తూ పర్మాన (రాజపత్రం) జారీ చేశాడు. ఈ విషయాన్ని దక్కన్ రేడియో పదే పదే ప్రకటించింది. జర్మనీలో గోబెల్స్ ప్రచారానికి తీసిపోనిది దక్కన్ రేడియో.

1939-45 మధ్య రెండవ ప్రపంచ యుద్ధాన్ని ఓ కొలిక్కి తెచ్చిన విన్‌స్టన్ చర్చిల్, యుద్ధానంతరం బ్రిటన్ ఎన్నికల్లో పోటీచేసి అట్లీ చేతుల్లో ఓడిపోయాడు. 'నిజాం రాజు సర్వస్వతంత్రుడు' అని, 17 జూన్ 1947న బ్రిటిష్ పార్లమెంటులో 'భారత స్వాతంత్ర్య చట్టం' ఆమోదం పొందిందని, దాని ప్రకారం భారతదేశంలోని సంస్థానాలు సర్వస్వతంత్ర మయ్యాయని వ్యాఖ్యానించాడు. చర్చిల్ ప్రకటనకు వ్యతిరేకంగా సుప్రసిద్ధ భారతీయ రచయిత ముల్క్‌రాజ్ ఆనంద్ లండన్‌లో ఓ ప్రకటన జారీ చేశాడు.

హైదరాబాదు రాష్ట్రంలో జరుగుచున్న దురాగతాల వార్తలు దేశంలోని ప్రముఖ నగరాల నుండి వెలువడే ఆంగ్ల, హిందీ, మరాఠా, కన్నడ పత్రికలు ప్రచురితమవుతున్నాయి. లిటిల్ హిట్లర్‌గా పిలిచే నాయకుడు ఖాసీం రజ్వీ ప్రయివేటు సైన్యం గ్రామాల్లో సాగిస్తున్న హింసాకాండ, మానభంగాలు, హత్యలు పాఠకులకు భయం పుట్టిస్తున్నాయి. మరోవంక ఆ వార్తలు రాసే పత్రికలను నిజాం ప్రభువు నిషేధించాడు. బొంబాయికి చెందిన సుప్రసిద్ధ రచయిత కింగ్‌స్లే మార్టిన్ హైదరాబాద్ వచ్చి రజ్వీని కలసి తాను సేకరించిన సమాచారాన్ని

.. భయం భయం



ఆళ్వారుస్వామి | కె.ఎం.మున్షీ | కింగ్‌స్లే మార్టిన్

20 మార్చి 1948న 'న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్' పత్రికలో వివరంగా ప్రచురించాడు.

రజ్వీతో కింగ్‌స్లే

'నేను ఖాసీం రజ్వీ ఇంటికి వెళ్లాను. వయస్సు నలభయ్‌కి పైగా వుంటుంది. చిన్నగడ్డంతో ఉన్న అతని చూపుల్లో ఉద్రేకం, ఉన్మాదం కొట్టొచ్చినట్లు కనిపించాయి. హైదరాబాద్ రాష్ట్రంలో సర్వశక్తి మంతుడు ఖాసీం రజ్వీయే తప్ప నిజాం నవాబు కాడు. ఈ ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్ నాయకుడి కింద రెండు లక్షల మంది బలాఢ్యులైన సాయుధ మహమ్మదీయ యువకులతో ప్రయివేటు సైన్యం ఉంది. ఎవరినైనా ఎదిరించగలం అనే ధీమాతో ప్రవర్తిస్తున్నారు. సరైన ఆయుధాలు లేకుండా, కొద్ది సంఖ్యలో వున్న నిజాం సైన్యానికి, రజాకారు సేనకు పోలికేలేదు. 'రజాకార్లదే రాజ్యం. అసలు సైన్యంలో దమ్ము లేదు. రజ్వీతో మాట్లాడాను. భారత యూనియన్‌లో చేరడానికి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ప్రవేశ పెట్టడానికి నేను వ్యతిరేకిని. నాకు స్వతంత్ర హైదరాబాదు కావాలి' అని ఉద్రేకంగా కచ్చితంగా చెప్పాడు' అని కింగ్‌స్లే వివరించారు.

ఇంకా ఆయన మాటల్లోనే...'మరి ఈ హత్యలు, లూటీలు, మానభంగాల మాటేమిటి?' అని ప్రస్తావించగా, 'అవి హిందూ మతోన్మాదులు చేస్తున్నారు. మేము కాదు. కావాలంటే మీరు స్వేచ్ఛగా గ్రామాలకు వెళ్లి చూడండి!' అనడంతో, ఆతని మాటలు పరిశీలించాలని గ్రామాలకు వెళ్లాను. అక్కడి పరిస్థితి ఆయన వాదానికి పూర్తి భిన్నంగా ఉంది. మతకలహాలను సృష్టించే అతని ఉద్రేక పూరిత ప్రసంగాలను గురించి ప్రజలు నాకు స్వయంగా చెప్పారు. అతని అనుచరుల చర్యలు హిట్లర్ ఆదేశంతో నాజీలు జరిపిన దురాగతాలతో పోలివున్నాయి. ఇత్తేహాద్ వలంటీర్లు గ్రామాలను లూటీ చేస్తూ, ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారని తేలింది. ఆడవాళ్లు ఇళ్ల నుండి బయటకు రావడం లేదు. ధృఢకాయులైన యువకులు ఊరి బయట మంచెలు కట్టుకొని తుపాకీలతో రాత్రిళ్లు కాపలా కాస్తున్నారు. రజాకార్లను ఎదిరిస్తున్నారు. "ఆయుధ నిషేధ చట్టం ప్రభుత్వం ప్రవేశ పెట్టడంతో మమ్మల్ని మేము రక్షించుకునే అవకాశం కూడా పోతున్నది. ఊళ్లు వదిలేసి, రాష్ట్ర సరిహద్దులు దాటి, స్వతంత్ర భారత ప్రాంతాల్లో తలదాచుకోవలసిన సమయం ఆసన్నమైంది'' అని వారు మొర పెట్టుకున్నారు.

చాలా కుటుంబాలు అటు మద్రాసు రాష్ట్రంలోకి, ఇటు బొంబాయి సరిహద్దుల్లోకి వెళ్లాయి. గ్రామీణులు తమ ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించారు. రజాకార్లను ధైర్యంగా ఎదిరించి, వాళ్లకు దేహశుద్ధి చేసి, ఆయుధాలు లాక్కుని గ్రామ ప్రజలను రక్షిస్తున్నారు. అయితే ఇది ఎక్కువగా మదరాసు రాష్ట్ర సరిహద్దుల్లోనే చేయగలుగుతున్నారు. హైదరాబాద్ నిస్సందేహంగా పాసిస్టు రాష్ట్రం, ఇక్కడ ప్రాథమిక పౌరహక్కులు శూన్యం. కింగ్‌స్లే మార్టిన్ ఈ వివరాలన్నీ తమ పత్రికలో రాశారు. రజ్వీ దురాగతాలకు, నిజాం నవాబు నియంతృత్వ పాలనకు సైనికచర్య రూపంలో అడ్డుకట్ట పడే సమయం ముంచుకొస్తోంది. అబద్ధపు వార్తలు ప్రచారానికి దక్కన్ రేడియో పెట్టింది పేరు. నిజాం సేనలు, రజాకార వీరులు ధైర్య సాహసాలతో భారత సైన్యాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. విజయ పరంపరలతో మన సైన్యం ముందుకు సాగిపోతున్నది' అని అని గంటకోసారి ప్రసారం చేస్తుండేది.

అది మేకపోతు గాంభీర్యమే. 'భారతసైన్య పురోగమనాన్ని ఆపే శక్తి నాకు లేదు' అని నిజాం నవాబుకు సైన్యాధిపతి ఎల్.ఎడ్రూస్ నిర్మొహమాటంగా చెప్పడమే అందుకు ఉదాహరణ. 'నేను ఢిల్లీతో మాట్లాడడానికి వీలుకాలేదు. టెలిఫోన్, వైర్‌లెస్ ఏదీ లేదు. భారత ప్రభుత్వ ఆదేశాలను పాటించి యుద్ధ విరమణ చేయడం, లాయఖ్ ఆలీ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడం, రజాకారు సంస్థను నిషేధించడం, స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థను ఇతర రాజకీయ ఖైదీలను విడుదల చేయడమే తక్షన కర్తవ్యమని నవాకు నేను చెప్పదగిన సలహా అని మున్షీ తన 'ది ఎండ్ ఆఫ్ ఎన్ ఎరా'లో పేర్కొన్నారు. ఆయన అన్నట్లుగానే 17 సెప్టెంబరు 1948న నిజాం భేషరతుగా లొంగిపోయాడు. ★

శోభాయాత్రల

'తమ విశ్వాసాల మేరకు పండుగలూ, పర్వదినాలలో శోభాయాత్ర జరుపుకునే హక్కు భారతదేశంలో అత్యధికులైన హిందువులకు లేదా?' కొన్ని దశాబ్దాలుగా వినబడుతున్న ప్రశ్న ఇది. ఈ మార్చి 30న జరిగిన రామనవమి శోభాయాత్రల తదనంతర పరిణామాలు ఇదే ప్రశ్నను మరొకసారి వేసుకోక తప్పనిసరి పరిస్థితి కల్పించాయి. ఎనిమిది రాష్ట్రాలలో నవమికి హిందువులు శోభాయాత్రలు నిర్వహించుకోవడానికి అనేక అగచాట్ల పాలయ్యారు. హింసాకాండ, దహనాలు తప్పలేదు. 2022లో దేశ రాజధానిలో జేఎన్‌యూ (కావేరి విద్యార్థి వసతిగృహం)లో జరిగిన దురాగతాన్ని గుర్తు చేసుకోవాలి. అక్కడ నవమి ఉత్సవాలు నిర్వహించిన ఏబీవీపీ విద్యార్థులను ఏదో విధంగా హింసించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు శాకాహార, మాంసాహార భోజన వివాదం రేపాయి. ఏఐఎస్ఎఫ్ ఏబీవీపీ వారి నవమి వేడుకను భగ్నం చేయడానికి యత్నించడమే కాదు, వసతిగృహమంతా మాంసాహారం పంపిణీ చేసింది. దేశంలో కొన్ని ప్రాంతాలకు శ్రీరామనవమి ఉరేగింపు ప్రవేశించడం నిషిద్ధమా? హిందువుల ఆరాధ్యదైవం రామచంద్ర మూర్తి కొలువైన రథాలు అటుగా వెళితే రాళ్లవర్షం తప్పదా? ఒకరో ఇద్దరో, లేదా పదులలో జనం చనిపోక తప్పదా? బిహార్, బెంగాల్‌లలో ఐదు రోజుల తర్వాత కూడా విధ్వంసం కొనసాగడం అరాచకానికి పరాకాష్ట.

రామనవమి శోభాయాత్ర అనేకాదు, హనుమత్ జయంతికీ, గణేశ్, దసరా నిమజ్జనోత్సవాలకీ కూడా ముస్లిం మతోన్మాదుల నుంచి ఈ ప్రతిఘటన తప్పడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని దశాబ్దాలు గడచినా, ప్రపంచమంతా మారుతున్నా భారతదేశం లోని ముస్లిం మతోన్మాదులు మారడం లేదు. శాంతిని కోరే మతం ఇస్లాం అని చెబుతూనే ప్రతి హిందూ పండుగను ఎందుకు ద్వేషిస్తారు? కారణం ఇక్కడి సెక్యులరిస్టులు, ఉదారవాదులు, కమ్యూనిస్టుల ప్రోద్బలమే. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇందుకు మంచి ఉదాహరణ. 'శ్రీరామనవమి ఉరేగింపు అటువైపు వెళ్లడానికి ప్రభుత్వం అనుమతి లేదు. అయినా వెళ్లారు'.. ఫలితంగానే ఆ 'వర్గం' ఇలాంటి దాడికి పాల్పడింది అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మార్చి 30న నిర్మొహమాటంగా చెప్పారు. ఆ విధంగా కొన్ని ప్రాంతాలలో హిందువులు తమ దైవాలతో ప్రవేశించరాదన్న లౌకికవాదుల షరతును పునరుద్ఘాటించినట్టయింది. కానీ తమకు అనుమతి ఉందనీ, ఒక దశాబ్దకాలంగా శోభాయాత్ర సాగుతున్న మార్గం లోనే జరిపామని రామ్‌నవమి శోభాయాత్ర హౌరా ప్రాంత కన్వినర్ ఇంద్రదేవ్ దూబే చెబుతున్నారు. యాత్ర నిర్వహించే ప్రాంతం మ్యాప్‌ను పోలీస్ స్టేషన్‌కు అందచేశామని కూడా చెప్పారు. ఈ సమయంలోనే పోలీస్ శాఖ విశ్వహిందూ పరిషత్‌కు అందచేసిన షరతులతో కూడిన అనుమతి పత్రం కూడా బయటకు వచ్చింది. కానీ దీనికి సరైన సమాధానం లేదని టీఎంసీ ఇప్పుడు అడ్డంగా వాదిస్తోంది. ఆ వర్గం దాడి చేస్తుందని తెలిసి కూడా ఎందుకు వెళ్లారని వాదించారు. బీజేపీ, సంఘ పరివార్ బయట నుంచి గూండాలను తెచ్చి ఇలాంటి అల్లర్లను సృష్టిస్తున్నవని కూడా చెప్పారామె. ఇది ప్రభుత్వ వైఫల్యమే తప్ప ముఖ్యమంత్రి ఆరోపణలలో నిజమేదీ లేదని పశ్చిమ బెంగాల్ బీజేపీ నాయకుడు, ప్రతిపక్ష నేత సువేందు అధికారి అన్నారు. ఔట్‌లుక్ పత్రిక వెబ్‌సైట్ ఇచ్చిన సమాచారాన్ని బట్టి పశ్చిమ బెంగాల్‌లో విశ్వహిందూ పరిషత్ వేయి శోభాయాత్రలను ఏర్పాటు చేసింది. హౌరా, ఖరగ్‌పూర్, బ్యారక్‌పూర్, భద్రేశ్వర్, సిలిగురి, అసన్‌సోల్ ప్రాంతాలు జైశ్రీరామ్ నినాదంతో మారుమోగాయి.

మధ్యప్రదేశ్‌లో మెట్ల బావి కూలిపోవడం తప్ప, అన్ని చోట్ల భక్తిప్రపత్తులతో హిందువులు మర్యాద రామన్న పుట్టినరోజు వేడుకను నిర్వహించుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌరా, మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్, గుజరాత్‌లోని వడోదరలలో తీవ్రస్థాయిలో పెద్ద ఎత్తున అల్లర్లు జరిగాయి. శంభాజీనగర్‌లో ఉన్న ఒక హిందూ ఆలయం మీద కొందరు ముస్లిం మతోన్మాదులు రాళ్లు, పెట్రోలు బాంబులు విసిరారు. దీనితోనే గొడవ మొదలయింది. వడోదరలో ముస్లిం మతోన్మాదులు రెచ్చిపోయి నవమి శోభాయాత్రల మీద రాళ్లదాడికి దిగారు. ఢిల్లీలోని జహంగీర్‌పురాలో కూడా శోభాయాత్ర ప్రవేశించినప్పుడు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ముంబైలోని పశ్చిమ ములద్, మల్వానిలో కూడా మార్చి 30 రాత్రి రెండు 'వర్గాల' మధ్య ఘర్షణ జరిగింది.

పశ్చిమ బెంగాల్‌లో మార్చి 31న కూడా అల్లర్లు కొనసాగాయి. హౌరాలో కాజీపడా ప్రాంతం నుంచి శోభాయాత్ర సాగుతుండగా అల్లర్లు మొదలయినాయని పశ్చిమ బెంగాల్ పోలీసులు చెప్పారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుజ్జగింపు రాజకీయాలకు తగ్గట్టే మిగిలిన చోట్ల కంటే ఇక్కడ అల్లర్లు తీవ్ర స్థాయిలోనే జరిగాయి. చాలా కార్లు ధ్వంసమైనాయి. దుకాణాలకు, ఆటో రిక్షాలకు, పోలీసు వాహనాలకు దుండగులు నిప్పు పెట్టారు. వదోదరలోని పంజ్రీఘడ్ మొహల్లా దగ్గర ఫతేపురాలో మధ్యాహ్నం, కుంభర్వాడ దగ్గర సాయంత్రం అల్లర్లు జరిగాయి. ఫతేపురా అల్లర్లలో ఎవరూ గాయపడ లేదు. కానీ కుంభర్వాడ రాళ్లు రువ్విన ఘటనలో కొందరు మహిళలు గాయపడ్డారు. ఫతేపురా శోభాయాత్రను విశ్వ హిందూ పరిషత్ నిర్వహించగా, రెండోది బీజేపీ ఎంఎల్ఏ మనీషా వకీల్ నాయకత్వంలో జరిగింది.

అయోధ్యలో రామజన్మ భూమి ఇటీవలనే విముక్తయింది. కానీ రాముడి పుట్టినరోజు వేడుకను తమ విశ్వాసాల మేరకు హిందువులు జరుపుకునే వెసులుబాటు ఇంకా ఈ దేశంలో రాలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ ముస్లిం మతోన్మాదుల మనస్తత్వం మార లేదు. ఆధిపత్య భావన వదలడం లేదు. శ్రీరామనవమి శోభాయాత్ర మీద సరిగ్గా మసీదుల ఎదుట, ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతాలలో రాళ్లు పడడం, ఆపై అల్లర్లు జరగడం రివాజుగా మారింది. ఇందుకు ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌లను బాధ్యులను చేయడం కూడా అంతే రివాజుగా మారింది. 1979 నాటి జంషెడ్‌పూర్ అల్లర్ల నుంచి ఇదే ధోరణి.

1979 సంవత్సరంలో రామనవమికి జరిగిన అల్లర్లను దేశంలోనే ఘోరమైన అల్లర్లుగా, నవమి శోభాయాత్రల చరిత్రలో జరిగిన అతి పెద్ద అల్లర్లలో ఒకటిగా చెప్పుకోవచ్చు. జంషెడ్‌పూర్ లేదా టాటానగర్ ప్రస్తుతం జార్ఖండ్‌లో ఉంది. దేశంలోనే ప్రణాళికాబద్ధంగా నిర్మించిన తొలి నగరంగా పేరు

మీద దాడులు ఆగవా?

ఉంది. నిజానికి ఇది ఒకనాడు పూర్తిగా ఆదివాసీలు నివాసం ఉన్న స్థలం. తరువాత వారంతా పక్కనే ఉన్న దిమ్నాబస్తీ అనేచోట వలస వెళ్లారు. దీనికి మరొక పక్క ఉన్నదే సంబీర్‌నగర్. ఇది పూర్తిగా ముస్లింలు కేంద్రీకరించిన ప్రదేశం. దిమ్నాబస్తీలో ఆర్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు జరిగేవి. అప్పటికే క్రైస్తవ మిషనరీలు విపరీతం కావడంతో గిరిజనులు తమ మూలాలను మరచిపోకుండా ఉండేందుకు 1978 నుంచి రామనవమి వేడుకుల ఆ బస్తీలో ఆర్ఎస్ఎస్ ప్రారంభించింది. కానీ గిరిజనుల సాగించే ఆ శోభాయాత్రను సంబీర్‌నగర్ గుండా వెళ్లడానికి ఆ కాలంలోనే అధికారులు అనుమతించ లేదు. బిహార్, మధ్యప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాలలో క్రైస్తవం పెరగడానికి కాంగ్రెస్ పాలనే అనుకూలించినప్పటికి, ఈ 1979 నాటి ఉదంతం జరిగే నాటికి దేశంలో జనతా ప్రభుత్వం ఉన్నది. సంబీర్‌నగర్ గుండా శోభాయాత్రకు అనుమతి నిరాకరించడంలో ఉన్న వివక్ష గురించి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల సభ్యులు (శ్రీరామనవమి కేంద్రీయ అక్షర సమితి) బాగా ప్రచారం చేశారు. హిందువులకు తమ దేశంలో శోభాయాత్రలు జరుపుకునే పూర్తి స్వేచ్ఛ లేదా? అని ప్రశ్నించారు. చివరికి అధికార యంత్రాంగం సంబీర్‌నగర్‌తో సంబంధం లేని ఒక మార్గాన్ని శోభాయాత్ర కోసం సూచించింది. అందుకు వారు అంగీకరించలేదు. ఆ సమయంలోనే మార్చి 1979లో నాటి సర్‌సంఘ్ చాలక్ పరమ పూజనీయ బాలాసాహెబ్ దేవరస్ అక్కడ పర్యటించారు. దీనితో హిందువులు మరింత జాగరూకులయ్యారు. మొత్తానికి అధికార యంత్రాంగం దిగివచ్చి సంబీర్‌నగర్ మొత్తం శోభాయాత్రకు అనుమతించకపోయినా, షరతులతో యాత్ర జరపాలని నిర్ణయించారు. అయితే కొద్దిమందితో ప్రారంభమైన ఈ యాత్రలో చివరికి 15,000 మంది వచ్చి చేరారు. ఈ యాత్ర ఒక మనీదు ముందుకు రావడంతోనే ముస్లింలు ఆపేశారు. పోలీసులు వచ్చి కొంతమందిని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన హిందువులను విడుదల చేస్తే తప్ప ఈ ఊరేగింపు అక్కడ నుంచి కదలదని ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన స్థానిక శాసనసభ్యుడు (జంషెడ్‌పూర్ ఈస్ట్) దీనానాథ్ పాండే ప్రకటించారు. సంఘాన్ని వ్యతిరేకించేవారు కూడా అంగీకరించిన ఒక సత్యం, ఆ సమయంలో ముస్లింల వైపు నుంచి ఒక రాయి వచ్చి శోభాయాత్ర మీద పడింది. అప్పటికే ముస్లింలు అల్లర్లకు పూర్తి సంసిద్ధులుగా ఉన్నారు. దీనితో కొన్నిరోజుల పాటు అల్లర్లు, హత్యాకాండ జరిగాయి. జనతా పార్టీ నుంచి ఎన్నికైన ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ పది రోజుల తరువాత అల్లర్లను కఠినంగా అణచివేశారు. ఆ సమయంలో మొత్తం 108 మంది చనిపోయినట్టు సమాచారం. అందులో హిందువులు 25 మంది. ముస్లింలు 79 మంది (అంకె మారలేదు. ఇది నిజమే). రాష్ట్ర ప్రభుత్వం జితేంద్ర నారాయణ్ నాయకత్వంలో ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించింది. ఈ కమిషన్ పాండేనే తప్పు పట్టింది.

ఏప్రిల్ 16, 1986న దేశంలో కొన్నిచోట్ల రామనవమి శోభాయాత్రల మీద దాడులు జరిగాయి. అయోధ్య ఉద్యమం వేడి నేపథ్యంలో జరిగిన ఈ శోభాయాత్రలను ముస్లింలు అడ్డుకున్నారు.

1987లో జరిగిన నవమి సందర్భంగా ఢిల్లీలో జరిగిన శోభాయాత్రలో అల్లర్లు జరిగాయి. అయోధ్య ఉద్యమానికి వ్యతిరేకంగా అదే రోజు నిరసన ప్రదర్శన నిర్వహించిన ముస్లింలు శోభాయాత్రను అడ్డుకున్నారు.

1991(మార్చి 20)లో ఒరిస్సాలోని భద్రలోక్‌లో కూడా శోభాయాత్ర ముస్లింలు ఉండే ప్రాంతంలోకి ప్రవేశించగానే హింస చెలరేగింది.

ఏప్రిల్ 1, 1993న భత్కల్, కమతక (ఉత్తర కర్ణాటక) అనే చోట నవమి శోభాయాత్ర మీద రాళ్లు విసిరిన ఘటన జరిగింది. పోలీసుల రికార్డుల ప్రకారమే 17 మంది హత్యకు గురయ్యారు. 90 మంది గాయపడ్డారు. 226 ఇళ్లు తగులబెట్టారు. 143 దుకాణాలను దోచుకున్నారు. ఇవన్నీ ముంబై దాడుల తరువాత జరిగాయి. భత్కల్ తరువాత ఉగ్రవాద ముస్లిం మూకలకు అడ్డాగా తయారు కావడం చరిత్ర.

ఏప్రిల్ 5, 2006లో అలీఘడ్‌లో రామనవమి శోభాయాత్ర సందర్భంగానే అల్లర్లు జరిగాయి. ఐదుగురు చనిపోయారు.

2009లో మహారాష్ట్రలోని పుసద్ అనే చోట జరిగిన శోభాయాత్రను ముస్లింలు అడ్డగించారు. దీనితో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. రాళ్లు రువ్వుకున్నారు. 70 దుకాణాలకు నిప్పు పెట్టారు. కాన్పూర్ (2014), హజారీబాగ్ (జార్ఖండ్, 2016)లలోను శోభాయాత్రలలోనే అల్లర్లు జరిగాయి. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్‌లో ముస్లింలు శోభాయాత్రకు అభ్యంతరం చెప్పారు. లౌడ్ స్పీకర్ల వినియోగాన్ని వ్యతిరేకించారు. ఇదే చివరకు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. నాటు బాంబులు కూడా విసిరారు. అసన్‌సోల్, జోధ్‌పూర్‌లలో 2029లోను, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గోవా, మహారాష్ట్రలలో 2022లోను కూడా నవమి శోభాయాత్రల సందర్భంగా ముస్లింలు అల్లర్లు సృష్టించారు.

2022లో పది రాష్ట్రాలలో నవమి శోభాయాత్రలు దాడులకు గురైతే ఆ సంఖ్య ఈ సంవత్సరం ఎనిమిది అయింది. ఇది చెప్పుకోదగ్గ మార్పేమీ కాదు. ముస్లిం మతోన్మాదులలో ఆధిపత్య భావన నిలకడగానే ఉంది. ఇదే వికృత వాదనతో ఆ వర్గాలు సాగుతున్నాయి. వీటికి సమాధానం ఇంకాస్త గట్టిగా ఉండాలంటే హిందువులు ఐక్యం కావడమే శరణ్యం. గొప్ప చరిత్రపురుషుడిని ఆరాధించే హక్కును హిందువులు కోరుతున్నారు. శ్రీరాముడు భారతదేశంలోని హిందువులకే కాదు, ఎన్నో ప్రపంచదేశాల జాతులకు కూడా ఆరాధనీయుడే. రామాయణం ఆదర్శ గ్రంథమే. అడుక్కుతింటున్న పొరుగు దేశాన్ని కాదు, ప్రపంచంలోనే బలీయ శక్తిగా ఎదుగుతున్న భారతదేశాన్ని ముస్లిం మతోన్మాదులు అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తే ఇప్పటికైనా మంచిది. ఇలాంటి వాతావరణాన్ని ప్రోత్సహించడానికి మమత వంటి వారు అబద్ధాలు చెప్పడం మానుకోవాలి. ★

అసలు పేర్లను పునరుద్ధరిస్తే మంచిదే!

మనవైన చారిత్రక, సాంస్కృతిక, మత ప్రాధాన్యం కలిగిన స్థలాలకు విదేశీ దురాక్రమణదారులు పెట్టిన పేర్లను తొలగించి పూర్వపు పేర్లను పునరుద్ధరించ డానికి సంఘాన్ని నియమించాలంటూ ప్రముఖ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం (ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఫిబ్రవరి 28, 2023) తన నిర్ణయం ప్రకటించిన సమయంలోనే హిందూయిజం అనేది ఒక జీవన విధానమని పునరుద్ఘాటించింది. నిజం చెప్పాలంటే హిందూయిజం లేదా హిందూధర్మం జీవన విధానం మాత్రమే కాదు, ఈ ధరాతలం మీద అవతరించిన ఒకానొక జీవన దృక్కోణం కూడా. కానీ జూడాయిజం, క్రైస్తవం, ఇస్లాం (ఇంకో అబ్రహామిక్ మతం మార్క్సిస్ట్ రాజకీయ సిద్ధాంతం)లలోని దేవుళ్లు ప్రబోధించినట్టు హిందూధర్మం ఇతర మతాల పట్ల అసహనాన్ని చూపమని ప్రబోధించలేదు. ప్రపంచ ప్రజానీకాన్ని మతం మార్చి తన ప్రవక్తల ముంగిట మోకరిల్లేటట్టుచేయమని కూడా హిందూధర్మం చెప్పలేదు. తాము మాత్రమే నిజమైన దేవుళ్లమని, తమది ఒక్కటే నిజమైన మతమని చెప్పుకుంటూ ఇతర మతాల వారి మతం మార్చమని హిందూధర్మంలోని ఏ రుషి, ఏ స్వామి, ఏ గురువు బోధించలేదు. క్రైస్తవులని, ముస్లింలని, యూదులని హిందూధర్మంలోకి మతాంతరీకరణ చేయమని ప్రత్యేక బృందాలను ప్రపంచం మీదకు పంపించలేదు. ఇందుకు భిన్నంగా ఏ మాత్రం మత సహనం లేని అబ్రహామిక్ మతాలలోకి ఏవో కారణాలతో ఎప్పుడో మారిన వారిని తిరిగి మీ పూర్వికులు ఆచరించిన హిందూధర్మంలో పునఃప్రవేశం చేయాలని ఆహ్వానిస్తున్నది.

చారిత్రక, మత ప్రదేశాలకు పూర్వపు పేర్లను పునరుద్ధరించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ అంశం దగ్గరకి మళ్లీ వద్దాం. ఆయా ప్రదేశాల అసలు నామాలను తిరిగి అమలులోకి తేవడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసే విధంగా కేంద్రాన్ని ఆదేశించాలన్నదే పిటిషనర్ వాదన. ఈ దృక్కోణం నుంచి ప్రపంచ వ్యాప్తంగా జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలిద్దాం. వలస, సామ్రాజ్యవాద పాలన నుంచి స్వాతంత్ర్యం పొందిన తరువాత, విదేశీ పాలన నుంచి విముక్తమయిన తరువాత, తమ జాతీయతావాద దృక్పథాన్ని నిరూపించుకుంటూ కొన్ని ప్రదేశాలకు, దేశాలకు ఉన్న పాత పేర్లను, అంటే వాటి అసలు సిసలు పేర్లను తిరిగి వాడుకలోకి తెచ్చుకున్న ఉదంతాలు ప్రపంచం నలుమూలలా జరిగాయి. బర్మా పేరు మార్చుకుని మైన్మార్ అయింది. గోల్డ్ కోస్ట్ ఘనా అయింది. రొడీషియా జింబాబ్వేగా, సిలోన్ శ్రీలంకగా, మడగాస్కర్ మలగాసిగా, సౌత్ వెస్ట్ ఆఫ్రికా అంగోలాగా పేర్లు మార్చుకున్నాయి. ఈ మధ్య కాలంలో టర్కీ తుర్కియే అయిపోయింది. టంగాన్యిక టాంజానియాగా మారింది. కంబోడియా పాత పేరును తెచ్చుకుని కంపూచియా అయింది. వలస దేశాలు విముక్తమైన తరువాత ఇలా పేర్లు మార్చుకుంటూ ఉంటే ఇందుకు మినహాయింపుగా భారత్ మౌనంగా ఉండిపోవాలా? ఏ కారణంతో మౌనంగా ఉండాలి? మన రాజ్యాంగం దేశాన్ని ఏమని సంబోధించింది! ఇండియా అనే భారత్' అనే. సామ్రాజ్యవాద బ్రిటన్ మన దేశాన్ని ఏనాడూ భారత్ అని పిలవలేదు. అరబ్బులు, అఫ్ఘాన్లు, తురుష్కులు, మంగోలులు భారతదేశం మీద దండెత్తి వచ్చారు. మహమ్మద్ ఘజనీ, నాదిర్షా భారతదేశం మీద దండెత్తడమే కాదు, మన అపార సంపదను దోచుకున్నారు. ఆలయాలను అపవిత్రం చేసి, ధ్వంసం చేశారు. కానీ మహమ్మద్ ఘోరీ, అహమ్మద్ షా అబ్దాలి, బాబర్ దేశాన్ని జయించి, ఇక్కడే స్థిరపడి కొన్ని భారత భూభాగాలను పరిపాలించారు కూడా. వీళ్లు కూడా ఆలయాలను అపవిత్రం చేసినవాళ్లే. కూల్చినవాళ్లే. పరాజితులను ఇస్లాంలోకి మతాంతరీకరణ చేసినవాళ్లే. దక్షిణాఫ్రికా, రొడీషియా (నేటి జింబాబ్వే)లలో డచ్, బ్రిటిష్ క్రైస్తవులు విజయం సాధించి స్థిరపడిన విధంగానే ఇక్కడ ఈ ముస్లింలు స్థిరపడ్డారు. ఆ రెండు ప్రదేశాలలో ఐరోపా క్రైస్తవ పాలకులు స్థానికులను వివాహాలు చేసుకున్నట్టే, భారత్‌లోని కొన్ని ప్రాంతాలను జయించిన ముస్లింలు కూడా భారతీయులను వివాహం చేసుకున్నారు. అలా స్థానిక ముస్లిం తెగను సృష్టించుకున్నారు. దేశంలో తిష్ట వేయడానికి వచ్చిన ముస్లింలు, అందులోని పాలకవర్గం దోచుకోవడంతోనే తృప్తి పడలేదు. భారత భూభాగం మీద ఉన్న విగ్రహారాధనను నిర్మూలించేందుకు పూనుకున్నారు. హిందూ, బౌద్ధ, జైన ప్రార్థనామందిరాలను నేలమట్టం చేయడం వారి ఉద్దేశాలలో ఒకటని పలువురు

పండితులు కూడా అభిప్రాయపడ్డారు. ఇస్లామిక్ దండయాత్రల గురించి కొన్ని కచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి.

విగ్రహారాధనను రూపుమాపాలన్న మతోన్మాద కాంక్షతోనే, ఇస్లామిక్ ఆధిపత్యాన్ని రుద్దడానికే దేశంలోని చారిత్రక ప్రదేశాలు, ధార్మిక కేంద్రాలు, నగరాలు, పట్టణాలు, ఆఖరికి గ్రామాలకు ఉన్న పూర్వపు నామాలను తుడిచేశారు. ఈ పని శతాబ్దాల పాటు సాగింది. 20వ శతాబ్దం వరకు కూడా పాత పేర్లను అలా మారుస్తూనే ఉన్నారు. నిజాం నవాబు హైదరాబాద్ సంస్థానంలో మార్చిన పేర్లు కొన్ని బాగా ప్రాచుర్యంలో

ఉన్నాయి. అవి మహబూబ్‌నగర్ (పాలమూరు), నిజామాబాద్ (ఇందూరు), మహబూబాబాద్ (మానుకోట), కరీంనగర్ (ఎనమలగండ్ల) పేర్లు 20వ శతాబ్దంలో మార్చినవే. కానీ చెన్నై, బెల్గావి, వారణాసి, ముంబై, పుణే, తిరువనంతపురం, కొల్లాం, కొచ్చి, కొజికోడ్, విజయవాడ, విశాఖపట్నం, ప్రయాగ్‌రాజ్ ఇవన్నీ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పునరుద్ధరించుకున్న పాత పేర్లే.

దక్షిణాఫ్రికాలో వలస పాలనను అంత మొందించాక స్వదేశీయుల పాలన మొదలైన తరువాత జరిగిన పరిణామాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవచ్చు. దక్షిణాఫ్రికా వాసులు పితృసమానునిగా భావించే నెల్సన్ మండేలా వాస్తవ, పునరాలోచన కమిషన్‌ను ఏర్పాటు చేశారు. అప్పటికి అక్కడ ఉండిపోయిన శ్వేతజాతీయులు తమ ఏలుబడిలో ఎలాంటి వివక్ష చూపారో తెలియచేసే ఉద్దేశం ఆ కమిషన్ ఏర్పాటు ఉంది. దక్షిణ అమెరికాలోని పెరులో కూడా ఇలాంటి ప్రయత్నమే జరిగింది. పాలకులుగా వచ్చిన స్పానియార్డులు, మూలవాసులు ఇండియన్ల మధ్య సుహృద్భావాన్ని పెంచడానికి పెరులో ఈ ప్రయత్నం చేశారు. ఆస్ట్రేలియా శ్వేత జాతి ఐరోపా క్రైస్తవుల తప్పిదాలను సరిదిద్దుకునే క్రమంలో ఆదిమవాసుల హక్కులను పునరుద్ధరిస్తున్నది. వారి ఆత్మ గౌరవానికి విలువ ఇస్తున్నది. ఇదొక పరిణామం.

మహమ్మద్ అలీ జిన్నా నాయకత్వంలోని ముస్లిం లీగ్ పంచన చేరిన భారత ముస్లింలు మతాన్ని బట్టి తమది ప్రత్యేక జాతి అని చెప్పుకున్నారు. ఇది తిరుగులేని నిజం. దేశ విభజనతో పాకిస్తాన్ ఏర్పాటుకు వారు ఓటేశారు. దాడులు చేశారు. ఇప్పుడు ఏమైంది? 1947కు ముందు పాకిస్తాన్‌లో 18 శాతం ఉన్న ముస్లిమేతరుల (హిందు, సిక్కు) జనాభా ఇప్పుడు 2 శాతానికి పడిపోయింది. 1951 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో ముస్లిం జనాభా 9.8 శాతం కాగా, ప్రస్తుతం అది రెట్టింపయింది. ముస్లింల కోసం పనిచేసే రాజకీయ పక్షాలు ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్, ఆల్

మహమ్మద్ అలీ జిన్నా నాయకత్వంలోని ముస్లిం లీగ్ పంచన చేరిన భారత ముస్లింలు మతాన్ని బట్టి తమది ప్రత్యేక జాతి అని చెప్పుకున్నారు. ఇది తిరుగులేని నిజం. దేశ విభజనతో పాకిస్తాన్ ఏర్పాటుకు వారు ఓటేశారు. దాడులు చేశారు. ఇప్పుడు ఏమైంది? 1947కు ముందు పాకిస్తాన్‌లో 18 శాతం ఉన్న ముస్లిమేతరుల (హిందు, సిక్కు) జనాభా ఇప్పుడు 2 శాతానికి పడిపోయింది. 1951 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో ముస్లిం జనాభా 9.8 శాతం కాగా, ప్రస్తుతం అది రెట్టింపయింది.

డా. త్రిపురనేని హనుమాన్ చౌదరి

ఇండియా యునైటెడ్ డెమాక్రటిక్ ఫ్రంట్, నిన్న మొన్న నిషేధానికి గురైన పాప్యులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఇప్పటికి ముస్లింలు ప్రత్యేక జాతి, వారిది ప్రత్యేక అస్తిత్వం అన్న మొండి వైఖరితోనే ఉన్నాయి. హిందువులు అధికంగా ఉన్న మలప్పురం, మేవాట్, మాలేర్‌కోట్ల జిల్లాలలో ముస్లింలు అధికంగా ఉన్నచోట ప్రత్యేక జిల్లాలుగా ఏర్పాటు చేయాలని అడుగుతున్నారు. ఇది హిందువులను కలవర పెడుతున్నది. 2047 కల్లా మళ్లీ భారత్ ముస్లిం పక్షాల పాలన కిందకు తేవడానికి ముస్లిం ఉన్మాదులు ప్రణాళికలు రచిస్తున్నారేమోనన్న అనుమానం కూడా మెజారిటీ ప్రజలను వేధిస్తున్నది.

1940 దశకం మాదిరిగా భారత్‌లో మళ్లీ ఇస్లాంవాదం వీరంగం వేయడం జాతీయవాద హిందువులను సహజంగానే ఆందోళనకు గురి చేస్తున్నది. అందుకే చారిత్రక తప్పిదాలను సరిచేయాలని కోరుకుంటున్నారు. రెండు వర్గాల మధ్య సయోధ్యకు యత్నించడం అంటే, అందుకు తొలిమెట్టుగా మన గ్రామాల, పట్టణాల, పుణ్యక్షేత్రాల, ప్రాంతాల పూర్వ నామాలను పునరుద్ధరించాలి. ఇదంతా ఈ పని కోసం ఏర్పాటు చేసే కమిషన్ సూచనలతో జరగాలి. తరువాత వాస్తవ, పునరాలోచన కమిషన్ ఏర్పాటు కావాలి. అప్పుడే గతంలో తమ మీద దురాక్రమణ దారులు తమ నాగరికత మీద, సంస్కృతి మీద జరిపిన అత్యాచారాలను హిందువులు మరచిపోగలరు. గత కొన్ని దశాబ్దాలుగా బూజు పట్టిపోయి ఉన్న జాతీయ సమగ్రత మండలి (1961) గురించి కూడా పూర్వపు నామాల పునరుద్ధరణ కమిషన్ అధ్యయనం చేయవచ్చు. భారత అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తులు సుప్రీం కావచ్చు. కానీ దోషాలకు అతీతులు మాత్రం కారు. కాబట్టి వారి అభిప్రాయం ఏమైనప్పటికీ భారత ప్రభుత్వం మాత్రం భారత్ అనే భావనకు కట్టుబడి ఉంది. భారత సమగ్రత కోసం నగరాల, పట్టణాల, చారిత్రక స్థలాల పూర్వపు పేర్లను అంటే భారతీయమైన పేర్లను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలి.

వ్యాసకర్త : ఐటీ రంగ నిపుణులు, సలహాదారు

కథ

వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

దీపం జ్యోతి పరబ్రహ్మ

యలమర్తి అనూరాధ

ప్రశాంత వాతావరణం, చల్లటి గాలుల పరవశానికి మనసు నిండా భక్తి తోడయింది. ఉదయపు వేళ కావటంతో భక్తుల రద్దీ కూడా తక్కువగా ఉంది. చక్కటి రంగులతో గుడి ఎంతో ముచ్చట గొలుపుతోంది. రెండు కళ్లూ చాలడం లేదు దర్శించడానికి.

హైదరాబాద్ వచ్చి మూడేళ్లు అయింది. ఎప్పటికప్పుడు వాయిదా పడటమే. పెద్దమ్మ తల్లి బోర్డును ఎన్నిసార్లు చూసామో కార్లో అటువైపు వెళుతూ. ఇన్నేళ్లకు ముడి పడింది ఆ తల్లిని చూసే భాగ్యం పొందటానికి.

ధ్వజస్తంభానికి దణ్ణం పెట్టుకున్నాం. అప్పుడే నన్నో విషయం ఎంతగానో ఆకర్షించింది. అక్కడ కింద ఎందరో రూపాయి నాణాన్ని నిలబెట్టటానికి ప్రయత్నిస్తున్నారు. కొందరు విఫలమవుతున్నారు. మరి కొందరు సఫలమవుతున్నారు. ఇంతకీ విషయమేమిటంటే నాణెం నిలబడితే ముందుగా మనం ప్రార్థించిన కోరిక తప్పక నెరవేరుతుందట. అలాంటి వాటి మీద నాకు నమ్మకం ఎక్కువే.

సరే. ముందుగా మూడుసార్లు గుడి చుట్టూ ప్రదక్షిణం చేసి అమ్మవారిని దర్శించుకున్నాం. అమ్మవారు అంతగా కనిపించటం లేదు. గర్భగుడి అంతా చీకటిగా ఉంది. పంతులు గారిని దీపం వెలిగించమని అడుగుదామంటే ఆయన మంత్ర పఠనంలో ఉన్నారు. అయినా కూడా సైగతో పిలిచి గాజులు ఇచ్చారు. అదో ఆనందం. అడగకుండా దక్కిన గౌరవం. ఎందుకంటే అందరికీ ఆయన అలా ఇవ్వటం లేదు. కొత్తగా వచ్చిన వారికి ఇస్తారేమో. ఏమో!? కారణం ఏదయినా అమ్మవారి గాజులు నాకు దక్కాయి. అంతే చాలు. వెంటనే చేతులకు

వేసేసుకున్నాను.

గుడిలో అయిదు నిమిషాలు కూర్చుని బయటకు వచ్చాం. నాకూ నాణెం నిలబెట్టాలనిపించింది. ఈ మధ్య ఆరోగ్యం సరిగా ఉండటం లేదు. ఇలాగైనా బాగుంటానేమోనని. మనతో నీరసం ప్రతిరోజూ స్నేహం చేస్తుంటే జీవితం ఏం బాగుంటుంది?

పంతులు గారిని రూపాయి బిళ్ల ఇవ్వమని అడిగితే "అయ్యో! ఉన్న చిల్లర అంతా హుండీలో వేసేసానే" అని బాంబు పేల్చారు.

అరే! ఎలా?

ముగ్గురు, నలుగురిని చిల్లర కోసం, రూపాయి బిళ్ల కోసం అడిగినా ఫలితం దక్కలేదు.

అక్కడ ఓ గదిలో కూర్చొని ఉన్న ఆయన్ని లోపలికి వెళ్లి మరీ అడిగి వచ్చాను.

అందరూ లేవనే..

అప్పుడే ఒకాయన లోపలికి వస్తున్నారు. ఆయన్ని అడిగాను. రూపాయి లేదు గానీ 5 రూపాయలు ఉన్నట్లుంది అని వెతికి తీసి ఇచ్చారు. అయిదు రూపాయల నాణెం నిలబెట్టవచ్చా అనే అనుమానాన్ని కూడా అక్కడి వాళ్లే పెట్టవచ్చని తీర్చారు.

నా దగ్గర యాభై రూపాయల నోటే ఉంది. వద్దని ఆయన గొడవ. తీసుకోమని నేను. అయిదు రూపాయలకు యాభై రూపాయలా అని మళ్లీ ఆయన. అలా అతను మొహమాట పడుతుంటే చివరికి నేనే దేవుడికిచ్చాననుకుంటా అన్నా. అప్పుడు ఆయన ఆ నోటుని తీసుకుని జేబులో పెట్టుకున్నారు.

అలా ఇవ్వకపోతే నాకు ఆ పుణ్యం దక్కదు కదా! అది కూడా మనసులో ఉంది. అందుకే అంత సేపు ప్రతిమాలాటం.

పర్సు అంతా వెతికి తీసి ఇచ్చిన ఆయనకు ఆ మాత్రం ఇస్తే తప్పు లేదనిపించింది నాకు. ఇక ప్రయత్నం ప్రారంభం. ఎంతకూ నిలబడదు నాణెం. చివరకు తప్పక గాడి లాంటి దాంట్లో నిలబెట్టి ముచ్చటైతే తీర్చుకున్నాను కానీ మనసుకు తృప్తి కలగలేదు. రూపాయి కానందున అలా జరగలేదేమో అని మనసుకు సర్ది చెప్పుకున్నా.



ఒకాయన వచ్చి అలా పెట్టారో లేదో నిలబడిపోయింది నాణెం. ఎంతో ఆశ్చర్యం? ఏం కోరుకున్నారు? అని అడిగాను ఆత్రంగా.

అడిగానే కానీ చెప్పరేమో అనిపించింది. కొందరు చెబితే జరగదని భయపడి చెప్పరు. కానీ ఇంతలో ఆయన సమాధానం చెప్పనే చెప్పారు.

"అందరూ బాగుండాలని"

అది కదా కోరిక అంటే. అందరిలో మనమూ ఉంటాంగా. మనసు సంతృప్తి పడింది. ఆయన సంస్కారానికి నమస్కరించాను. అభినందించాను. కర్ణాటక నుంచీ వచ్చానన్నారు.

రోజూ దేవుని ముందు దణ్ణం అలాగే పెట్టుకుంటాను అందరూ బాగుండాలని. మరి ఈ రోజు ఇలా స్వార్థంగా ఆలోచించానే అనిపించింది. పోనీలే నా వంతు ఆయన అడిగారుగా! ఆనందంతో బయటపడ్డాను. ఇంటిదారి పట్టాను. ★



నర్తన 'స్వాతి'– సంప్రదాయ దీప్తి

నాట్యం, నృత్యం, నర్తనం... ఈ మూడూ ఒకేలా అనిపించినా, వినిపించినా, కనిపించినపుడు మనకు కలిగే అనుభూతి వేరు. నృత్త, గీత, వాద్య సమ్మిళితంగా వీక్షక ప్రేక్షక జన మనోహరంగా నిత్యనూతనమై ప్రత్యక్షమవుతుంది నృత్య ప్రదర్శన. ప్రత్యేకించి మన భారతీయ నాట్యశాస్త్రం, కళ, విద్య, అభినయం నిఖిల ప్రపంచానికీ ఆదర్శప్రాయం, స్ఫూర్తి ప్రదాయకం. భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ, మోహినీ అట్టం, కథాకళి, మణిపురి, కథక్ – ఇలా పేరు ఏదైనా నర్తకి/ నర్తకుడి కౌశలం మనలోని ప్రతీ ఒక్కరినీ మంత్రముగ్ధుల్ని చేస్తుంది. ఆచార సంప్రదాయాలను, ఆధునిక ప్రత్యేకతలను రంగించిన ఏ కార్యక్రమమైనా భావ, రాగ, తాళ సమన్వితంగా వెల్లివిరుస్తుంది.

మనమంతా తరచుగా వినే 'సంప్రదాయం' ఒక ప్రస్ఫుట పద్ధతి, విధి విధానం, గురుపరంపర ఫలితం. ఇందులోని ధర్మం, ఆచరణ రీతి, వ్యవహార సరళి మొత్తం సమాజాన్నే ప్రభావితం చేస్తాయి. ప్రధానంగా యువతరానికి మార్గనిర్దేశంగా నిలిచి, సమున్నత ప్రమాణాల పరిరక్షణకు దోహదపడతాయి. అందుకే సాంస్కృతిక వికాసమే ధ్యేయంగా 'సంప్రదాయ కళా గురుకులం' స్థాపించారు స్వాతి సోమనాథ్. శ్రీకాకుళంలోని నాగావళి నది సమీపాన పన్నెండు ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, కళ్లేపల్లి వద్ద నాట్య ఆశ్రమం వేదికగా తరగతులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కూచిపూడి ప్రక్రియ పాత్ర, ప్రశస్తి, ప్రాధాన్యం, ప్రాచుర్యం మరింత పెరిగేలా బోధన, అధ్యయనం, శిక్షణలనే త్రిసూత్రాలను పాటిస్తూ వస్తున్నారు. తిరుమల– తిరుపతి దేవస్థానం, దేవదాయ ధర్మాదాయ విభాగం, భాష – సాంస్కృతిక అభివృద్ధి శాఖ, విద్యావికాస సంస్థల సౌజన్యంతో నిరంతర సేవ సాగిస్తున్నారు. ప్రభుత్వ సహాయ సహకారాలు, స్వచ్ఛంద సేవా సంస్థల సమన్వయ ఉపకారాలు ఎంతగానో దోహదపడుతున్నాయి.

కూచిపూడితో పాటు శాస్త్రీయ సంగీతంలో వేసవి శిక్షణ ఈ గురుకుల విధానం. 'సంప్రదాయ' అనే పేరు జీవనతీరుగా మారితేనే భారతీయత వెల్లివిరుస్తుందని నిర్వాహకుల ప్రగాఢ విశ్వాసం. ఇదే ఏప్రిల్ నెల చివరి వారంలో మొదలై జూన్ రెండో వారం వరకు కొనసాగే శిక్షణ ప్రక్రియ గురించి అడిగితే, గురుకుల వ్యవస్థ జాతికి ఎంత అవసరమో మరింత విపులీకరించారు ఆమె.

విద్యార్థినీ విద్యార్థుల శిక్షణకు అవసరమైన అన్ని సదుపాయాలూ కలిగించడమే 'గురుకులం' సారాంశం. గురుశిష్యులు ఒకే ప్రదేశంలో ఉంటూ బోధన, అధ్యయనాలు సాగిస్తుండటమే విద్యారంగ ఆరోగ్య సూత్రం. ఇదే రుషి సంప్రదాయం గురుపీఠం స్థానాన్ని అంతటా సుస్థిరం చేస్తూ వచ్చింది. శాంతం, సహనం, స్వచ్ఛత, క్రమశిక్షణ, నిజాయతీ వంటివి ప్రబోధాలతో వచ్చేవి కావు. చూసి, తెలుసుకుని, అలవరచుకుంటేనే ప్రాప్తిస్తాయి. ఆ కారణంగానే గురుకుల పాఠ్యాంశాల్లో ఆధ్యాత్మికత, నైతికత అంతర్భాగాలు. లౌకిక, ధార్మిక జీవనాలు వేర్వేరు కానే కావు. అవన్నీ ఒకటే. అక్కడ నేర్చేవి జీవిత పాఠాలు. ఈ ప్రయో జనాలన్నింటినీ పరిగణించి నృత్య, సంగీత అభ్యాసకులకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నట్లు నంచాలకురాలి హోదాలో విశదీకరించారు స్వాతి సోమనాథ్. గురుకులంలో ఉండేవారికి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కూడా ఆశ్రమం తలుపులు తెరిచి ఉంచడం అంటే – భారతీయ విలువలను పరివ్యాప్తం చేయడం. లలితకళల జాతీయ కేంద్రంగా కళ్లేవల్లిని ముందుకు నడిపిస్తోంని చెప్తున్నారామె.

ఉత్సవాలతో ఉత్సాహంగా...

కూచిపూడిలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులతో పాటు నట్టవాంగం, మాడ్యులేషన్, కొరియోగ్రఫీ, వాయిస్ కల్చర్ వంటి అంశాల శిక్షణ యువతరానికి చక్కని వన్నె తెస్తుంది. వివిధ రంగాల సుప్రసిద్ధులు పి.సుశీల, శాశ్వతీసేన్, సురభి రంగారావు, పంతుల రమ, కన్యాకుమారి, మల్లాది సోదరులు, హరికథా ప్రవీణులు రంగారావు, మీగడ రామలింగస్వామి, జానపదకళల అప్పలనాయుడు, మరెందరో అతిథి బోధకుల, సలహాదారుల నిర్దేశకత్వం విద్యార్థినీ విద్యార్థుల జీవితాలను రసవంతంగా తీర్చిదిద్దుతున్నాము. తరచు ఏర్పాటయ్యే బోధక ప్రదర్శనలు, కార్యశాలలతో సంప్రదాయ ప్రాంగణం కళకళ లాడుతుంటుంది. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ అనుబంధ వ్యవస్థ /సంస్థగా ఇది అలరారుతోంది. ఏటా కార్తిక కళామహోత్సవం జరుగుతుంటుంది. జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతిగల వారెందరో కళ్లేవల్లి వేదికను

Sampradaayam
సంప్రదాయం
(Affiliated to SV University, Tirupathi, A.P.)

తీర్చిదిద్దాలన్న ఆశయం వెనుక చెన్నై కళాక్షేత్ర ప్రభావం ఎంతైనా ఉందంటున్నారు. ఆ క్షేత్రాన్ని జాతీయ ప్రాధాన్య సంపదగా కేంద్ర ప్రభుత్వం ఏనాడో గుర్తించడాన్ని ఆమె మరోసారి గుర్తు చేస్తున్నారు. సహజ సుందర ప్రకృతిలో, ఆత్మీయ వాతావరణంలో కొనసాగే శిక్షణ, అధ్యయన, పరిశోధనలే సత్వర ఫలితాలిస్తాయని అందరికీ తెలిసిందే. రుక్మిణీదేవి అరుండేల్, యామినీ కృష్ణమూర్తి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ తదితర ఎందరో కళాకోవిదుల ప్రేరణే తనను అన్ని విధాలా పంచుకుంటు టారు. అదే రీతిలో వచ్చే ఆగస్టులో సిద్ధేంద్ర జయంతి, అక్టోబరులో వాగ్గేయకార మహోత్సవాలు ఏర్పాటవుతాయి. తాజ్, ఖజురాహో వంటి ప్రఖ్యాత వేడుకలకూ ఇక్కడి నుంచి కళాకారులను పంపిస్తుంటారు. మరో విశేషం ఏమిటంటే, వారంలో ఆరు రోజుల పాటు సాయంత్రం వేళల్లో అన్ని వయసుల వారికీ కూచిపూడి ప్రత్యేక తరగతుల నిర్వహణ.

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

కళలకీ సమాజానికీ సేవ

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఏ. చేశారు స్వాతి సోమనాథ్. హైదరాబాద్‌లోని సెంట్రల్ వర్సిటీ ద్వారా కూచిపూడి నాట్యరంగ ప్రత్యేక పరిశీలన చేశారు. భాషాశాస్త్రాల సంస్థ నుంచి ఎంఫిల్ పట్టా అందుకున్నారు. తనదైన రీతిలో దేశమంతటా సహస్రాధిక ప్రదర్శనలిచ్చారు. ఢిల్లీ, చెన్నై, భోపాల్, ముంబయి, బెంగళూరు, తిరుచినాపల్లి, రాయఘర్, తంజావూరు, తిరుపతి, హైదరాబాద్, మరెన్నో వేదికలమీద నర్తించి యశస్సు సాధించారు. జగద్గురు ఆదిశంకరుల వారి గురించి తెలుగు రాష్ట్రాల్లో మొదటగా కూచిపూడి బాలే కొరియోగ్రఫీ నిర్వహించారు. దేశరాజధానిలోని ఇండియా గేట్ వద్ద విభిన్న ప్రతిభావంత బాలలతో కలిసి ప్రథమంగా ఒక ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. టిబెట్ ప్రాంతంలోని మానస సరోవర్ దగ్గర నర్తించి ఎందరెందరినో మెప్పించారు. ఆధునికతను మేళవిస్తూ, మొట్టమొదటగా కూచిపూడి నాట్యశాస్త్ర చరిత్రకి వీధి నాటక రూపమిచ్చి రికార్డు సృష్టించారామె. కొరియోగ్రఫీ చేసిన వాటిల్లో ప్రణయ వరూధిని, సౌందర్య దర్శనం ఉన్నాయి. సర్వజ్ఞ శంకర, శరణం గోవిందం, నౌకా చరిత్రం, జయదేవ మహాకవి 'గీతగోవిందం' ఆధారంగా ప్రదర్శనం, నారాయణ గురుదర్శనం, శక్తి ఆవ్రమపాలి, హిందుత్వ, జాతీయ సమైక్యత అంశాలపైనా ఆ నర్తకీమణి ఇచ్చిన నాట్య ప్రదర్శనలు ఆబాల గోపాలాన్నీ మురిపించాయి. అన్నింటికీ భారతీయతే మూలాధారమని విస్తార ప్రచారం చేస్తూ వస్తున్న వనితారత్నం ఆమె.

సంప్రదాయ భారతికి నమస్కృతి

'ధర్మోరక్షతి రక్షితః' అని నర్తనరూపాన ప్రదర్శించారు స్వాతి సోమనాథ్. జ్ఞానపీఠ మహాకవి విశ్వనాథవారి 'కిన్నెరసాని'కి నృత్య రూపమిచ్చి కళా హృదయాలను పరమానందభరితం చేశారు. నృత్య చూడామణి, నాట్యరాణి, నర్తన పారిజాత తదితర పురస్కృతులు వరించినా, తన చూపులన్నీ భారతీయత పైనే కేంద్రీకృతమయ్యాయని ఎప్పుడూ చెప్తుంటారు. అవార్డులు, రివార్డులు, బిరుదులు, సత్కార పరంపరలు ఎన్నెన్ని ఉన్నా, తన ఆలోచనలు సమస్తం సంప్రదాయం వైపే మొగ్గుతుంటాయంటారు. కూచిపూడిని అన్నింటా అంతటా విస్తరింపచేస్తున్న నిరంతర కళాసేవానిరతి స్వాతి సోమనాథ్! ★

కథ

బుజ్జి బుజ్జి

కోపల్లె విజయప్రసాదు (వియోగి)

ఆరు సంవత్సరాల తరువాత దసరా పండుగకు సరదాగా మా ఊరు వచ్చాను. అమ్మా, నాన్నా నా కోసం ఎదురు చూస్తూ పలవరిస్తూ ఉండటంతో ఒక వారం సెలవు మంజూరు చేయించుకుని భార్యా,పిల్లలతో వచ్చాను. సునందకు పల్లెటూరి వాతావరణం నచ్చదు. ఆమె పుట్టి పెరిగింది పట్టణాల్లో ! అందుకే పిల్లలతో మా ఊరికి రావాలంటే యిష్టపడదు. పచ్చటి పల్లెటూరు అయినా రహదారులు గతుకులమయం. మెయిన్ రోడ్డుకు పాతిక కిలోమీటర్ల దూరంలో వుంది. అందుకే అది వృద్ధి చెందలేదు. అయినా మా ఊరు డెవలప్ ఎలా అవుతుంది, అక్కడి పిల్లలు నాలాగా చదువుకుని ఉద్యోగాలకు విదేశాలకు, సిటీలకు వలస పోతూంటే!

సిటీలో అలవాటైన నిద్ర! అందులో ప్రయాణ బడలిక! మధురమైన మురళీనాదంతో మెలకువ వచ్చింది. ఏమిటాని గదిలోంచి బయటకొచ్చి చూశాను.

మా అరుగుల ముందు పగటి వేషగాళ్లు దర్శనం ఇచ్చారు. పంచ పాండవులు, శ్రీకృష్ణుడు నిల్చోని ఉన్నారు. శ్రీకృష్ణుడు మురళి వాయిస్తున్నాడు. ఒక పాత సినిమా పాట మధురంగా వినిపిస్తున్నది. భీముడు గదని ఆడిస్తున్నాడు. అర్జునుడు ధనుస్సును ఎక్కుపెడుతున్నాడు. ధర్మరాజు పాచికలు పైకి విసురుతున్నాడు. నకులసహదేవులు కత్తి డాలుతో నిల్చుని ఉన్నారు. ద్రౌపది కనపడలేదు.

నిద్రపోతున్న నానిగాడిని, బుజ్జిని లేపి బయటకు తీసుకొచ్చాను. బుజ్జికి ఆరేళ్లు ఉంటాయి. నానికి నాలుగేళ్లుంటాయి. ఆ విచిత్ర వేషధారులను చూసి గంతులేశారు.

ఇంతలో అమ్మ చాటలో బియ్యం పోసి తెచ్చింది. నాన్న ఒక పచ్చనోటును తీసి ఆ చాటలో పెట్టారు.

ఆ సంభావనలు చూసే సరికి శ్రీకృష్ణుడి పాత్రధారికి హుషారొచ్చింది. 'చెల్లియో చెల్లకో-' అంటూ ఒక పద్యం అందుకున్నాడు. ఆలాపన అదరకొట్టాడు.

భీముడు ఆవేశపడ్డాడు 'ఆ దుష్టదుర్యోధనుణ్ణి నా గదాదండంతో హత మారుస్తాను. ఇదే నా ప్రతిజ్ఞ!'

అర్జునుడు, విల్లులో బాణం సంధించి "దుర్యోధనుడి వాలం పట్టు ఓరీ నీచ కర్ణా ! ఇదే నా పాశుపతాస్త్రంతో నిన్ను యమపురికి పంపుతాను కాచుకో!" అంటూ చిందులు తొక్కాడు.

ధర్మరాజు సంచీలోంచి శంఖం తీసి యుద్ధం కోసం సిద్ధం అంటూ దానిని పూరించాడు. శంఖ నినాదం పిల్లలకు చాలా కొత్తగా ఉంది.

"మనవడు, మనవరాలు వచ్చినట్లున్నారు! చిరంజీవ! చిరంజీవ!" అంటూ శ్రీకృష్ణుడు ఆశీర్వదించాడు పిల్లలను నాన్న వంక చూస్తూ.

ఆ పగటివేషగాళ్లు మా కాంపౌండు దాటి వెళ్లిపోయారు. "చూశావా! బుజ్జీ! శ్రీకృష్ణుడు ఎంత బాగున్నాడో?" నాన్నగారు అడిగారు.

"ఆ! తాతయ్యా! శ్రీకృష్ణుడు అడుక్కోవడం ఏమిటి? ఆయనే అందరికీ వరాలు ఇస్తాడని మా టీచరు చెప్పింది."అంది గడుసు పిల్ల బుజ్జి.

"ఆ! ఆ! మన దగ్గర తీసుకున్న దానికి వంద రెట్లు యిస్తాడు" అమ్మ చెప్పింది.

స్నానపానాలు అయింతర్వాత వీధిలో పడ్డాను. గ్రామంలో పెద్దగా మార్పులు కనపడలేదు. అవే పాతకొంపలు, పూరిళ్లు, అవేరొచ్చు రోడ్లు, రోడ్డు పక్కన మురికి చెత్తకుప్పలు! నా స్నేహితులు చాలా మంది పొట్టకోసం వలస పోయారు నాలాగా! కాని నాకు తెలిసి మహానంది వ్యవసాయం నమ్ముకుని అదే వూరిలో బతుకుతున్నాడు.

వాడిని వెతుక్కుంటూ వెళ్లాను. ఇంట్లో వాళ్లావిడ ఉంది. కూర్చోమంది. కానీ మళ్లీ వస్తానని దగ్గరలోని రామాలయానికి వచ్చాను. ప్రధాన ఆలయం మూసేసి ఉంది. కానీ లోపల కాంపౌండు తెరిచే ఉంది. లోపల చాలా విశాలంగా ఉంది. పెద్ద మండపం. మెట్లు ఎక్కి ఒక స్తంభం వెనుక కూర్చున్నాను. ఇంతలో పగటివేషగాళ్లు వచ్చి ఇంకో పక్కన కూర్చున్నారు. ఒక స్తంభం చాటున ఉన్న నా ఉనికిని వారు గమనించినట్లు లేరు. పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు.

"ఒరే! ప్రజల్లో ధర్మబుద్ధి నశించి పోతున్నది." శ్రీకృష్ణుడు అన్నాడు. "అవునవును.. పుణ్యం మూట కట్టుకుందామన్న సద్బుద్ధి తగ్గిపోయింది." ధర్మరాజు పలికాడు.

"ఈ ఊరు లాభం లేదు. రేపు మనం పక్కూరుకు పోదాము. అక్కడ కొంచెం దానధర్మాలు చేసే పెద్దలున్నారు." భీముడు అన్నాడు.

"అదేంటో... దసరా పండుగకు కూడా ఖర్చు పెట్టాలంటే ప్రజలు భయపడు తున్నారు. అది వరకు కొందరు మనకు వస్త్రాలు పెట్టేవాళ్లు. అటువంటి దాతలు యిప్పుడేరి?" అర్జునుడి బాధ.

"కాలం మారింది సోదరా! కలికాలం ప్రవేశించింది." నకులుడు అన్నాడు. "స్వార్థం పెరిగి పోయింది." సహదేవుడు వంత పాడాడు. నాకు కోపం వచ్చి స్తంభం చాటునుంచి బయటకొచ్చాను. "అది కాదు, ఇలా అందరినీ యాచించక పోతే మంచిగ ఏదో పని చేసుకుని బ్రతకొచ్చుగా!"

"తమరా బాబు! మీరు యాచన అని తేలిగ్గా తీసి పారవేశారు కానీ దీనికి మేము ఎంత కష్టపడాలో మీకేం తెలుసు? ఒంటినిండా రంగులు కొట్టుకుని, ఈ ముతక ఉక్కబోసే దుస్తులు ధరించి ఎండలో వీధివీధి తిరగాలంటే ఎంత కష్టం? అక్కడక్కడ వెంటబడే కుక్కలను తరుముకుంటూ, వాటి బారి నుండి తప్పించుకు తిరుగుతూ ఎంత కష్టపడు తున్నామో మీకు తెలుసా?" ధర్మరాజు అడిగాడు.

"అదే నేను చెప్పేది. ఎందుకు ఇంత కష్టపడి అడుక్కోవడం అని?" నాకు కోపం వచ్చి మళ్లీ

అడిగాను. "చదువుకున్న బాబులు మీరు కూడా అలాగే అంటే ఎలా సారూ? ఇవి పగటి వేషాలు – జానపదకళలు. ఇవి మనకు వందల సంవత్సరాలుగా వారసత్వంగా వచ్చాయి. ఇప్పుడంటే సినిమాలు వచ్చాయి కానీ అంతకు ముందు మన పిల్లలకు మన భారత రామాయణ, భాగవతాల పట్ల ఆసక్తిని కలిగించేవి మా వేషాలేగా! మా వేషాలను చూసి చాలా మంది పిల్లలు మా పాత్రల చరిత్రలు అడుగుతారు. అక్షరం ముక్క వచ్చినవాళ్లు వారి కథలను చదువుకుని ఆనందిస్తారు." శ్రీకృష్ణుడు చెప్పాడు.

"తెరమీది పాత్రలు కాసేపే గుర్తుంటాయి. ప్రత్యక్షంగా చూసే పాత్రలు జీవితాంతం గుర్తుంటాయి. పిల్లల మనస్సుల్లో నాటుకు పోతాయి." ఈ సారి భీముడు గదనేలకు తాటిస్తూ చెప్పాడు.

"హూ! మన సంస్కృతి ఇంకా జీవించి ఉందంటే రామాయణ, భారత, భాగవతాల వల్లనే! ఆ సంస్కృతికి మూలం మా జానపద కళారూపాలు! పాత్రల్లో జీవిస్తూ ఉంటే ఆ తృప్తి వేరు! " అర్జునుడు బాణం నా వంక చూపిస్తూ చెప్పాడు. అప్పటికే ధనుస్సు, అంబులపొది కింద పెట్టాడు.

"ఆహా! అయితే మీరు మీ వేషాలతో దేశాన్ని ఉద్ధరిస్తారనుకుంటున్నారు? మీ కంటే నాటకాల వాళ్లు ఎంతో మేలు! ఎంతో కష్టపడి అభ్యాసం చేసి రోజుల తరబడి ఆడతారు. వాళ్ల ముందు మీరు ఎంత?" ఈసడించాను.

"అయ్యా! నాటకం చూడాలంటే ఒక్కోసారి టికెట్టుకొని వెళ్లాలి. ఉచితంగా ప్రదర్శించినా ఆ స్టేజి దగ్గరికి ఇళ్లు, పిల్లా పీచు అందరూ రాలేరు. మేము అలా కాదు. గడపగడపకు వెళతాం!" శ్రీకృష్ణుడు చెప్పాడు.

"మా వెనకాల బోల్డు మంది పిల్లలు గుంపుగా వస్తారు. నాటకాలోళ్ల వెనకాల వస్తారా? " సహదేవుడు అడిగాడు.

"ఏదిఏమైనా మీ వేషాలు కొన్ని రోజులే గదా! దసరా పండుగలాంటి పర్వ దినాల్లోనే కదా! మహా అయితే తిరునాళ్లల్లో! మిగతా రోజులు మిమ్మల్ని ఎవరు పట్టించుకుంటారు? ఎలా బ్రతుకుతారు?" సాలోచనగా అడిగాను.

"తప్పదుగా బాబయ్యా! చిన్ని చిన్ని పనులు చేస్తూ ఉంటాము. మరి ఉదర పోషణార్థం తప్పదుగా. వసుదేవుడంతటి వాడు గాడిద కాళ్లు పట్టుకున్నాడు." భీముడు అన్నాడు చెయ్యి చాస్తూ.

జేబులోకి జొనిపిన చెయ్యిని వెనక్కి తీసుకున్నాను. ఇప్పుడు నేను ఏం దానం చేసినా వారి దృష్టిలో గాడిదనవుతాను.

"ఇంతకీ తమరు ఏం చేస్తుంటారు?" శ్రీకృష్ణుడు అడిగాడు. "ఢిల్లీలో బ్యాంకులో ఆఫీసరుగా పని చేస్తున్నాను." గర్వంగా చెప్పాను.

"మంచిది బాబయ్యా! మేము యింకా కొన్ని వీధులు తిరగాలి!" అంటూ ధర్మరాజు అందరినీ లేపి బయలు దేరాడు. వారి నడక చాలా హుందాగా ఉంది.

నేను కూడా మా ఫ్రండు మహానంది కోసం వాళ్లింటికి బయలు దేరాను. దారిలో పులి వేషగాళ్లు ప్రేక్షకులను అలరిస్తున్నారు తమ ఆటలతో. ఆ ఎండలో, రోడ్డు మధ్యలో, పులుల్లాగా ఘీంకరిస్తూ, పంజాలు విసురుతూ అటూ యిటూ గెంతులేస్తూ పులివేషధారులు ఆడుతున్నారు.

పిల్లలు ఈలలు వేసి చప్పట్లు కొడుతున్నారు, వాయిద్యాల మోత!

నేను మహానంది ఇంటికొచ్చాను. వాళ్లావిడ మంచం వేసి కూర్చోమంది. "ఎక్కడికి పోయాడు వీడు?" విసుగ్గా అడిగాను.

"మీకు దారిలో కనిపించలేదా?"

''కనిపిస్తే ఇటెందుకు వస్తాను? అటే

లాక్కుపోయేవాడిని.”

“మీకు దారిలో పులి ఆటగాళ్లు కనిపించలేదా!” అడిగింది.

“ఆ! ఏదో ఆడుతున్నారు, అది చూడ్డానికి గాని వెళ్లాడా? అడిగాను.

“లేదు, ఆయన ఒక పులి వేషం కట్టారు.” చెప్పింది. ఆశ్చర్యపోయాను. వీడికిదేం పోయేకాలం! కాసేపటికి పులి ఇంటికి వచ్చింది. నన్ను చూసి నవ్వింది.

“ఒరే! నీకిదేం బుద్ధిరా! ఈ పులి వేషం ఏమిటి? ఎండలో పడి ఆడటం ఏమిటి?!” ఆశ్చర్యంగా, అసహ్యంగా అడిగాను మహానందిని చూసి.

“ఆ మధ్య జబ్బు చేస్తే మొక్కుకున్నానురా అమ్మవారికి ఈ దసరాకు పులివేషం కడతానని. అందుకని ఆడుతున్నాను” చెప్పాడు.

“జబ్బు చేస్తే డాక్టరు దగ్గరికి పోవాలి కాని, ఇవేం మొక్కులురా! టెంతు పాసయ్యావు, ఆ మాత్రం తెలివి లేదా?” కోపంగా అడిగాను. “

“ఎవరి సెంటిమెంటు వాళ్లది. కొందరు వెంకటేశ్వర స్వామికి కాలినడకన కొండమెట్లు ఎక్కి వస్తామని మొక్కుకుంటారు. శ్రీశైలం మల్లన్నకు, భ్రమరాంబకు అయితే కొన్ని వందల కిలోమీటర్లు దూరం కర్నాటక నుండి చెప్పులు లేకుండా నడుచుకుంటూ వస్తామని మొక్కుకుంటారు. దానికేమంటావు?” అడిగాడు మహానంది.

ట్రాన్సుఫర్ వస్తే నేను కూడా షిర్డీకి వస్తానని సాయిబాబాకు మొక్కుకొని ఉన్నాను. “సరేలే! ఇంతకీ ఎలా వున్నావు? పంటలు బాగా పండుతున్నాయా?” అడిగాను మహానందిని. “నువ్వు ఇండియాలోనే గదా ఉంది? రైతు కష్టాలు మీకు తెలియనివా? మా పరిస్థితి నానాటికి తీసికట్టు నాగంబొట్టులాగుంది.” చెప్పాడు జీవం లేని నవ్వు నవ్వుతూ.

కాసేపు మాట్లాడి లేచాను. జేబులోంచి ఓ రెండు వేలు తీసి వాడిచేతిలో పెట్టాను పండక్కి బట్టలు కొనుక్కోమని. వాడు సిగ్గుతో తీసుకోలేదు. బలవంతం చేసి యిచ్చాను వాళ్లావిడకి.

ఆ సాయంత్రం పిల్లల్ని రామాలయం తీసుకెళ్లాను. అక్కడ చెక్కభజన జరుగుతున్నది. పిల్లలు ఆనందంతో కేరింతలు కొట్టారు.

“తక్కువేమి మనకు, రాముడు ఒక్కడుండగా, తక్కువేమి మనకు” ఆ భక్తులు లయబద్ధంగా నాట్యం చేస్తూ భజనలు చేస్తూ ఉంటే ఒక భక్తి రస వాతావరణం అక్కడ వ్యాపించింది.

చివరన హారతి పళ్లెంలో అయిదువందలు ఉంచాను. వాళ్లు ఆశ్చర్యపోయి మనసారా ఆశీర్వదించారు.

నాన్నగారిది అంటే తాతగారు కట్టించింది విశాలమైన ఇల్లు. తోట, ఇల్లు కలిపి అర ఎకరా పైన ఉంటుంది. లక్కపిడతల్లాంటి అపార్టుమెంట్లలో

నాన్నగారిది అంటే తాతగారు కట్టించింది విశాలమైన ఇల్లు. తోట, ఇల్లు కలిపి అర ఎకరా పైన ఉంటుంది. లక్కపిడతల్లాంటి అపార్టుమెంట్లలో సిటీలో వున్న మాకు అంత విశాలమైన ఇల్లు ఎంతో సంతోషం కలిగించింది. ముఖ్యంగా మా పిల్లలు అటు యిటు పరుగులు పెడుతూ ఆడుకున్నారు. నానమ్మ, తాతయ్యలతో గంతులేశారు.

సిటీలో వున్న మాకు అంత విశాలమైన ఇల్లు ఎంతో సంతోషం కలిగించింది. ముఖ్యంగా మా పిల్లలు అటు యిటు పరుగులు పెడుతూ ఆడుకున్నారు. నానమ్మ, తాతయ్యలతో గంతులేశారు.

పొలం నుండి కొబ్బరి బోండాలు, తాటికాయలు మోసుకొచ్చారు జీతగాళ్లు . కొడవలితో బోండాను కొట్టి యిస్తూ ఉంటే ఒకటికి రెండు తాగుతున్నాము. తాటికాయలు కొట్టి, కొడవలితో లేత ముంజలు తీసి చేతుల్లో పెడుతూంటే గుటుక్కున మింగుతున్నాము. ఇంత వైభోగం మా సిటీలో ఎందుకొస్తుంది?

ఆ రోజు సాయంత్రం కళ్యాణమండపంలో బుర్రకథ చెబుతూంటే అందరం వెళ్లాం. ‘తందాన తాన’ అంటూ వంతగాళ్లు పాడుతూంటే ప్రధాన కథకుడు రామకథను రంజుగా చెబుతున్నాడు. చక్కటి శ్రుతితో పాడుతూ, చక్కగా అడుగులేస్తూ, భక్తి భావంతో కథ చెబుతూ, మధ్యమధ్యలో ప్రేక్షకుల్ని హుషారుగా గొలిపేందుకు పిట్టకథలు చెబుతూ బుర్రకథను బాగా రక్తి కట్టించారు. ఇంక మా పిల్లలు ఆ మరునాటి నుండి ఏం చెప్పినా ‘తందాన తాన’ అంటూ నృత్యం చెయ్యడం మొదలెట్టారు. గురవయ్యలు వచ్చి వీధిలో నృత్యం చెయ్యడం మా పిల్లలకు యింకొంచెం హుషారును యిచ్చింది.

ఈ మా రాక అమ్మకు, నాన్నకు బోలెడు ఆనందం కలిగించింది. వారి వయసు వెనక్కి మళ్లినట్లయ్యింది. సునందకు వసతులు సరిగా లేవనిపించినా వంటింట్లో రకరకాల పిండివంటలు వండుతూంటే వాటిని ఆసక్తిగా చూస్తూ నేర్చుకుంటున్నది. ప్రతిరోజు రెండు మూడు రకాల కూరలు, రెండు పచ్చళ్లు, ముద్దపప్పు, సాంబారు, గడ్డ పెరుగుతో పాటు ఊరమిరపకాయలు, అప్పడాలు, వడియాలు చేస్తున్నారు. ఘుమఘుమలాడే నెయ్యి వడ్డిస్తున్నారు.

బుజ్జి, నానికి అప్పడాలు, వడియాలు బాగా నచ్చాయి.

సునందకు ఊరమిరపకాయలు, మజ్జిగ పులుసు లాంటి వంటకాలు బాగా నచ్చాయి. అమ్మ కొన్ని పచ్చళ్లు చేసి జాడీల్లో పెట్టి పార్సిలు యిస్తానంది వద్దు వద్దంటున్నా వినకుండా. ఈ వారం రోజుల్లో మా బుజ్జికి, నానికి కొన్ని మంచి పద్యాలు, పాటలు వచ్చేశాయి. చక్కగ తెలుగు పదాలు నోటికి వచ్చాయి. చేతిలో వెన్నముద్ద లాంటి పాటలు వచ్చాయి.

సరదా సరదాగా దసరా గడిచిపోయింది. ఇంక సెలవులు అయిపోయి డ్యూటీకి పోవలసిన సమయం ఆసన్నమయ్యే సరికి కొంచెం దిగులు పుట్టింది. ఇంక నానీ, బుజ్జీలు అయితే నానమ్మను, తాతయ్యను వదల్లేక ఏడుపులు లంకించుకున్నారు.

సునంద కూడా అత్తారింటి ఆప్యాయతకు కరిగింది. ఆమెకు మంచి చీరలు లభించాయి, పిల్లలకు నాకు కొత్త దుస్తులు కొన్నారు.

రైల్లో వస్తూంటే ఒక గుడ్డివాడు అన్నమయ్య పదాలు, రామదాసు కీర్తనలు, ఘంటసాల పాటలు శ్రావ్యంగా పాడి చెవులకు పట్టిన తుప్పు వదల గొడుతున్నాడు. వాడికి తోడు వాడి భార్య కొన్ని జానపద గీతాలు పాడుతున్నది మధ్యమధ్యలో. ఇద్దరూ అంధులే! కాని వారి గొంతులు మటుకు కంచుకంఠాలు! వారి జ్ఞాపక శక్తి అపారం! అన్ని పాటలను సాహిత్యంతో సహా గుర్తుపెట్టుకుని తప్పులు లేకుండా పాడుతున్నారు. రెండొందల నోటు తీసి యిచ్చాను. ఇద్దరూ నమస్కరించి పక్క కంపార్టుమెంటుకు వెళ్లిపోయారు.

మా బుజ్జికి సందేహం వచ్చి అడిగింది. “నాన్నారు! మనం చూసిన పద్యాలు, పాటలు, వేషాలు మన సిటీలో కనపడవేమి? అక్కడంతా పరుగులే కదా?!”

“నిజం! మన గ్రామాలు మన సంస్కృతికి పట్టుగొమ్మలు. భారత దేశంలో మన సంప్రదాయాలు యింకా బ్రతికి ఉన్నాయంటే కారణం మన పల్లెటూళ్లే! అక్కడ నివసిస్తున్న జానపద కళాకారులు!

జానపద కళాకారులు మన సంస్కృతిని గుర్తు చెయ్యకపోతే అందరం మన మూలాలు మర్చిపోయి కోతుల్లాగా పాశ్చాత్య దేశాలను అనుకరిస్తాము.” నా శ్రీమతి సునంద పిల్లలకు చెప్పింది.

అవును... కోయిల ఏమి ఆశించి పాడుతుంది? నెమలి ఏమి ఆశించి నాట్యం చేస్తుంది?

ఏమి ఆశించి మన జానపద కళాకారులు మన సంస్కృతిని భుజాన మోస్తున్నారు? వీరందరి పట్ల సానుభూతి ప్రదర్శించటం మనందరి బాధ్యత అనిపించింది.

కోటి విద్యలు కూటి కొరకే కాదు, తరతరాల సంస్కృతిని నేటితరం వారికి అందించే ఒక గొప్ప జానపద ప్రయత్నం. ★

అంతర్జాతీయ బాక్సింగ్‌లో భారత పురుషులు సాధించలేని విజయాలను మహిళలు సాధిస్తూ దేశానికే గర్వకారణంగా నిలుస్తున్నారు. న్యూఢిల్లీ వేదికగా ముగిసిన ప్రపంచ బాక్సింగ్ పోటీల నాలుగు విభాగాలలో భారత మహిళలు విజేతలుగా నిలిచి చరిత్ర సృష్టించారు. భారత మహిళా బాక్సింగ్‌లో మేరీకోమ్ వారసులుగా నలుగురు బాక్సర్లు తెరమీదకు వచ్చారు. నాలుగు విభాగాలలో విశ్వవిజేతలుగా నిలవడం ద్వారా వారేవ్వా! అనిపించుకొన్నారు.

బాక్సింగ్‌లో 'బంగారు పిడుగులు!'

న్యూఢిల్లీ వేదికగా ఇటీవలే ముగిసిన 2023 ప్రపంచ మహిళా బాక్సింగ్ టోర్నీలో మొత్తం 10 విభాగాలలో టైటిల్స్ కోసం పోటీ జరిగితే నాలుగు విభాగాలలో భారత బాక్సర్లు (నిఖత్ జరీన్, లవ్లీనా బోర్గొయిన్, నీతూ గంగాస్, సవీటీ బూరా) బంగారు పతకాలు గెలుచుకొని చరిత్ర సృష్టించారు. 2006 ప్రపంచ బాక్సింగ్ పోటీలకు న్యూఢిల్లీ ఆతిథ్యమిచ్చిన సమయంలో భారత బాక్సర్లు తొలిసారిగా నాలుగు బంగారు పతకాలు సాధించారు. ఆ తర్వాత అదే ఘనతను అందుకోడానికి 19 ఏళ్లు ఎదురుచూడాల్సి వచ్చింది. హర్యానాకు చెందిన నీతు గంగాస్, సవీటీ బూరా, అసోం బాక్సర్ లవ్లీనా బోర్గొయిన్, తెలుగు రాష్ట్రాల ఏకైక బాక్సర్ నిఖత్ జరీన్ అంచనాలకు తగ్గట్టుగా రాణించి విశ్వవిజేతలుగా నిలిచారు.

మేరీకోమ్ సరసన నిఖత్

తెలంగాణలోని నిజామాబాద్ నుంచి ప్రపంచ బాక్సింగ్‌లోకి దూసుకొచ్చిన నిఖత్ జరీన్ వరుసగా రెండోసారి ప్రపంచ టైటిల్ సాధించడం ద్వారా దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ సరసన నిలిచింది. గతేడాది టర్కీ వేదికగా ముగిసిన ప్రపంచ బాక్సింగ్ 52 కిలోల విభాగంలో తొలిసారిగా బంగారు పతకం సాధించిన నిఖత్ ప్రస్తుత ప్రపంచ టోర్నీ 48-50 కిలోల విభాగంలో సైతం విశ్వవిజేతగా నిలువగలిగింది. వియత్నాం బాక్సర్ తీ టామ్‌తో జరిగిన టైటిల్ పోరులో నిఖత్ తిరుగులేని విజయం సాధించింది.

క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

నీతూకి తొలి ప్రపంచ టైటిల్

45-48 కిలోల విభాగంలో హర్యానాలోని ఓ దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన యువ బాక్సర్ నీతూ గంగాస్ చెలరేగిపోయింది. తొలిరౌండ్ నుంచి స్థాయికి తగ్గట్టుగా రాణిస్తూ ఒక్కో ప్రత్యర్థిని అధిగమిస్తూ స్వర్ణపతకం పోటీకి అర్హత సంపాదించింది. టైటిల్ సమరంలో మంగోలియాకు చెందిన లుత్సాయ్ ఖాన్ అల్టాన్ సెట్ సెగ్‌ను 5-0తో చిత్తు చేయడం ద్వారా తన కెరియర్‌లో తొలిసారి విశ్వ విజేత కాగలిగింది. గతేడాది జరిగిన బర్మింగ్ హామ్ కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణపతకం నెగ్గిన 22 సంవత్సరాల నీతూ.. ఈసారి ప్రపంచ పోటీల్లోనే బంగారు పతకం సాధించడం ద్వారా సత్తా చాటుకో గలిగింది.

ఫలించిన సవీటీ బంగారు కల

ప్రస్తుత భారత జట్టులో సీనియర్ బాక్సర్ ఎవరంటే హర్యానాకు చెందిన సవీటీ బూరా అని మాత్రమే చెప్పాలి. ప్రపంచ టైటిల్ సాధించాలన్న పట్టుదలతో గత 15 సంవత్సరాలుగా అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలలో పాల్గొంటూ వస్తోంది. ప్రపంచ టైటిల్ సాధించాలన్న లక్ష్యాన్ని తన చివరి ప్రయత్నంలో సాధించగలిగింది. చివరిసారి 2014 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రజతంతో సరిపెట్టుకొన్న సవీటీ తొమ్మిదేళ్ల విరామం తర్వాత అందివచ్చిన సువర్ణ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోగలిగింది. 81 కిలోల విభాగంలో బంగారు పతకం కోసం జరిగిన సమరంలో చైనా బాక్సర్, 2018 ప్రపంచ చాంపియన్, రెండుసార్లు పతక విజేత వాంగ్ లీనా నుంచి గట్టి పోటీ ఎదుర్కొని 4-3 తేడాతో విజేతగా నిలిచింది. 30 సంవత్సరాల లేటు వయసులో ప్రపంచ టైటిల్ కైవసం చేసుకోగలిగింది.

లవ్లీనా జోరు

ప్రపంచ బాక్సింగ్‌లో ఆఖరి స్వర్ణం కోసం 70-75 కిలోల విభాగంలో జరిగిన పోరులో భారత బాక్సర్ లవ్లీనా బోర్గొయిన్ స్వర్ణ పతకం సాధించడం ద్వారా పోటీలకు గొప్ప ముగింపునే ఇచ్చింది. 2018, 2019 ప్రపంచ బాక్సింగ్ పోటీలలో కంచు పతకాలు మాత్రమే సాధించిన లవ్లీనా టోక్యో ఒలింపిక్స్‌లో సైతం కాంస్య పతకంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే, ప్రపంచ విజేతగా నిలవాలన్న పట్టుదలతో గత కొద్దిమాసాలుగా సాధన చేసిన లవ్లీనా గోల్డ్ మెడల్ సమరంలో ఆస్ట్రేలియాకు చెందిన సియాట్ లిన్ యాన్ పార్కర్‌ను 5-2 పాయింట్ల తేడాతో అధిగమించగలిగింది.

ఆసియా క్రీడలకు నిఖత్, లవ్లీనా అర్హత

చైనా వేదికగా జరగనున్న 2023 ఆసియా క్రీడల మహిళల బాక్సింగ్‌కు భారత బాక్సర్లు నిఖత్ జరీన్, లవ్లీనా నేరుగా అర్హత సాధించారు. ప్రస్తుత ప్రపంచ బాక్సింగ్‌లో తమ తమ విభాగాలలో ఫైనల్స్‌కు అర్హత సాధించడంతోనే ఆసియా క్రీడల బెర్త్‌లు సొంతం చేసుకోగలిగారు. పారిస్ (2024) ఒలింపిక్స్‌కు తొలి అర్హత టోర్నీగా గాంగ్డు ఆసియా క్రీడలను పరిగణిస్తున్నారు. ఆసియా క్రీడల మహిళా బాక్సింగ్‌లో మొత్తం ఐదు తరగతుల (51 కిలోలు, 57 కిలోలు, 60 కిలోలు, 69 కిలోలు, 75 కిలోలు) విభాగాలలో పోటీ పడనున్నారు. త్వరలో జరిగే ఆసియా క్రీడలు, ఒలింపిక్స్‌లో సైతం భారత మహిళా బాక్సర్లు ఇదే జోరు కొనసాగించాలని కోరుకుందాం! ★

మన్యంలో

స్థానికులు నిర్మించుకున్న క్రీడామైదానం

- మన్యవాసులే స్వయంకృషితో నిర్మించుకున్న అల్లూరి సీతారామరాజు క్రీడామైదానం
- చుట్టుప్రక్కల గిరిజన గ్రామాల, తండాల వాసుల భాగస్వామ్యం, ఆతిథ్యం
- అపురూప జ్ఞాపకంగా మిగిలిన మన్య వాలీబాల్ టోర్నమెంట్ - క్రీడాభారతి ఘనత

ఆజాదీ కా అమృత మహోత్సవాలు మారు మూల కొండకోనలలో కూడా అద్భుతాలు సృష్టిస్తున్నాయి. మైదానంతో సహా, క్రీడా వ్యయంతో పాటు అంతా స్థానికులు, యువతరం సిద్ధం చేసుకుని ఉగాదికి అక్కడ పోటీలు నిర్వహించిన స్ఫూర్తిదాయక కార్యక్రమం రంపచోడవరం ఏజెన్సీలో జరిగింది. అక్కడి క్రీడాభారతి శాఖకు ఈ ఘనత దక్కుతుంది. పోటీలు, విజేతల వివరాలలోకి వెళ్లే ముందు ఇక్కడి మైదానం ఏర్పాటు, అందుకు స్థానికుల తోడ్పాటు వంటి అంశాలను ఒక్కసారి పరిశీలించాలి. ఇదొక అరుదైన సామాజిక సంఘటన. ఇదే ఈ మెగా వాలీబాల్ టోర్నమెంట్‌కు ప్రత్యేకతలను సంతరించి పెట్టింది.

మారేడుమిల్లి మండలం, పందిరి మామిడికోట (పిఎం కోట) గ్రామంలో ఈ టోర్నమెంట్ నిర్వహించారు. ఆ క్రీడాస్థలి పేరు అల్లూరి సీతారామరాజు క్రీడా ప్రాంగణం. ఇంత మంచి పేరుతో నిర్మితమైన ఈ ప్రాంగణం ఎవరో దానం చేసింది కాదు. కావలసిన ఆర్థిక సహకారాన్ని ఉపాధి హామీ వాచ్ అండ్ వార్డ్ పేమెంట్స్ నుండి, రోజువారి కూలీ నుండి, ఉపాధిహామీ పని ద్వారా, వ్యక్తిగతంగా సంపాదించిన మొత్తాన్ని వెచ్చించి పిఎం కోట యువకులు మైదానాన్ని చదును చేశారు. ఇంకాస్త మెరుగు పరిచేందుకు అదే గ్రౌండ్లో కూరగాయలు పండించి, చుట్టుపక్కల గ్రామాలలో అమ్మి, ఆ డబ్బుతో ఇంత పెద్ద టోర్నీ నిర్వహించిన మైదానాన్ని తీర్చిదిద్దారు. అటవీ ప్రాంతంలో జరిగిన ఈ అద్భుతం వెనుక నాలుగేళ్ల శ్రమ ఉంది. లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని గిరిజన యువకులు, ఏజెన్సీలోని క్రీడాప్రతిభను వెలికి తీయడం కోసం ఒక మంచి క్రీడా మైదానాన్ని సిద్ధం చేశారు.

ఆజాదీ కా అమృతోత్సవాలలో భాగంగా ఆ ఏజెన్సీ లోని 11 మండలాల యువ క్రీడాకారులతో మెగా వాలీబాల్ టోర్నమెంట్‌ని క్రీడాభారతి 4 రోజులు నిర్వహించింది. 63 జట్లు పాల్గొన్న ఈ మెగా టోర్నమెంట్‌లో గోపవరం జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. రూ. 20 వేలు నగదు బహుమతి అందుకుంది. ద్వితీయస్థానంలో కేవీ (కుంజవారి) గూడెం జట్టు నిలిచి, రూ. 10 వేలు గెలుపొందింది. చొప్పల్లి జట్టు తృతీయ స్థానంలో నిలిచి, రూ. 5 వేలు నగదు బహుమానంగా పొందింది.

క్వార్టర్ ఫైనల్‌కి వచ్చిన అన్ని జట్లకి వాలీబాల్ కిట్స్ అందజేశారు.

గిరిజన యువత శక్తిసామర్థ్యాలు, పట్టుదల ఇక్కడ ప్రస్ఫుటమయ్యాయి. ద్వితీయ బహుమతి పొందిన కేవీగూడెం ఆటగాళ్ల బృందం ఉదయం నుండి సాయంత్రం వరకు వరుసగా 6 మ్యాచ్‌ల్లో సుమారు 15 సెట్‌లు ఆడి, తమ మానసిక ధైర్యాన్ని, శారీరక దారుఢ్యాన్ని ప్రదర్శించారు.

టోర్నీకి పీఎంకోట కోట గ్రామస్థులు, యువకులు వంట, వసతితో సహా నాల్గురోజులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి

వేములవాడ శ్రీ సరస్వతీ శిశు

వేములవాడ : స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ (ఇంగ్లీష్ మీడియం) ఉన్నత పాఠశాల 43వ వార్షికోత్సవం మార్చి 31న ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, ప్రధాన వక్తగా తెలంగాణ ప్రాంత సంఘచాలక్ బూర్ల దక్షిణామూర్తి

నండూరి కృష్ణ

ఓ అపురూప క్రీడోత్సవం

భోజనంతో పాటు వసతి కల్పించారు. ఆ గ్రామ సాధారణ రైతులు సుమారు పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. సున్నంపాడు పంచాయతీలోని (దేవరపల్లి, రామన్నవలస, తుర్రూరు, నూరుపూడి, సున్నంపాడు) గ్రామాలప్రజలు (సాధారణ రైతులు, రోజూవారి కూలీలు), పంచాయతీ ఉద్యోగులు స్వచ్ఛందంగా సుమారు రూ. 20 వేలు ఆర్థిక సహకారం అందించడం విశేషం. రంపచోడవరం సేవికాసమితి విభాగం రూ. 12,000 ఆర్థిక సహకారం అందించారు. క్రీడాభారతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నీ నిర్వహణలో ఏజెన్సీలోని వివిధ గ్రామాలు, పాఠశాలు, కళాశాలు, కొన్ని ప్రభుత్వ శాఖలు భాగస్వాములయ్యాయి. రంపచోడవరం పోలీస్ శాఖ సిఐ నాయకత్వంలో ఒక బృందంగా నమోదై మంచి ప్రతిభను కనబరిచింది. మారేడు మిల్లి మండలంలోని వివిధ సచివాలయాల సిబ్బంది 10 వాలీబాల్ కిట్లను స్పాన్సర్ చేశారు.

పేరు పేరునా ప్రస్తావించడం సాధ్యం కాకున్నా, ఈ క్రీడోత్సవంలో ఇంకా ఎందరో భాగస్వాములు ఉన్నారు. అనేకమంది అనేక విధాలుగా సహకారం అందించి ధన్యులయ్యారు. తమ శక్తికి మించి ప్రచార, నిధి సేకరణ, వ్యవస్థ, నిర్వహణ, వంట విభాగాలలో పనిచేసి ఈ టోర్నమెంట్‌ని విజయవంతం చేశారు. పీఎం కోట మారుమూల గిరిజన ప్రాంతం అయినప్పటికీ టోర్నమెంట్‌ని వీక్షించడానికి 4 రోజులపాటు, రోజూ 1000 మందికి పైగా హాజరవడం మరొక విశేషం.

క్రీడాభారతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లా వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు రామారావు, న్యాయవాద పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పత్తివాడ రామరాజు, వనవాసీ జిల్లా మహిళా ప్రముఖ్ కుమారి పద్మావతి ఈ క్రీడోత్సవానికి హాజరయ్యారు.

మారేడుమిల్లి తహసిల్దార్ శ్రీనివాస్, మారేడుమిల్లి ఇన్చార్జ్ ఎంపీడీవో యాదవిల్లి వెంకటరమణమూర్తి, వేటుకూరు పంచాయతీ సర్పంచ్ కుమారి ఈతపల్లి మల్లేశ్వరి, ప్రముఖ వ్యాపారస్తులు కర్రి శ్రీనివాస్ రెడ్డి, శుభ గృహ డైరెక్టర్ ఎస్ ప్రకాష్, అనేకమంది క్రీడాప్రముఖులు, క్రీడాభారతిసభ్యులు, క్రీడా కారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఉగాది ఏజెన్సీ మెగా వాలీబాల్ టోర్నమెంట్‌ని జయప్రదం చేశారు. ఇదొక గొప్ప జ్ఞాపకంగా ఉండి పోతుంది. ★

మందిర్ 43వ వార్షికోత్సవం

పాల్గొన్నారు. ఇంకా, సరస్వతీ విద్యాపీఠం కరినగర్ విభాగ్ శైక్షణిక ప్రముఖ్ కాటం రవీందర్, డాక్టర్ మనోహర్ (పాఠశాల అధ్యక్షులు), గరిశకుర్తి వెంకటేశ్వర్లు, మోటూరి మధు, నమిళికొండ నరహరి, పాఠశాల ఆచార్యులు, పోషకులు కూడా పాల్గొన్నారు.

తెలుసుకుందాం

తీర్ధాల సంగమేశ్వర స్వామి ఆలయం- ఖమ్మం

తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో వెలసిన ఆలయమిది. అత్రి మహర్షి పేరు మీదుగా ఆకేరు, భృగు మహర్షి పేరు మీదుగా బుగ్గేరు, మౌద్గల్య మహర్షి పేరు మీదుగా మున్నేరు అనే మూడు నదులు కలిసే (కూడలి) ప్రాంతంలో ఈ దేవాలయం ఉంది. మహాశివరాత్రి రోజుల్లో ఇక్కడ పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది. ఒకనాడు అత్రి, భృగు, మౌద్గల్య మహారుషులు శివునితో కలిసి వేంకటేశ్వరస్వామి కల్యాణానికి వెళ్లి వస్తూ మార్గమధ్యలో ఈ ప్రాంతంలో కొంత సేపు విశ్రాంతి తీసుకున్నారని పురాణ కథనం. శివుడి ఆజ్ఞ మేరకే ఆ ముగ్గురు రుషులు శివుడు, పార్వతి, గంగలను ఇక్కడ ప్రతిష్టించారని స్థల చరిత్ర.

కథ

సంజీవని ఫలం

అనగనగా ఒక రాజు. ఆ రాజుగారికి ఫలాలు అంటే చాలా ఇష్టం.

ఒక రోజు ఎవరో ఒక పెద్దాయన రాజుగారికి ఒక ఫలాన్ని ఇస్తూ,

'మహారాజా ఇది సంజీవని ఫలం. దీనిని తిన్నవారికి చావుండదు' అని చెప్పాడు.

రాజు గారు ఆ పెద్దాయన మాటను నమ్మి ఆ ఫలాన్ని తీసుకున్నాడు.

ఆనందంతో ఆ పండును తినబోతుండగా పక్కనే ఉన్న విదూషకుడు దానిని తీసుకొని అమాంతం నోట వేసుకుని తినేశాడు.

రాజుగారికి పట్టరాని ఆగ్రహం వచ్చింది.

వెంటనే భటుల్ని పిలిపించి ఆ విదూషకున్ని బంధించమని చెప్పాడు.

'దుర్మార్గుడా! నేనా పండు తిని చావు లేకుండా చిరంజీవిగా ఉందామనుకుంటే దాన్ని కాస్తా నువ్వు తినేస్తావా? నీ తల తీయించేస్తాను' అన్నాడు రాజు.

'మహారాజా అది నిజంగా సంజీవని

పద్యము

అనువుగానిచోట నధికులమనరాదు
కొంచెముండుటెల్ల కొదువ గాదు
కొండ అద్దమందు కొంచమై యుండదా?
విశ్వదాభిరామ వినుర వేమ

భావం : మనకు తగని ప్రదేశంలో గొప్పవారమని, ఎక్కువ అని అనుట మంచిది కాదు. మనకు గల గొప్పతనమును, ఆధిక్యతను ప్రదర్శించకపోయినంత మాత్రాన మన ఔన్నత్యమునకు భంగం కలగదు. కొండ ఎంత పెద్దదైననూ అద్దములో చూచినపుడు చిన్నదిగానే కనిపించును గదా! అని అర్థం.

శ్లోకము

'ధీరాణాం నిశ్చలం మనః'
'చలంతు గిరయః కామం
యుగాంత పవనాహతాః
కృచ్ఛ్రేషి న చలత్యేవ
ధీరాణాం నిశ్చలం మనః'

భావం : యుగాంతంలో (ప్రళయ కాలంలో) వీచే పెనుగాలులకు పర్వతాలు కుదుళ్లు సహా పెకలించుకుపోవచ్చు. కానీ ఎన్ని కష్టనష్టాలు చుట్టిముట్టి బాధించినా ధీరుల మనసు చలించదు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

జపాన్	దర్హమ్
భారత్	డాలర్
అమెరికా	పౌండ్
బ్రిటన్	యెన్
దుబాయ్	రూపీ

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

మంగిపూడి పురుషోత్తమశర్మ

జాతీయోద్యమ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా, పిప్పరలో 1892లో జన్మించారు. 1920లో శర్మ సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని తన ప్రసంగాలతో ప్రజల్ని ఎంతగానో చైతన్యపరిచారు. గాంధీజీ 1929 ఏప్రిల్ 23-28 వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించినప్పుడు మహాత్ముడి ఉపన్యాసాలను శర్మ అనువదించారు. ఈయన 1920లో కొవ్వలి గోపాలరావు వంటి మిత్రుల ప్రోత్సాహంతో తణుకులో 5 ఎకరాల తోటలో జాతీయ పాఠశాలను ప్రారంభించారు. 1946 జనవరి 16న శర్మ తుదిశ్వాస విడిచారు.

ఫలమే అయితే నన్ను మీరెలా చంపగలరు? అని విదూషకుడు అడిగాడు.

'అది సంజీవని ఫలమని నేను నమ్మను. నీ తల తప్పక తీయిస్తాను' అన్నాడు రాజు.

'అది మామూలు పండే అయితే ఆ భాగ్యానికి నా తల తీయించాలా, మహారాజా?' అన్నాడు విదూషకుడు.

ఈ మాట వినగానే సభలో అందరూ గొల్లున నవ్వారు.

వారితో పాటు రాజుగారు కూడా నవ్వాడు. ★

జనరల్ నాలెడ్జ్

1. భారతదేశ ప్రస్తుత ఉపరాష్ట్రపతి ఎవరు?
2. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఎన్ని అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి?
3. ఒడిశా రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి ఎవరు?

సమాధానాలు: 1. జగదీప్ ధన్‌ఖడ్; 2. 175; 3. నవీన్ పట్నాయక్

మెదడుకు మేత

అడవిలో పుట్టింది,
అడవిలో పెరిగింది, మా
ఇంటికొచ్చింది, మహాలక్ష్మి
లాగుంది?

జవాబు : ఉల్లిపాయ

మంచిమాట

చేయవలసిన పనిని
చేయకపోవడం,
చేయకూడని పనిని
చేయడం రెండూ తప్పే!

వారఫలాలు

10-16 ఏప్రిల్ 2023

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఏ పనైనా పట్టుదలతో పూర్తి చేస్తారు. మీలోని నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. వాహనాలు, భూములు కొంటారు. రావలసిన బాకీలు అందుతాయి. కొన్ని రుగ్మతల నుంచి బయటపడతారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు హోదాలు కొత్త ఉత్సాహాన్నిస్తాయి. రచయితలు, క్రీడాకారుల యత్నాలలో కదలికలు. 11, 12 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ఖర్చులు. అన్నపూర్ణదేవీ స్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

వృషభం: ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగాలు దక్కుతాయి. వాహనయోగం.విద్యార్థుల శ్రమ ఫలిస్తుంది. ఎదురుచూస్తున్న సొమ్ము అందుతుంది. ఆస్తుల విషయంలో ఒప్పందాలు చేసుకుంటారు. కళాకారులకు పట్టిందల్లా బంగారమే. క్రీడాకారులు, వ్యవసాయదారుల ఆశలు ఫలిస్తాయి. 13,14 తేదీల్లో దూరప్రయాణాలు. మానసిక ఆందోళన. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

సమస్యల పరిష్కారంలో చొరవ తీసుకుంటారు. స్థిరాస్తి వ్యవహారాల్లో చికాకులు తొలగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. అవసరాలకు లోటు లేని విధంగా సొమ్ము సమకూరుతుంది. కొన్ని పొరపాట్లు నరిదిద్దుకుని సోదరులతో నఖ్యతగా మసలుకుంటారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు ఉత్సాహవంతంగా గడుపుతారు. 10, 11 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. వ్యయ ప్రయాసలు. శివాష్టకం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ముఖ్య పనుల్లో అవాంతరాలెదురైనా అధైర్య పడకుండా ముందుకు సాగండి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఇంటి నిర్మాణాలు ముమ్మరం చేస్తారు. ఆశలు వదులుకున్న బాకీలు సైతం అందుతాయి. వ్యాపారులకు లాభాలు. పెట్టుబడులకు తగిన సమయం. క్రీడాకారులు, రచయితలకు శుభవార్తలు. 11, 12 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. స్థిరాస్తి వివాదాలు. కనకధారా స్తోత్రం పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

చేపట్టిన పనులు విజయవంతం. అప్పులు తీరే మార్గం ఏర్పడుతుంది. సోదరులతో మంచీచెడ్డా విచారిస్తారు. వ్యాపారులు కొంత వరకూ లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు పని ఒత్తిడులు చాలావరకూ తగ్గవచ్చు. రాజకీయవేత్తల యత్నాలు కొలిక్కి వస్తాయి. రచయితలు, వైద్యులకు శుభవార్తలు. 13, 14 తేదీల్లో ఆరోగ్యం మందగిస్తుంది. కష్టమే మిగులుతుంది. దేవీ ఖడ్గమాల పఠించండి.

కన్య: ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

మీపై వచ్చిన అపవాదుల నుంచి బయట పడతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వాహన, గృహయోగాలున్నాయి. కొంత సొమ్ము అప్రయత్నంగా దక్కుతుంది. వ్యాపారులు లాభాలు పొందుతారు. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. కొత్త బాధ్యతలు చేపడతారు. 12,13 తేదీల్లో వ్యయప్రయాసలు, బంధువిరోధాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆర్థికంగా ఇబ్బందులు ఎదురై అప్పులు చేస్తారు. ఆత్మవిశ్వాసంతో ఉండండి. శ్రమకు తగిన ఫలితం అందుకోలేరు. మీ మాటలతో ఆప్తులను ఆకట్టు కుంటారు. ఆరోగ్యంపై దృష్టిపెట్టండి. తరచూ ప్రయాణాలు సంభవం. ఉద్యోగులు విధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి. రచయితలు, క్రీడాకారులకు సామాన్యంగా గడుస్తుంది. 13,14 లో శుభవార్తలు. వాహనయోగం. శ్రీరామరక్షా స్తోత్రం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

మీ నిర్ణయాలను తక్షణం అమలు చేస్తారు. కొంత సొమ్ము అనూహ్యంగా అందుకుంటారు. వ్యాపారులు కొత్త భాగస్వాములతో అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఉద్యోగులకు ఒక కీలక సమాచారం రావచ్చు. కళాకారులకు విదేశీ పర్యటనలు ఉండవచ్చు. రచయితలు, క్రీడాకారులకు హుషారుగా గడుస్తుంది. 15,16 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. ఖర్చులు పెరుగుతాయి. శివపంచాక్షరి పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. ఆర్థిక ఇబ్బందులు తీరతాయి. కుటుంబంతో సంతోషంగా గడుపుతారు. ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. రాజకీయవేత్తలకు కీలక సమాచారం. పరిశోధకులు, వ్యవసాయదారులకు కొంత అనుకూల సమయం. 10, 11 తేదీల్లో మానసిక అశాంతి. స్నేహితులతో వైరం. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

వాహనాలు, భూములు కొంటారు. స్థిరాస్తి వివాదాలు, కోర్టు వ్యవహారాల్లో చిక్కులు తొలగుతాయి. సొమ్ముకు లోటు లేకుండా గడుపుతారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు శుభవార్తలు రావచ్చు. పారిశ్రామికవేత్తలు విజయం సాధిస్తారు. కళాకారులు, రచయితల దీర్ఘకాలిక నిరీక్షణ ఫలిస్తుంది. 14, 15 తేదీల్లో దూరప్రయాణాలు. ఖర్చులు అధికం. దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఈ రాశివారికి అన్నింటా విజయాలు. ఆస్తుల వ్యవహా రాలలో చిక్కులు కొంతమేర తొలగుతాయి. వాహా నాలు,ఆభరణాలు కొంటారు. రెండు మూడు విధాలుగా ధనప్రాప్తి. రుణాలు తీరుతాయి. వ్యాపారులు ఆశించిన పెట్టుబడులు అందుకోనున్నారు. ఉద్యోగులకు స్థాయిపెరుగుతుంది. పారిశ్రామిక వేత్తలు విదేశీ పర్యటనలు. 13,14ల్లో స్నేహితులతో వివాదాలు. శ్రీరామ రక్షాస్తోత్రం పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఏ పనైనా అవలీలగా పూర్తిచేస్తారు. ఆస్తుల వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. మొదట్లో కొంత గందరగోళం నెలకొన్నా క్రమేపీ సర్దుకుంటుంది. మీ విజయాలకు కుటుంబ సభ్యులు సహకరిస్తారు. వ్యాపారులకు క్రమేపీ లాభాలు. ఉద్యోగులు విధుల్లో ప్రతిబంధకాలు అధిగమిస్తారు. 15, 16 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. మనస్సు స్థిరంగా ఉండదు. గణేశ్ స్తోత్రాలు పఠించండి.

పదరసం-410



పదరసం - 410

పేరు : .....

చిరునామా:.....

.....

పిన్‌కోడ్ : ..... మొబైల్ : .....

ఆధారాలు

అడ్డం

1. వేంకటేశ్వరుడే! (7)
6. గిరిలేని చర్మవ్యాధి సువిగిరి (2)
7. చలనచిత్రం (3)
9. మెచ్చి ఇదెవరూ కప్పరని ఒక జాతీయం (4)
11. ఎముకలు (4)
12. తండ్రి తల్లి (3)
14. అమ్ము (3)
19. జనాలవరుస (4)
20. విధము (2)
21. ఉలవలతో రసం (5)
22. వట్టి డంబాచారం (3)
24. కంచుకము (3)
25. మరక (2)
27. ముదము, సంతోషము (3)
29. కంటకము (2)
30. సన్నని పుల్ల (3)

నిలువు

1. పాలకుడు (3)
2. చేపలు ఆహారంగా గల పక్షులివి (3)
3. రమ (2)
4. కాంతి, పసుపువన్నె (3)
5. చేతిగుడ్డ (3)
6. మేరు పర్వతము (3)
8. సమూహం(3)
10. గుమ్మానికి మామిడాకులతో కట్టేది (4)
11. ప్రతిమ (2)
13. ముక్కు పొడుం (2)
15. పట్టా కత్తి, గరిటె (3)
16. మాత్ర (3)
17. గురువారం తదుపరి శుభదినం (5)
18. పుష్పకేతనం (4)
19. ఎన్నికల్లో నించున్న అభ్యర్థి చేసుకునేది (3)
21. అనిరుద్ధుని భార్య(2)
22. కప్ప (3)
23. నిశ్శబ్ద, మాటలాడని స్థితి (2)
26. లక్ష్మము (2)
27. క్రీడ, కేళి (2)
28. ఏనుగు (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

సమాధానాలను పైగదులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 ఏప్రిల్ 24 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

పదరసం - 406 సమాధానాలు



విజేతలు: కౌటికె శ్రీనివాస్, తోటపల్లి సుధీర, ఎమ్.జంగయ్య, రాయవరపు శేషు, నాగుల రాజేందర్‌గౌడ్, వారణాసి సరస్వతి, వి.పద్మారంగనాథ్, కె.సూర్యప్రభ, వి. రామలింగాచారి, డా.బి.ధన్వంతరి, ధిరావత్ సుధాకర్, జి.వి.మురళి మోహన్, కె.శ్రీనివాసులు, కె.స్వప్న, జి.ధరణి, దా.శివ రామయ్య, రుద్రభట్ల సుగుణరాజారాం, సి.జి.శంకరరావు, ముదిగంటి నాగలక్ష్మి, నెల్లాల ఉమామహేశ్వరశర్మ, బి.ఇందుశేఖర్, మాదిరాజు మెహెర్, అంకము ఉపేందర్, జి.మాధురి, పి.శాంతకుమారి, వి.శివలాస్య, కౌముది, చింతపల్లి సుబ్రహ్మణ్యం

బహుమతి పొందిన విజేత : లాజి ధనుంజయ్య, యాదాద్రి

సి ని మా

అరుణ

నేచురల్ స్టార్ నాని గతంలో ఎప్పుడూ పోషించని మాస్ క్యారెక్టర్‌ను 'దసరా' చిత్రంలో చేశాడు. తెలంగాణలోని మారుమూల పల్లెలోని అట్టడుగు సామాజిక వర్గానికి చెందిన కుర్రాడిగా నటించాడు. రామ్‌చరణ్‌కు 'రంగస్థలం', అల్లు అర్జున్‌కు 'పుష్ప' మాదిరి డౌన్ టూ ఎర్త్ తరహా పాత్రను 'దసరా'లో చేసి, నాని తన సరదాను తీర్చుకున్నాడు. కొద్ది సంవత్సరాలుగా దోబూచులాడుతున్న విజయం అతనికి పాన్ ఇండియా మూవీ 'దసరా'తో లభించింది. ఈ సినిమా వందకోట్ల క్లబ్‌లో మొదటివారంలోనే చేరిపోయింది. అయితే కమర్షియల్‌గా సక్సెస్ అయిన 'దసరా' ద్వారా తొలి చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఏదైతే జనాలకు చెప్పాలని అనుకున్నాడో అది మాత్రం వారికి చేరనే లేదు. మాస్ మూవీ కోసం కరువాసిన ప్రేక్షకులు భారీ అంచనాలతో థియేటర్లకు వెళ్లి కథలో కొత్తదనం లేదని పెదవి విరుస్తున్నారు. అయితే నటీనటుల అభినయం వారికి గొప్ప ఊరటను కలిగిస్తోంది.

నాని సరదా తీర్చిన 'దసరా'

1995లో తెలంగాణలోని వీర్లపల్లి అనే గ్రామంలో జరిగిన కథ. బొగ్గు గని కార్మికులు నివాసం ఉండే ఆ ఊరిలోని జనాలకు తాగుడు ఓ వ్యసనం. దాని కారణంగా ఊరు వల్లకాడు అవుతుంది, కుటుంబాలు రోడ్డున పడుతుంటాయి. అయితే ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని రాజకీయ నాయకులు కూడా సిల్క్‌బార్ అనే దాన్ని ప్రారంభించి, జనాల ఓట్లను తమకు అనుకూలంగా మలుచుకుంటారు. అలాంటి సిల్క్‌బార్‌లో తాగి తందనాలు ఆడుతుంటారు ధరణి (నాని), అతని బాల్య మిత్రుడు సూరిబాబు (దీక్షిత్ శెట్టి). చేతిలో డబ్బుల కోసం స్నేహితులతో కలిసి వీళ్లు గూడ్స్ బండిలోని బొగ్గును దొంగతనం చేస్తుంటారు. ధరణి చిన్నప్పుడే వెన్నెల (కీర్తిసురేశ్)ను చూసి ఇష్టపడతాడు. అయితే సూరిబాబును ఆమె ప్రేమిస్తోందని తెలిసి, తన స్నేహితుడి కోసం ప్రేమను త్యాగం చేస్తాడు. సూరిబాబుకు తన కూతురిని ఇచ్చి పెళ్లి చేయడానికి ఆమె తల్లికి అభ్యంతరం ఉండదు కానీ, మరీ బొగ్గుల దొంగకు ఇవ్వాల్సి వస్తోందనే బాధను వ్యక్తం చేస్తుంది. దాంతో ఊరిలో క్రికెట్ మ్యాచ్ గెలిచి సిల్క్‌బార్ ఓనర్, గ్రామ సర్పంచ్ శివన్న (సముతిర కని) కొడుకు చిన్న నంబి (షైన్ టామ్ చాకో)తో గొడవపడి మరీ దాని క్యాషియర్ పదవిని సూరి బాబుకు ధరణి కట్టబెడతాడు. తన మాట వినకుండా ధరణి చెలరేగిపోయాడని కక్షకట్టిన చిన్న నంబి ఓ గొడవను సాకుగా చూపి సూరిబాబు, ధరణిలను అరెస్ట్ చేయిస్తాడు. శివన్న ప్రత్యర్థి రాజన్న (సాయికుమార్) సాయంతో వాళ్లు పోలీస్ స్టేషన్ నుండి బయటకు వస్తారు. స్నేహం, ప్రేమ ప్రధానంగా సాగిన కథ అక్కడ నుండి రాజకీయ రంగు పులుముకుని కొత్త దారిలోకి వెళుతుంది. సూరిబాబు కోసం ప్రేమను త్యాగం చేసిన ధరణికి చివరకు దక్కింది ఏమిటీ? ధరణి మీద కక్ష పెంచుకున్న చిన్న నంబి తన పగను సూరిబాబు మీద ఎందుకు చూపించాడు? ఇద్దరు స్నేహితుల ప్రేమలో నలిగిపోయిన వెన్నెల జీవితం ఎలాంటి మలుపులు తిరిగిందన్నది మిగతా కథ.

ఇలాంటి కథల ఆధారంగా గతంలో చాలానే సినిమాలు వచ్చాయి. అయితే తెలంగాణలోని బొగ్గు గనుల నేపథ్యంలో ఇది జరిగినట్టు చూపడం కాస్తంత కొత్తగా ఉంది. ఈ సినిమా ప్రచార చిత్రాలు చూసినప్పుడు రామగుండం బొగ్గు గనులకు, అక్కడి కార్మికుల జీవితాలకు సంబంధించిన కథ అనుకున్న వారికి నిరాశ తప్పదు. అలానే సిల్క్ స్మిత పోస్టర్ పెట్టి ప్రచారం చేయడంతో ఆమె జీవితం లేదా హీరో మీద ఆమె ప్రభావం ఈ సినిమాలో ఉంటుందని జనాలు రకరకాలుగా ఊహించుకున్నారు. కానీ ఊరులోని బార్‌కు ఆ పేరు పెట్టారు తప్పితే అంతకు మించి ఎలాంటి విశేషం లేదు. ఇక తాగుడు తప్పితే ఆ గ్రామంలోని వాళ్లకు వేరే పనేమీ లేనట్టుగా చూపించడం దారుణం. చివరకు ధరణి బామ్మ కూడా మందు తాగకుండా ఉండలేని మనిషే. 'ఎందుకు తాగుతావు?' అని అతను అడిగితే 'ధైర్యం కోసం' అని ఆమె సమాధానం చెబుతుంది. దాంతో ధరణి కూడా ఆ ధైర్యం కోసమే మందు అలవాటు చేసుకుంటాడు. కానీ అతనికి ధైర్యం రాకపోగా, మందుకు బానిసైపోతాడు. సినిమా అంతా తాగుడు మీద తీసి, చివరలో ఊరిలోని మహిళల మేలు కోసం బారును తగలబెట్టినట్టు చూపించారు. ప్రథమార్థం అంతా రాజకీయ క్రీడగా చూపించి, ఆపైన ఇది ఓ అమ్మాయి జీవితం మీద కన్నేసిన రావణాసురుడి కథగా మార్చేశాడు దర్శకుడు. అలాంటి ఓ దుష్టుడిని ధరణి ఎలా సంహరించాడన్నదే పతాక సన్నివేశం. ఇందులో గ్రామ రాజకీయ క్రీడతో పాటు కుల వివక్షను, పెత్తందార్ల కామదాహాన్ని కూడా దర్శకుడు చూపించాడు. చాలా విషయాలను చెప్పాలనే తాపత్రయం కారణంగా అనేక పాత్రలకు ఎలాంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. ప్రధాన పాత్రలను పోషించిన నాని, దీక్షిత్ శెట్టి, షైన్ టామ్ చాకో తమదైన నటనతో మెప్పించారు. వెన్నెలగా కీర్తి సురేశ్ తేలిపోయింది. హీరో స్థాయికి ఆమెను తగ్గించడం కోసమే అంగన్‌వాడి టీచర్‌ను దర్శకుడు కోడి గుడ్ల దొంగగా చూపించాడనిపిస్తుంది. అయితే ధరణి తాళి కట్టగానే నా ఇష్టం లేకుండా ఈ పని ఎందుకు చేశావ్ అంటూ ఆమె అడిగిన తీరు ఆ పాత్రను కాస్తంత నిలబెట్టింది. సముతిర కని, సాయికుమార్, పూర్ణ, ఝాన్సీ, సురభి ప్రభావతి, రాజశేఖర్ అనింగి, రవితేజా నన్నిమాల తదితరులు ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. సంతోష్ నారాయణ స్వర పరిచిన పాటల్లో రెండు బాగున్నాయి. సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫీ మూవీకి హైలైట్. నిర్మాత చెరుకూరు సుధాకర్ రాజీపడకుండా సినిమాను నిర్మించారు. ఈ బూతు పురాణాన్ని, తాగుడు సన్నివేశాలను, అపరిమితమైన హింసను కట్టడి చేయకుండానే సెన్సార్ వారు దీనికి యు/ఎ సర్టిఫికెట్ ఎలా ఇచ్చారో అర్థమే కాదు! ఈ పైత్యాన్ని కాస్తంత తగ్గించుకుని దర్శకుడు కథ మీద దృష్టి పెట్టి ఉంటే 'దసరా' కమర్షియల్ సక్సెస్ సాధించడంతో పాటు కాస్తంత మంచి చిత్రాల కోవలో నిలిచేది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

సొంతగడ్డకు చోళుల నాటి హనుమ ప్రతిమ

వాటిని తీర్చిదిద్ది వందల ఏళ్లయింది. అయినా వాటిలోని కళా నైపుణ్యం, శిల్పుల సృజనాత్మకత 21వ శతాబ్దంలో కూడా ప్రపంచ ప్రజలను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. తమిళనాడులోని అరియలూర్ జిల్లా, పొట్టవేలి వేలూరు గ్రామంలోని శ్రీవరదరాజపెరుమాళ్ ఆలయంలోని హనుమ విగ్రహం చోళుల కాలానికి చెందినది. గొప్ప కళాత్మకత ఉట్టిపడుతూ ఉంటుంది. కానీ 2012లో ఆ కళాఖండాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. దేశదేశాల ప్రజల మధ్య చేతులు మారింది. కానీ ఇప్పుడు తిరిగి స్వస్థలానికి చేరబోతున్నది.

ఏనాడో సప్తసముద్రాలు దాటేసిన ఈ విగ్రహాన్ని 2014లో అమెరికాలోని ప్రముఖ కళాఖండాల వేలం కేంద్రం క్రిస్టిలో వేలం వేశారు. అమెరికాలోనే పుట్టినా ఆస్ట్రేలియాలో నివాసం ఉంటున్న కళాఖండాల సేకర్త దీనిని పాడుకున్నాడు. ఇలా బయటిదేశాలకు వెళ్లిపోయిన ఈ విగ్రహం అచూకీని తమిళనాడు పోలీసు విభాగంలోని విగ్రహాల సీఐడీలు మొత్తానికి 2020లో కనుగొనగలిగారు. హనుమ ప్రతిమతో పాటు వరదరాజ పెరుమాళ్, శ్రీదేవి, భూదేవి కంచు ప్రతిమలను కూడా గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. నిజానికి పోలీసు విభాగం ఒక సవాలుగా భావించి అచూకీ కనుగొన్నారని అనిపిస్తుంది. ఇలాంటి కళాఖండాలను వేలం వేసే గ్యాలరీల వివరాలు, అవి వేలం వేయబోతున్న విగ్రహాల ఫొటోలను సేకరించి అచూకీ తెలుసుకున్నారు. వేలంలో ప్రతిమను కొనుగోలు చేసిన వ్యక్తితో సంప్రతింపులు జరిపారు. అతడు దానిని భారత ప్రభుత్వానికి అప్పగించడానికి అంగీకరించాడు. అంటే ఆస్ట్రేలియా ప్రభుత్వం ద్వారా అమెరికా ప్రభుత్వానికి చేరవేశారు. వారు భారత దౌత్యకార్యాలయానికి అప్పగించారు. కేంద్ర హోంశాఖ, విదేశ వ్యవహారాల శాఖ, భారత పురావస్తు శాఖ కూడా ఈ పనిలో భాగస్వాములయ్యాయి. ఇంతకీ ఆస్ట్రేలియాలో ఉండే ఆ అమెరికా ఆయన దీనిని వేలంలో ఎంతకు పాడుకున్నాడో తెలుసా? 37,500 అమెరికన్ డాలర్లు. మన రూపాయలలో లెక్కిస్తే 23.25 లక్షలు. ఇలాంటి విగ్రహాలు ఎన్ని వందలు ఎల్లలు దాటిపోయాయో! వాటి విలువ లెక్కకట్టడం ఎవరి వల్ల సాధ్యం? కానీ అవన్నీ తిరిగి భారతదేశానికి చేరాలి. అప్పుడు మన కళాకారుల ఆత్మ శాంతిస్తుంది.

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 25

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.200/-



వెల : ₹.200/-

వెల : ₹.390/-

వెల : ₹.300/-



వెల : ₹.200/-

వెల : ₹.200/-

వెల : ₹.200/-

వెల : ₹.200/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.599/-



వెల : ₹.695/-



వెల :₹.799/-



వెల : ₹.799/-



వెల : ₹.549/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 63035 41244